



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 123 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం 25 జనవరి 2026 | పేజీలు : 12 | వెల : 2/-


### క్రెడిట్ చోరీ అంటున్న వారికి

# ఏం క్రెడిట్ ఉంది?



- నరకాసురుడు లాంటి వ్యక్తి మళ్లీ వస్తే నాశనమే
- ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అమరావతి అభివృద్ధి ఆగదు
- స్వచ్ఛాంధ్రలో భాగంగా రూ. 573 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు
- వచ్చే ఎన్నికల నాటికి నగరికి కృష్ణా జలాలు
- చిత్తూరు జిల్లా నగరిలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు




**నగరి, విశ్వం వాయిస్ న్యూస్ :** నేరస్తులు రాజకీయాలు చేస్తే ఏమవుతుందో గత ఐదేళ్లు చూశామని, మంచి-చెడుకి వ్యత్యాసం ఏంటో ప్రజలు తెలుసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. చెడ్డ వ్యక్తులను ప్రోత్సహిస్తే సమాజానికి హాని జరుగుతుందని, స్వచ్ఛమైన ఆలోచనలు ఉంటేనే భవిష్యత్ బాగుంటుందని అన్నారు. చిత్తూరు జిల్లా నగరిలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. వ్యర్థాల సేకరణ కోసం ఉద్దేశించిన స్వచ్ఛ రథాలను ప్రారంభించారు. ప్రజా వేదిక వద్ద ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లతో పాటు మెప్మా, డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. పలువురు పారిశుద్ధ్య కార్మికుల సేవలను అభినందిస్తూ సన్మానించారు. అనంతరం ప్రజా వేదిక సభలో పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ" నగరిలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉంది. ఏడాది క్రితం ఈ కార్యక్రమాన్ని మిగతా .. 2లో..

### పిల్లలకు చట్టాలపై

## అవగాహన ఉండాలి

### హోంమంత్రి అనిత



**కశింకోట, విశ్వం వాయిస్ న్యూస్ :** అనకాపల్లి జిల్లా కశింకోట మండలం తేగాడ మోడల్ స్కూల్‌లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో హోంమంత్రి అనిత పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. క్రీడా మైదానం కావాలని విద్యార్థులు కోరగా.. ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా విద్యార్థినులతో కలిసి హోంమంత్రి కేక్ కట్ చేశారు. చిన్న పొరపాట్ల వల్ల విద్యార్థులు జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. పిల్లలకు మిగతా .. 2లో..

### సముద్ర తీరానికి కొట్టుకొచ్చిన

## 150 తాబేళ్లు



**వజ్రపుకొత్తూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీకాకుళం జిల్లాలో సముద్ర తీరానికి ఆలివ్ రిడ్లే తాబేళ్ల కళేబరాలు కొట్టుకు వచ్చాయి. వజ్రపుకొత్తూరు మండలం డోకుల పాడు సముద్రతీరం వద్ద వీటిని గుర్తించారు. సుమారు 150 తాబేళ్లు కొట్టుకువచ్చాయి. చనిపోయిన తాబేళ్లను స్నేహ కళామండలి ఆధ్వర్యంలో పూడ్చివేశారు.

### రెండు బస్సులు ఢీకొని

## 12 మందికి గాయాలు



**కొనకమిట్ల, విశ్వం వాయిస్ న్యూస్ :** కొనకనమిట్ల మండలంలోని చిన్నారికట్ల సమీపంలో శనివారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. వేంపల్లి నుంచి విజయవాడ వెళ్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఆగి ఉన్న ఆటోను ఢీకొట్టింది. అదే సమయంలో విజయవాడ నుంచి కనిగిరి వైపు వస్తున్న బస్సు అదుపుతప్పి ఆ ట్రావెల్ బస్సును మిగతా .. 2లో..

### తొలిసారి అమరావతిలో

## గణతంత్ర దినోత్సవాలకు సర్వం సిద్ధం

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** అమరావతి రాజధాని పరిధి విశాల విస్తీర్ణంలో సువిశాలంగా, సుందరంగా అభివృద్ధి చేసిన కోర్ క్యాపిటల్ ఏరియాలో తొలిసారిగా ఆహ్లాదకర వాతావరణంలో భారీ ఏర్పాట్లు చేశారు. పచ్చదనం, విశాల ప్రాంగణాలు, అత్యుత్తమ మౌలిక వసతులతో ఆ ప్రాంతం వేడుకలకు మరింత శోభనిచ్చి, పాల్గొన్న వారందరికీ మరిచిపోలేని అనుభూతిని కలిగించనుంది. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జనవరి 26 సోమవారం ఉదయం నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అహ్మద్, అతిథిలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి మిగతా .. 2లో..

### భారత్‌పై 25 శాతం

## సుంకాలు తగ్గొచ్చు..

### అమెరికా మంత్రి హింట్



**విశ్వం వాయిస్ న్యూస్ :** భారత్‌పై అమెరికా విధించిన సుంకాలు సగానికి తగ్గే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ సూచనప్రాయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అదనపు సుంకాలు (25 శాతం) విధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అమెరికాకు భారత ఎగుమతులపై 50 శాతం సుంకాలు అమలవుతున్నాయి. స్కాట్ బెసెంట్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.."రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై 25 శాతం సుంకాలు విధించాం. అయితే రష్యా చమురు కొనుగోళ్లను భారత్ తగ్గించుకుంది. అది భారీ విజయం. ఇప్పటికీ టారిఫ్‌లు అమల్లో ఉన్నాయి. వాటిని తొలగించడానికి ఒక మార్గం ఉందని నేను అనుకుంటున్నాను" అని సుంకాల తొలగింపు గురించి పరోక్షంగా వెల్లడించారు. కొన్నిరోజుల క్రితం అమెరికా వాణిజ్యమంత్రి హెువార్డ్ లుట్నిక్ మాట్లాడుతూ.. భారత్‌తో మిగతా .. 2లో..

## టీహబ్‌ను స్టార్టప్‌ల కేంద్రంగానే కొనసాగించాలి

### తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** టీహబ్‌ను స్టార్టప్‌ల కేంద్రంగానే కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ అంశంపై సీఎస్ రామకృష్ణారావుకు అమెరికా నుంచి ఫోన్ చేసి సీఎం మాట్లాడారు. అద్దె భవనాల్లోని ప్రభుత్వ కార్యాలయాలను టీహబ్‌కు మారుస్తున్నారనే వార్తలను ఖండించారు. టీహబ్‌లో ఇతర ఆఫీసులు ఉండకూడదని

### బాలికలే భవిష్యత్

## దీపికలు

### మంత్రి నారా లోకేశ్



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. బాలికలే భవిష్యత్ దీపికలని పేర్కొన్నారు. 'సరైన నైపుణ్యాలు, అవకాశాలు కల్పిస్తే బాలికలు ఆకాశమే హద్దుగా రాణిస్తారు. వారి హక్కులు, విద్య, భద్రత కోసం మిగతా .. 2లో..

### నాంపల్లిలోని ఫర్నిచర్ దుకాణంలో

## భారీ అగ్నిప్రమాదం..



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** నాంపల్లిలోని ఓ ఫర్నిచర్ దుకాణంలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. బచ్చా క్యాజిల్ ఫర్నిచర్ షాపులో ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగాయి. నాలుగు అంతస్తుల భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో అగ్నిప్రమాదం జరిగింది. 4 ఫైరింజన్ల సాయంతో మిగతా .. 2లో..

## అమెరికాలో మంచు తుపాను..

### ఎయిరిండియా విమాన సర్వీసులు రద్దు

**విశ్వం వాయిస్ న్యూస్ :** అమెరికాలో మంచు తుపాను కారణంగా వేలాది విమాన సర్వీసులకు అంతరాయం కలుగుతోంది. ఈ క్రమంలో జనవరి 25, 26 తేదీల్లో న్యూయార్క్, నెవార్క్‌కు వెళ్లే, అక్కడి నుంచి వచ్చే విమాన సర్వీసులను రద్దు చేసినట్లు ఎయిరిండియా ప్రకటించింది. ఈ మేరకు ప్రయాణికులకు అడ్వైజరీ జారీ చేసింది. "మంచు తుపాను కారణంగా న్యూయార్క్, న్యూజెర్సీలతోపాటు సమీప ప్రాంతాల్లో జనవరి 25, 26 తేదీల్లో భారీ మంచు కురుస్తుందని అంచనా. ఇవి విమాన కార్యకలాపాలపై గణనీయ ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మిగతా .. 2లో..

### ఎయిరిండియాకు

## రూ.1,100కోట్ల బీమా సొమ్ము..



**విశ్వం వాయిస్ న్యూస్ :** అహ్మదాబాద్‌లో గతేడాది చోటుచేసుకున్న దిగ్భ్రాంతికర విమాన ప్రమాద ఘటనలో విమానయాన సంస్థ ఎయిరిండియాకు పలు బీమా కంపెనీలు, రీఇన్సూరర్ల నుంచి పరిహారం అందింది. ఎయిర్‌లైన్‌కు రూ.1,100 కోట్లకు పైగా చెల్లించినట్లు ఇన్సూరెన్స్ మిగతా .. 2లో..

### రాష్ట్రంలో కొత్తగా

## 13 డయాలసిస్ కేంద్రాలు

**ఇప్పటికే 6 కేంద్రాల కోసం టెండర్లు**
**గత వైకాపా ఐదేళ్ల పాలనలో కేవలం 19 మాత్రమే ఏర్పాటు**
**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడి**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** గ్రామీణ కిడ్నీ రోగులకు కష్టాలు తొలగించేలా రాష్ట్రంలో కొత్తగా 13 డయాలసిస్ (రక్త శుద్ధి) కేంద్రాలను సెకండరీ ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసేందుకు చర్యలను వేగవంతం చేసినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఇంతకుముందు ప్రకటించిన వాటితోపాటు కొత్తగా మంజూరైన 5తో కలిపి మొత్తం 13 డయాలసిస్ సెంటర్లు సెకండరీ ఆస్పత్రుల్లో రాబోతున్నా యని తెలిపారు. ఇందులో 2 కేంద్రాలు గిరిజన ప్రాంత ఆసుపత్రుల్లో ఉన్నాయని, వీటిల్లో అతి త్వరలో సేవలు ప్రారంభం అవుతాయని, మిగిలిన కేంద్రాలు ఏప్రిల్ నాటికి సిద్ధం అవుతా యని వెల్లడించారు.

**కొత్తగా 5 కేంద్రాల మంజూరు**

ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు తిరుపతి జిల్లా రైల్వేకోడూరు, ప్రకాశం జిల్లా కొండేపి, తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు, మిగతా .. 2లో..

## పాలే లేని.. పాపాల నెయ్యి



- అక్షరాలా 60 లక్షల కిలోల సరఫరా
- 2019-24 మధ్య దానితోనే 20 కోట్ల శ్రీవారి లడ్డూల తయారీ
- వైకాపా పాలనలో కుంభకోణం - రూ.235 కోట్లు దుర్వినియోగం
- హవాలా మార్గాల్లో లంచాల స్వీకరణ - తేల్చిచెప్పిన సిట్

**తిరుపతి, విశ్వం వాయిస్ న్యూస్ :** వైకాపా హయాంలో 2019-24 మధ్య తిరుమల తిరుపతి దేవస్థానానికి అసలు నెయ్యే కాని దాన్ని నెయ్యి పేరిట సరఫరా చేశారని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్ మిగతా .. 2లో..



## బడ్జెట్ సమావేశాలు..

### ఎంపీ ఇంజినీర్ రషీద్‌కు కస్టడీ పెరోల్

**ఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉగ్రనిధుల కేసు నిందితుడు ఇంజినీర్ రషీద్ గత లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించిన సంగతి తెలిసిందే. త్వరలో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఆ సమావేశాలకు హాజరయ్యే నిమిత్తం ఢిల్లీ కోర్టు శనివారం ఆయనకు కస్టడీ పెరోల్ జారీ చేసింది. జనవరి 28న ప్రారంభమయ్యే బడ్జెట్ సెషన్‌కు హాజరు కావడానికి రషీద్‌కు అనుమతి ఇస్తూ అదనపు సెషన్స్ జడ్జి జస్టిస్ ప్రశాంత్ శర్మ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసుల మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## సుంకాలు తగ్గొచ్చు..

వాణిజ్య ఒప్పందం కార్యరూపం దాల్చకపోవడానికి విధానపరమైన అడ్డంకులు కారణం కాదన్నారు. తమ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని నరేంద్రమోదీ నేరుగా మాట్లాడేందుకు నిరాకరించడమే కారణం అని చెప్పారు. ఇలా కొన్ని రోజుల వ్యవధిలోనే ఇరువురు మంత్రులు భిన్నమైన వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

## అవగాహన ఉండాలి

చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. విద్యా వ్యవస్థలో మంత్రి నారా లోకేశ్ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని పేర్కొన్నారు.

## 12 మందికి గాయాలు

ఢీకొంది. ఈ ప్రమాదంలో కడప జిల్లా మైదుకూరు మండలంలోని చిన్నయ్య గారిపల్లి గ్రామానికి చెందిన అన్నపురెడ్డి జనార్దన్ రెడ్డి (50) మృతి చెందాడు. రెండు బస్సులలోని 12 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని కనిగిరి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సంఘటన స్థలాన్ని ఎస్.శ్రీకాంత్ పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గణతంత్ర దినోత్సవాలకు సర్వం సిద్ధం

నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రులు, గౌరవ హైకోర్టు న్యాయాధిపతులు, రాజధానికి భూములిచ్చిన రైతులు హాజరుకానున్నారు. శనివారం ఉదయం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్ ఫుల్ డ్రెస్ రిహార్సల్ ను ఘనంగా నిర్వహించారు. పరేడ్ రిహార్సల్ కు రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జే.శ్యామలరావు హాజరై పరేడ్‌ను పరిశీలించారు. జంగారెడ్డి గూడెం ఏపీఎస్పీ పరేడ్ కమాండర్ ఆర్. సుస్మిత నుంచి డీజీపీ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ముందుగా ఇండియన్ ఆర్మీ నాయిబ్ సుబేదార్ ఎల్.కే. ప్రసాద్, కర్నూలు ఏపీఎస్పీ రెండవ బెటాలియన్ రిజర్వ్ ఇన్ స్పెక్టర్ జీవీ రామి రెడ్డి, సీఆర్పీఎఫ్ రిజర్వ్ ఇన్ స్పెక్టర్ చెన్వీర్ గౌడ, కేరళ ఆర్మ్ డ్ పోలీస్ సీవీ జన్ సాన్, విశాఖపట్టణం ఏపీఎస్పీ 16 వ బెటాలియన్ కు ఎస్వీ రమణ, ఏపీ బ్రాస్ బాండ్ లో ఏపీఎస్పీ 11 వ బెటాలియన్ కు చెందిన టీవీ. రమణ, ఏపీఎస్పీ 6 వ బెటాలియన్ కు చెందిన ఎస్. శ్రీనివాసులు, ఇండియన్ ఆర్మీ పైప్ బాండ్ కు సుబేదార్ మొహంతీ, జీవీ సుబ్బారావు, ఎన్.సీ.సీ. బాయ్స్ కు జయంత్ వర్లోత్, ఎన్.సీ.సీ. గర్ల్స్ కు రేవతి, ఏపీ సోషల్ వెల్ఫేర్ కు కే. సునీత్ కుమార్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కు ఏపీ మోడల్ స్కూల్, పాణ్యం కు చెందిన వై. ఇషాక్ రాజు, యూత్ రెడ్ క్రాస్ కు పి. సాయి రోహిత్ లు కమాండర్ లుగా వ్యవహరించారు. వివిధ కంటింజెంట్స్ పరేడ్‌లో ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ కవాతు ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వివిధ శాఖలకు చెందిన 22 శకటాలను ప్రదర్శించారు.. వీటిలో వందేమాతరం కు 150 వసంతాలు ఇతివృత్తంగా సాంస్కృతిక శాఖ, పది సూత్రాల మిషన్ కింద పేదరికం లేని సమాజం ఇతివృత్తంతో ప్రణాళికా శాఖ, సెర్ఫ్ శాఖ లు, జనాభా నిర్వహణ, మానవ వనరుల అభివృద్ధి ఇతివృత్తంతో ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ లు, నైపుణ్యం, ఉపాధి ఇతివృత్తంతో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, పాఠశాల విద్యా శాఖ, పరిశ్రమల శాఖ, పర్యాటక శాఖలు, నీటి భద్రత ఇతివృత్తంతో జలవనరుల అభివృద్ధి శాఖ, మైక్రో ఇరిగేషన్, అటవీ శాఖ లు, రైతు–వ్యవసాయ సాంకేతికతతో వ్యవసాయ శాఖ, మత్స్య శాఖ లు, ప్రపంచ ఉత్తమ లాజిస్టిక్స్ అంశంతో మౌలిక వసతులు ఽ పెట్టుబడులు, సముద్ర మరియు వైమానిక రంగాలు, సీఆర్డీఏ లు, వ్యయ అత్యుత్తమీకరణ– శక్తి, ఇంధనం ఇతివృత్తంతో నెడ్కాప్ (ఇంధనం), ఉత్పత్తి పరిపూర్ణత, చేనేత, జౌళి శాఖ, ఉద్యానవన శాఖ లు, స్వచ్ఛ ఆంధ్ర పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ (స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్), పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ లు, జీవితంలోని అన్ని రంగాల్లో లోతైన సాంకేతికత – ఇతివృత్తంతో ఆర్టీజీఎస్ శాఖల శకటాలను రూపొందించారు. పరేడ్ ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ లో గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ, పోలీస్ అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టీహబ్‌ను స్టార్టప్‌ల కేంద్రంగానే కొనసాగించాలి

ఆదేశించారు. అలాంటి ఆలోచనలు అధికారులు విరమించుకోవాలన్నారు. అద్దె భవనాల్లోని ప్రభుత్వ ఆఫీసులను ఇతర ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని సీఎం సూచించారు.

## భారీ అగ్నిప్రమాదం..

మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. ఘటనాస్థలానికి భారీ క్రేన్లు చేరుకున్నాయి. భవనంలో ఆరుగురు ఉన్నారని స్థానికులు చెబుతున్నారు. అందులో తల్లి, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు పేర్కొన్నారు. భవనం పరిసర ప్రాంతవాసులను అధికారులు ఖాళీ చేయిస్తున్నారు. పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడుతుండడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అగ్ని ప్రమాదం జరిగిన భవనంలోకి రోబోను పంపి ఫైర్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఘటనా స్థలిని పరిశీలించి సహాయక చర్యలు పర్యవేక్షించారు.

**అంబులెన్స్‌లు సిద్ధంగా..**

నాంపల్లి అగ్ని ప్రమాద ప్రాంతం వద్ద పోలీసులు, హైడ్రా, విపత్తు నిర్వహణ బృందం సహాయక చర్యలు చేపట్టింది. ఘటనాస్థలిలో అంబులెన్స్‌లను అధికారులు సిద్ధంగా ఉంచారు. భవనం చుట్టుపక్కల దట్టంగా పొగ అలుముకుంది. ప్రమాద తీవ్రతను పెంచే వస్తువులను స్థానికులతో కలిసి అధికారులు తొలగిస్తున్నారు.

## రూ.1,100కోట్ల బీమా సొమ్ము..

వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు ఆంగ్ల మీడియా కథనం పేర్కొంది. గతేడాది జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమానం.. టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే కుప్పకూలింది. అది ఒక మెడికల్ కాలేజీ హాస్టల్‌పై పడింది. ఈ ఘటనలో విమానం తునాతునకలైంది. అది పూర్తిగా ధ్వంసం కావడంతో బీమా కంపెనీలు, రీఇన్సూరర్లు 125 మిలియన్ డాలర్లు (రూ.1,100 కోట్లకుపైగా) బీమా మొత్తాన్ని చెల్లించాయి. అలాగే ప్రమాదంలో మరణించిన మృతుల బంధువులకు 25 మిలియన్ డాలర్ల పరిహారం చెల్లించే ప్రక్రియ మొదలైనట్లు ఆ సంస్థలు పేర్కొన్నాయి. అయితే ఆ ప్రక్రియ ఇంకా పూర్తికాలేదని, ఆ మొత్తం పెరిగే అవకాశం ఉందని వెల్లడించాయి. కాగా.. ఘటన సమయంలో విమానంలో 242 మంది ఉండగా.. ఒకే ఒక్క వ్యక్తి మాత్రం ప్రాణాలతో బయటపడ్డారు. విమానం హాస్టల్‌పై పడటంతో మరికొందరు ప్రాణాలు కోల్పోయారు. వీరి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేలా టాటా గ్రూప్ ఒక ట్రస్ట్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. క్షతగాత్రుల వైద్య ఖర్చులు, మెడికల్ కాలేజీ పునరుద్ధరణ, సమీపంలో విమాన శకలాల కారణంగా దెబ్బతిన్న వాటిని పునరుద్ధరించడం కోసం ఆ ట్రస్ట్ నిధులను వినియోగిస్తున్నారు.

## అమెరికాలో మంచు తుపాను..

భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ రెండు రోజుల్లో న్యూయార్క్, న్యూజెర్సీలకు రాకపోకలు సాగించే ఎయిరిండియా విమాన సర్వీసులు రద్దు చేస్తున్నాం. ఈ తేదీల్లో ముందస్తు టికెట్ బుకింగ్ చేసుకున్న వారికి సాయం చేసేందుకు మా సిబ్బంది అందుబాటులో ఉంటారు" అని ఎయిరిండియా అడ్వైజరీలో పేర్కొంది.

## 13 డయాలసిస్ కేంద్రాలు

కడప జిల్లా మైదుకూరు, ఎన్టీఆర్ జిల్లా నందిగామలోని సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ఒక్కొక్కటి చొప్పున డయాలసిస్ కేంద్రాన్ని 'ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం' (పీఎంఎన్డీపీ) కింద మంజూరైనట్లు మంత్రి శ్రీ సత్యకుమార్ నేడొక ప్రకటనలో తెలిపారు. వీటికి ముందుగానే మరో ఆరు సెకండరీ ఆసుపత్రుల్లో డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుకు టెండర్లు పిలిచారు. ఈ జాబితాలోనికి తాజాగా ప్రకటించిన 5 కేంద్రాల (మొత్తం 11) ఆసుపత్రుల పేర్లను చేర్చనున్నారు.

**టెండర్ల దశలో ఉన్న కేంద్రాలు**

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం, చిత్తూరు జిల్లా పీలేరు ఏరియా ఆసుపత్రుల్లో, ఎస్పీఎస్ఆర్ జిల్లా వెంకటగిరి, ప్రకాశం జిల్లా అద్దంకి, నంద్యాల జిల్లా సున్నిపెంట సీహెచ్ సి, కడప జిల్లా జమ్మలమడుగు ఆసుపత్రిలో ఒక్కొక్క డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు ఇప్పటికే టెండర్లు పిలిచారు.

**అతి త్వరలోనే సీతంపేట, ఎస్.కోట ఆసుపత్రుల్లో సేవలు ప్రారంభం!**

పైన పేర్కొన్న వాటితో నిమిత్తం లేకుండా ..విజయనగరం జిల్లా ఎస్.కోట, పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట ఆసుపత్రిలో కొత్తగా ఏర్పాటుచేసిన డయాలసిస్ కేంద్రాలు రోగులకు సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయి. కిడ్నీ రోగులకు సేవలు అతి త్వరలో ప్రారంభం కానున్నాయి.

**ఒక్కొక్క కేంద్రంలో రూ.85 లక్షలతో యంత్రాలు/పరికరాలు ఏర్పాటు**

ఒక్కొక్క కేంద్రంలో సగటున సుమారు రూ.85 లక్షలు విలువచేసే రక్త శుద్ధి యంత్రాలు/పరికరాలు అందుబాటులోనికి వస్తాయి. 13 కేంద్రాలకు కలిపి రూ. 11.05 కోట్ల వరకు వ్యయం కానుంది. ఒక్కొక్క కేంద్రంలో ఐదు చొప్పున మిషన్లు ఉంటాయి. ప్రతి కేంద్రంలో రోజుకి మూడు సెషన్ల లో రక్త శుద్ధి జరుగుతుంది. తద్వారా ఒక్కో కేంద్రం ద్వారా నెలకు 375 సెషన్ల ద్వారా బాధితులకు రక్త శుద్ధి జరుగుతుందని మంత్రి శ్రీ సత్యకుమార్ వివరించారు.

**మంత్రి ప్రత్యేక దృష్టి**

ఈ 13 (5 + 6 + 2) కాకుండా... ఇప్పటికే కూటమి ప్రభుత్వం మంజూరుచేసిన 12 కేంద్రాల్లో రోగులు డయాలసిస్ పొందుతున్నారు. తద్వారా కూటమి ప్రభుత్వ హయాంలో కేవలం 19 నెలల్లో రోగుల కోసం 25 కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం విశేషం. గత వైకాపా ప్రభుత్వ (2019–2024) పాలనలో కేవలం 19 కేంద్రాలు మాత్రమే ప్రారంభమయ్యాయి. మంత్రి శ్రీ సత్య కుమార్ కేంద్ర ప్రభుత్వంలో తనకున్న పరిచయాలతో కొత్త సెంటర్లను సాధిస్తున్నారు.

**పి.ఎమ్.ఎన్.డి. పి కేంద్రాల ద్వారా కిడ్నీ రోగులకు రూ. 46 కోట్ల ఉచిత డయాలసిస్ సేవలు**

2025–26 డిసెంబర్ వరకు సెకండరీ ఆసుపత్రుల్లో 6425 మంది రోగులకు 4,12,588 సెషన్స్ ద్వారా ఉచిత డయాసిస్ సేవలు అందాయి. వీటి విలువ రూ. 46 కోట్లు. గ్రామీణ కిడ్నీ బాధితులకు చేరువగా డయాలసిస్ కేంద్రాలు వస్తున్నందున క్రమం తప్పకుండా సేవలు పొందుతున్నారు. ముఖ్యంగా కిడ్నీ రోగులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తప్పింది. ప్రైవేటు, కార్పొరేటు ఆసుపత్రుల్లో డయాలసిస్ చేయించుకోవాలంటే ఒక్కొక్క సెషన్ కు కనీసం రూ.3వేల నుంచి రూ.4–వేల వరకు వ్యయమవుతోంది. ప్రభుత్వం ఏర్పాటుచేసిన కేంద్రాల్లో ఉచితంగా రోగులకు డయాలసిస్ సేవలు అందుతాయి. దీర్ఘకాలం డయాలసిస్ అవసరమైన వారి ప్రాణాలు ఈ కేంద్రాల ద్వారా నిలబడుతున్నాయి.

**247 కేంద్రాల ద్వారా కిడ్నీ బాధితులకు సేవలు**

ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు కింద 186 అనుబంధ కేంద్రాల్లో డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ (డీ.ఎస్.హెచ్) ఆధ్వర్యంలో మరో 61 కేంద్రాల ద్వారా (మొత్తం 247) కిడ్నీ రోగులకు ఉచిత డయాలసిస్ సేవలు అందుతున్నాయి. 2024–25లో కిడ్నీ బాధితుల కోసం రూ.164 కోట్ల వరకు వరకు కూటమి ప్రభుత్వం ఖర్చుపెట్టింది.

## బాలికలే భవిష్యత్ దీపికలు

కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. బాలికలపై వివక్షను విడనాడదాం.. వారికి సమాన హక్కులు కల్పిద్దాం" అని లోకేశ్ అన్నారు.

## పాలే లేని.. పాపాల నెయ్యి

నిగ్గు తేల్చింది. పాలే లేకుండా పామాయిల్, పామ్ కర్నెల్ ఆయిల్‌తో సిద్ధం చేసిన పదార్థాన్నే నెయ్యి ముసుగులో సరఫరా చేశారని పేర్కొంది. దానికి నెయ్యి సువాసనలు వచ్చేలా చేసేందుకు బీటాకెరోటిన్ లాంటి రసాయనాలను కలిపారని తేల్చింది. ఇలా ఐదేళ్ల వ్యవధిలో ఏకంగా 60 లక్షల కిలోల కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని వెల్లడించింది. దీంతోనే 20.01 కోట్ల శ్రీవారి లడ్డూలు, ఇతర ప్రసాదాలు తయారుచేశారని తెలిపింది. ఈ కుంభకోణంలో రూ.235 కోట్ల తితిదే నిధుల దుర్వినియోగానికి పాల్పడటమే కాకుండా, కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారని వివరించింది. కొంతమంది తితిదే ఉద్యోగులు, అధికారులు, డెయిరీ సంస్థల ప్రతినిధులతో కుమ్మక్కై ఈ కల్తీ నెయ్యి సరఫరాలో భాగస్వాములయ్యారని పేర్కొంది. తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా చేసిన కేసులో సిట్ అధికారులు నెల్లూరు ఏసీబీ కోర్టులో శుక్రవారం తుది అభియోగపత్రం దాఖలు చేశారు. 600 పేజీలకు పైగా ఉన్న ఈ అభియోగపత్రంలో 36 మంది నిందితుల ప్రమేయాన్ని స్పష్టంగా వివరించారు. ఈ జాబితాలో తితిదే ఉద్యోగులు, అధికారులతో పాటు పలువురు డెయిరీ సంస్థల ప్రతినిధులున్నారు.

**కిలోకు రూ.25 చొప్పున లంచం డిమాండ్**

తితిదే అప్పటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ కె.చిన్న అప్పన్న డెయిరీ సంస్థల ప్రతినిధులతో బేరసారాలు జరిపి, హవాలా మార్గాల్లో లంచాలు తీసుకున్నారంటూ ఆ లావాదేవీల్ని సిట్ అభియోగపత్రంలో పొందుపరిచినట్లు సమాచారం. చిన్న అప్పన్న బ్యాంకు ఖాతాల్లో 2019 నుంచి 2024 మధ్య ఐదేళ్లలో రూ.4.69 కోట్లు జమ కాగా అందులో రూ.4.64 కోట్లు వివిధ ఖాతాలకు మళ్లించారు. కల్తీ నెయ్యి సరఫరా చేసిన సంస్థల నుంచి చిన్న అప్పన్న కిలోకు రూ.25 చొప్పున లంచం డిమాండ్ చేసి అందుకున్నట్లు అభియోగాలున్నాయి. సిట్ ఈ వివరాలన్నీ అభియోగపత్రంలో పేర్కొన్నట్లు తెలిసింది. ఏఆర్ డెయిరీ, వైష్ణవి డెయిరీ, భోలేబాబా తదితర సంస్థలతో పాటు వాటి ప్రతినిధులు కల్తీ నెయ్యి సరఫరాలో ఎలా భాగస్వాములయ్యారో సిట్ ఛార్జ్‌షీట్‌లోఅభియోగపత్రంలో వివరించింది.

**టెండర్ల నిబంధనల సడలింపుతో కల్తీకి రాచబాట**

తిరుమలకు నెయ్యి సరఫరా చేసే టెండర్లలో పాల్గొనేందుకు కఠిన నిబంధనలు ఉండేవి. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ నిబంధనల్ని పూర్తిగా సడలించేశారు. టెండర్లలో పాల్గొనే డెయిరీ పాలు సేకరించాల్సిన పనిలేదని, వెన్న సేకరణ, నెయ్యి ఉత్పత్తి సామర్థ్యంతో సంబంధం లేదని, డెయిరీ మూడేళ్ల కార్యకలాపాలు చేయక్కర్లేదని, ఏడాది చాలని, రూ.250 కోట్ల టర్నోవర్ అవసరం లేదని, రూ.150 కోట్లు ఉంటే చాలని నిబంధనలు మార్చేసింది. వైవీ సుబ్బారెడ్డి తితిదే పాలకమండలి ఛైర్మన్‌గా ఉన్నప్పుడు ఇదంతా జరిగింది. ఈ నిబంధనల సడలింపు వల్లే కల్తీ నెయ్యి సరఫరా సంస్థలకు అవకాశమిచ్చినట్లయ్యిందని సిట్ అభియోగపత్రంలో పొందుపరిచినట్లు తెలిసింది.

**సుబ్బారెడ్డి, భూమన, చెవిరెడ్డిల విచారణ**

ఈ కేసు దర్యాప్తులో భాగంగా అప్పటి తితిదే ఛైర్మన్లు వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకరరెడ్డిలతో పాటు తితిదే అప్పటి ఈవో ధర్మారెడ్డిని సిట్ అధికారులు విచారించారు. తితిదే పాలకమండలిలో ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా ఉన్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి, అప్పట్లో కొనుగోలు కమిటీలో సభ్యులుగా ఉన్న ప్రస్తుత మంత్రి కొలుసు పార్థసారథి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలనూ ప్రశ్నించారు. ఆ విచారణ అంశాలనూ అభియోగపత్రంలో పొందుపరిచినట్లు తెలిసింది.

**14 నెలల పాటు 12 రాష్ట్రాల్లో దర్యాప్తు**

సిట్ అధికారులు మొత్తం 14 నెలలపాటు ఈ కేసు దర్యాప్తు చేశారు. 12 రాష్ట్రాల్లో సోదాలు చేశారు. గతేడాది మే నెలలో తొలి ఛార్జ్‌షీట్ దాఖలు చేసినప్పుడు 24 మందిని నిందితులుగా చేర్చారు. నవంబరు 23న కోర్టుకు సమర్పించిన మెమోలో తితిదే ఉద్యోగులు, డెయిరీ నిపుణులు కలిపి మరో 12 మందిని నిందితులుగా పేర్కొన్నారు. ఈ 36 మంది నిందితుల ప్రమేయంపైనా తాజా అభియోగపత్రంలో స్పష్టంగా వివరించారు. తమిళనాడు దిండిగల్‌లోని ఏఆర్ డెయిరీ నుంచి దర్యాప్తు మొదలైంది. ఆ తర్వాత ఈ వ్యవహారంలో కీలక సూత్రధారులుగా భోలేబాబా ఓర్గానిక్ డెయిరీ డైరెక్టర్లు పొమిల్ జైన్, విపిన్ జైన్ ఉన్నారని తేలింది. వీరు దిల్లీ, హరియాణా, రాజస్థాన్‌ల నుంచి రసాయనాలు తెప్పించి, ఉత్తరాఖండ్?లోనే కల్తీ నెయ్యి తయారుచేసి పంపారని విచారణలో వెల్లడైంది. అనంతరం మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఉత్తర్‌ప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో నిందితులను గుర్తించారు. ఈ కేసులో తొలుత గతేడాది ఫిబ్రవరి 9న ఏఆర్ డెయిరీ ఎండీ రాజురాజశేఖరన్, పొమిల్ జైన్, విపిన్ జైన్, అపూర్వ వినయ్‌కాంత్ చావ్డాలను.. అనంతరం అజయ్‌కుమార్ సుగంధ్, ఆశిష్ అగర్వాల్, హరిమోహన్ రాణాలను అరెస్ట్ చేశారు. కల్తీ నెయ్యి సరఫరా చేసిన ఏఆర్, వైష్ణవి, మాల్‌గంగ, భోలేబాబా డెయిరీలకు రూ.251 కోట్లు తితిదే సొమ్మును చెల్లించారు. ఈ వివరాలన్నీ అభియోగపత్రంలో పొందుపరిచినట్లు సమాచారం.

## బడ్జెట్ సమావేశాలు..

భద్రతతో ఆయన పార్లమెంట్‌కు హాజరవ్వనున్నట్లు వెల్లడించారు. జమ్మూకశ్మీర్‌కు చెందిన షేక్ అబ్దుల్ రషీద్ అలియాస్ ఇంజినీర్ రషీద్ బారాముల్లా నియోజకవర్గం నుంచి లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి, విజయం సాధించారు. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అగ్రనేత, మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాపై 2లక్షలకు పైగా ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్ర కార్యకలాపాలకు నిధులు సమకూర్చారన్న అభియోగాలపై 2019 ఆగస్టులో అరెస్టయ్యారు. ప్రస్తుతం ఆయన దిల్లీలోని తిహాడ్ జైల్లో ఉన్నారు.

## క్రెడిట్ చోరీ అంటున్న వారికి ఏం క్రెడిట్ ఉంది?

ఒక ఉద్యమంలా ప్రారంభించాం. స్వచ్ఛాంధ్ర అనేది కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమం కాదు...ఇది మన జీవన విధానం కావాలి. అందుకే ప్రతి నెలా 3వ శనివారం నాతో సహా నేతలు, అధికార యంత్రాంగం హాజరవుతున్నాము. సమైక్యాంధ్రలో ముఖ్యమంత్రిగా జన్మభూమి, పచ్చదనం–పరిశుభ్రత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాను. స్వచ్ఛాంధ్రలో కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలి. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో మొత్తం రూ.573 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుపుకుంటున్నాం. స్వచ్ఛభారత్ మిషన్ అర్బన్ 2.0లో భాగంగా సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ కింద 101 ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్?మెంట్ ప్రాజెక్టులను రూ.510 కోట్లతో చేపడుతున్నాం. రూ.2.21 కోట్ల విలువైన 9,048 హోం కంపోస్టింగ్ బిన్స్ హౌస్ హోల్డ్ వేస్ట్ ప్రాసెసింగ్ కోసం మెప్మా ఆర్పీలకు సమకూర్చడం జరిగింది. గ్రామాల్లో ఇంటింటికీ చెత్త సేకరణ కోసం స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ 2.0 కింద రూ.6.7 కోట్లతో 200 వ-ఆటోలు, 12,000 ట్రైసైకిళ్లు, 5,000 పుష్?కార్ట్స్ సిద్ధం చేశాం. గతేడాది నుంచి స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద విస్తృతంగా పరిశుభ్రతా డ్రైవ్?లు చేపట్టాం. లెగసీ వేస్ట్ తొలగింపులో రికార్డులు సృష్టించాం. పట్టణాల్లో ఇప్పటి వరకు 105 లక్షల మెట్రిక్ టన్నుల పాత చెత్త తొలగించాం. గ్రామీణ ప్రాంతాల్లో 7 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను క్లియర్ చేస్తున్నాం. మార్చి 2026 నాటికి లెగసీ వేస్ట్ తొలగింపులో 100 శాతం లక్ష్యం చేరుకుంటాం. పట్టణాలో 97.26 శాతం ఇళ్ల నుంచి డోర్ టు డోర్ వేస్ట్ కలెక్షన్ చేస్తుండగా, అన్ని పంచాయతీల్లో వ్యర్థాల సేకరణ జరుగుతోంది. 62 శాతం ఇళ్లకు వెళ్లి చెత్తను సేకరిస్తున్నారు. ఈ మార్చి నాటికి పంచాయతీలు, పట్టణాల్లో 100 ఇళ్ల నుంచి డోర్ టు డోర్ కలెక్షన్ ఉంటుంది. వచ్చే నెలలో కర్నూలు, రాజమండ్రి, కడప, నెల్లూరులో 4 వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లను పీపీపీ మోడల్?లో చేపడుతున్నాం. రెండేళ్లలో ఇవి ఉత్పత్తి మొదలు పెడతాయి. విజయవాడ, తిరుపతికి కూడా వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ప్రతిపాదనలు ఉన్నాయి. ఇవి కార్యరూపం దాల్చితే ప్రజలకు డంపింగ్ యార్డ్ సమస్య ఉండదు. కాలుష్యం కూడా తగ్గుతుంది. సంపద తయారీ కేంద్రాలను 10,790 వరకు ఏర్పాటు చేశాం. స్వయం సహాయ సంఘాల భాగస్వామ్యంతో కంపోస్ట్ తయారవుతోంది. దాన్ని రైతులకు సరఫరా చేస్తాం. స్వచ్ఛ రథాలతో మీ ఇళ్లలోని డ్రై వేస్ట్, ప్లాస్టిక్, కాగితాలు వంటివి తీసుకుని నిత్యావసరాలు ఇస్తున్నాం. ఇప్పటివరకు 30 స్వచ్ఛరథాలు ఉన్నాయి. మరో 70 మార్చి నాటికి ప్రవేశ పెడతామని ముఖ్యమంత్రి తెలిపారు.

**ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ**

ప్రజలందరి సహకారంతో ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీని తయారుచేయాలని సంకల్పించాం. 2018లోనే ఓడీఎఫ్ రాష్ట్రంగా ఏపీని నిలిపాం. ఇప్పుడు ఓడీఎఫ్ ప్లస్ రాష్ట్రంగా ఈ మార్చికి తీర్చిదిద్దుతాం. రాష్ట్ర సచివాలయంతో సహా 17 పట్టణ, నగరపాలక సంస్థల కార్యాలయాలు ఇప్పుడు పూర్తిగా ప్లాస్టిక్ వినియోగాన్ని నిలిపేశాయి. ఈ ఘనత సాధించిన విశాఖ, విజయవాడ, తిరుపతి, కాకినాడ, రాజమండ్రి, పాలకొండ, రాజాం, బొబ్బిలి, సత్తెన్నపల్లి, కుప్పం, చిత్తూరు, మార్కాపురం, సాలూరు, నరసరావుపేట, చిలకలూరిపేట, పుంగనూరు, పలమనేరు మున్సిపల్ కార్యాలయాలను అభినందిస్తున్నాను. ఐటీసీ సంస్థ భాగస్వామ్యంతో వెల్ బీయింగ్ అవుట్ అఫ్ వేస్ట్ అనే కార్యక్రమం కింద పాఠశాలల్లో అవగాహనా కార్యక్రమాలు చేపట్టాం. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల్లో పరిశుభ్రత, క్రమశిక్షణ పెంపొందించడమే లక్ష్యంగా ముస్తాబు కార్యక్రమం అమలు చేస్తున్నాం. ఈ–వేస్ట్ కలెక్షన్ పాయింట్లు ఏర్పాటుచేసి 47 పట్టణ ప్రాంతాల నుంచి 30 టన్నుల ఈ–వేస్ట్ ఇప్పటి వరకు సేకరించాం. 13 నగరాల్లో రోడ్లు శుభ్రం చేసేందుకు ప్రత్యేకంగా 71 భారీ సర్వీసింగ్ మిషిన్లు వినియోగిస్తున్నాం. రోజుకు 108 మిలియన్ లీటర్ల మురుగు నీటి శుద్ధి కోసం 20 పట్టణ ప్రాంతాల్లో 33 ప్లాంట్లు చేపడుతున్నాం. త్వరలో మరో 82 ప్లాంట్లను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తాం. పుత్తూరు, నగరిలో నూటికి నూరు శాతం డ్రైన్స్ పూర్తి చేస్తాం. 111 గ్రామీణ ప్రాంతాల్లో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం జరుగుతోంది. 4 ఏళ్లలో 26 వేల కి.మీ. మ్యాజిక్ డ్రెయిన్లను గ్రామాల్లో నిర్మించి మురుగు నీటి సమస్యను పరిష్కరిస్తాం. రాష్ట్రంలో హోమ్ కంపోస్టింగ్, కిచెన్ గార్డెన్లు, టెర్రస్ గార్డెన్ల సంఖ్య పెరిగింది. వీటిని 2026 మార్చి నాటికి 10 లక్షల కుటుంబాలు ఆర్గానిక్ వేస్ట్ మేనేజ్మెంట్ ఆచరించేలా ప్రోత్సహిస్తాం. సర్క్యులర్ ఎకానమీలో దేశానికి ఏపీ చూపుతోందని ముఖ్యమంత్రి తెలిపారు.

**రాక్షస పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి**

గత ఐదేళ్లలో రాక్షస పాలన వల్ల రాష్ట్రం అతలాకుతలమైంది. ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ కూడా లేకుండా చేశారు. నన్ను అక్రమంగా అరెస్ట్ చేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్లాం. 94 శాతం స్ట్రైక్ రేటుతో విజయం సాధించాం. గత పాలనలో అమరావతిపై మూడు ముక్కలాట ఆడారు. స్మశానం, ఎడారి అన్నారు. ఇప్పుడూ ప్రెస్ మీట్లు పెట్టి క్రెడిట్ చోరీ చేశామని పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. రాజధానిపై విషం చిమ్ముతున్నారు. నాపై నమ్మకంతో 29 వేల మంది రైతులు 33 వేలు ఎకరాల భూమి రాజధాని కోసం ఇచ్చారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అమరావతి ఆగదు. ఆనాడు సైబరాబాద్ నగరాన్ని నిర్మించాను. నేడు అమరావతి నగరాన్ని నిర్మించే అవకాశం ప్రజలు ఇచ్చారు. ప్రపంచం మెచ్చే రాజధానిగా అమరావతిని తయారుచేస్తాం. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. పేదల సేవలో, తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం 2, అన్నదాత సుఖీభవ వంటి ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నాం. 18 నెలల్లో రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చాం. దేశంలో 25 శాతం పెట్టుబడులు మన రాష్ట్రానికే రావడం ఎన్డీఏ ప్రభుత్వ సమర్థత పాలనకు నిదర్శనమని ముఖ్యమంత్రి అన్నారు.

**ప్రజల భూమికి భద్రత కల్పించాం**

భూమి అంటే ప్రజలు సెంటిమెంట్. అలాంటి భూమికి గత ప్రభుత్వంలో భద్రత లేకుండా చేశారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌తో, 22 ఏ అక్రమాలతో ప్రజలతో వికృత క్రీడ ఆడారు. సర్వే రాళ్లు, పాస్ పుస్తకాలపై ఫొటోలు వేసుకోవడం కోసం రూ. 700 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక భూ సమస్యలు పరిష్కరించాం. రాజ ముద్రతో ప్రజల ఆస్తులకు భద్రత కల్పించేలా పట్టా దారు పాసు పుస్తకాలు ఇస్తున్నాం. గత ప్రభుత్వంలో రూ.32 వేల విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై మోపారు. రూ.1.20 లక్షల కోట్లు అప్పులు పెట్టారు. రూ.4,600 కోట్ల ట్రూఫ్ అఫ్ ఛార్జీలు వేస్తే వాటిని ప్రభుత్వమే భరిస్తోంది. భవిష్యత్ లో కరెంట్ ఛార్జీలు పెంచమని హామీ ఇస్తున్నాను. యూనిట్ కి 39 పైసలు ఖర్చు తగ్గించాం. మూడేళ్లలో కరెంటు కొనుగోలు ధరను కూడా గణనీయంగా తగ్గిస్తాం. గత ప్రభుత్వం ఇరిగేషన్ వ్యవస్థను సర్వ నాశనం చేసింది. ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. సీమను రాళ్ల సీమగా మార్చారు. గత ప్రభుత్వంలో కేంద్ర నిధులను పక్కదారి పట్టించారు. కేంద్ర పథకాలను నిర్వీర్యం చేశారు. జల జీవన్ మిషన్ లో రూ. లక్ష కోట్లు వాడుకునే అవకాశం ఉన్నా అసమర్థతతో వదిలేశారు. రాష్ట్రమంతా గంజాయిని ప్రోత్సహించి యువత భవిష్యత్ ను నాశనం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈగల్ వ్యవస్థతో గంజాయిపై ఉక్కుపాదం మోపాము. గత పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు పెట్టిన బకాయిలను కూటమి అధికారంలోకి రాగానే విడతల వారీగా చెల్లించాం. అన్న క్యాంటీన్ల ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నాం. తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని కూడా కల్తీ చేసిన వారిని ఏం చేయాలి? పోలవరం డయాఫ్రమ్ వాల్ ను గోదావరిలో కలిపేశారు. 2027 నాటికి పోలవరం పూర్తిచేస్తాం.

**కుప్పం తరహాలో నగరి అభివృద్ధి**

నగరి నియోజకవర్గం తెలుగుదేశానికి కంచుకోట. నా మిత్రుడు గాలి ముద్దుకృష్ణమ నాయుడు అనునిత్యం నగరి ప్రజల కోసం తపించేవారు. నగరిలో ఆ ఐదేళ్లూ అభివృద్ధి అంటే తెలియదు. ఇప్పుడు మంచి రోజులు మొదలయ్యాయి. 2029 ఎన్నికల నాటికి నగరికి కృష్ణా జలాలు తీసుకొచ్చే బాధ్యత నాది. అలాగే ఇక్కడి ప్రజలు వలసలు వెళ్లకుండా పరిశ్రమలు తీసుకొస్తాం. కుప్పం తరహాలో నగరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. అనంతరం ప్రజావేదిక సభలో పీ4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు వచ్చిన మార్గదర్శులను సీఎం సన్మానించారు. పేదల అభ్యున్నతి కోసం చేపట్టిన ఈ కార్యక్రమానికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, స్థానిక శాసనసభ్యుడు గాలి భాను ప్రకాశ్ నాయుడు, ఎంపీ డి.ప్రసాదరావు తదితర నేతలు హాజరయ్యారు.

# ఎడిటర్ వాయిస్

## ఏపీలో జనసేన, బీజేపీ ఆశలు

ఈ రెండు పార్టీలు సీట్లు పెరగనున్న చోట్ల ఇప్పటి నుంచే తమ పార్టీ విస్తరణ కార్యక్రమాలలో ఉన్నాయి.

ఏపీలో వచ్చే ఎన్నికల నాటికి 175 అసెంబ్లీ సీట్లు కాస్తా 225 దాకా పెరుగుతాయని అంటున్నారు. ఈ మేరకు కేంద్ర పెద్దలు సానుకూలంగా ఉన్నారని చెబుతున్నారు. జన గణన పూర్తి అయితే ఎటూ లోక్ సభ సీట్లను పునర్ విభజన చేస్తారు కాబట్టి పనిలో పనిగా విభజన చట్టంలో పేర్కొన్న మేరకు అసెంబ్లీ సీట్లను కూడా పెంచుతారని అంటున్నారు. అలా చేసిన తరువాతనే 2029 ఎన్నికలకు వెళ్తారని అంటున్నారు. ఏపీలో చూస్తే కనిష్టంగా 50 గరిష్టంగా 65 దాకా అని లెక్క వేసుకుంటున్నారు.

**మిత్రుల ఆశలు :**

ఏపీలో అధికార కూటమి ప్రభుత్వంలో మిత్ర పక్షాలుగా జనసేన బీజేపీ ఉన్నాయి. 175 సీట్లు ఉన్న చోటనే 21 సీట్లు జనసేన 10 సీట్లు బీజేపీ తీసుకున్నాయి. ఇది 2024 నాటి పొత్తులోని విషయం. అయితే అప్పటికీ జనసేన తన సీట్లను చాలా వరకూ తగ్గించుకుంది. బీజేపీ కూడా మరి కొన్ని కావాలని అడిగి కూడా వెనక్కి తగ్గింది. అయితే 2029లో మాత్రం ఉన్న సీట్ల కంటే ఎక్కువగా తీసుకోవాలని ఈ రెండు పార్టీలు చూస్తున్నాయని అంటున్నారు. జనసేన 40 సీట్ల దాకా బీజేపీ 20 సీట్ల దాకా పొత్తు పేరుతో డిమాండ్ చేసే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు.

**ఇప్పటి నుంచే సిద్ధం :**

ఈ రెండు పార్టీలు సీట్లు పెరగనున్న చోట్ల ఇప్పటి నుంచే తమ పార్టీ విస్తరణ కార్యక్రమాలలో ఉన్నాయి. జనసేన అయితే క్యాడర్ కి ఈ మేరకు పార్టీని పటిష్టం చేసుకోవాలని సూచించినట్లుగా చెబుతున్నారు బీజేపీ నుంచి జనసేనా నుంచి గతంలో పోటీ చేయాలని భావించి అవకాశాలు దక్కని వారు ఈసారి ఎన్నికల్లో రంగంలోకి దిగే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు

**తమ్ముళ్లలో సందడి :**

ఇక 2024 ఎన్నికల్లో మిత్ర పక్షాల కోసం తమ సీట్లను త్యాగం చేసి త్యాగరాజులుగా మారిన టీడీపీ తమ్ముళ్ళు కూడా పెరగనున్న సీట్ల మీద ఆశల కర్చీఫ్ వేసేసారు అని అంటున్నారు. నిజానికి చూస్తే కూటమిలో టీడీపీ పెద్ద పార్టీగా ఉంది. ఆ పార్టీలో ప్రతీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే స్థాయి నాయకులు కనీసంగా ముగ్గురు నుంచి నలుగురు ఉంటారు. వీరికి ఎంత సర్దుబాటు చేసినా మొత్తం సీట్లు టీడీపీకి సరిపోవు అన్నది ఒక అంచనా ఉంది. కానీ మిత్రులకు ప్రయారిటీ ఇవ్వడం కూడా కూటమి పెద్దన్నగా టీడీపీ చూసుకోవాలి కాబట్టి ఆ పార్టీ బాధ్యతగానే వ్యవహరిస్తుంది అని అంటున్నారు.

**ఇక్కడ పేచీ :**

ఇక పెరగనున్న సీట్లతోనే పేచీ అయితే వచ్చే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఒకసారి ఆగిన వారు 2029లో మాత్రం ఎక్కడా తగ్గేది ఉండదని అంటున్నారు. జనసేన బీజేపీ కలిపి అరవై సీట్లు కోరుకుంటే మాత్రం టీడీపీకి కొన్ని ఇబ్బందులు తప్పవని అంటున్నారు. అయితే అలా కాకుండా ఆయా పార్టీలు ఎంతో కొంత తగ్గి 2024 లో మాదిరిగా సహకరిస్తేనే కూటమిలో చాలా వరకూ ఆశావహుల కోరికలు తీరుతాయని అంటున్నారు. అయితే రాజకీయాల్లో ఎవరి ఆలోచనలు వారివిగా ఉంటాయి. అలాగే ఇదే చాన్స్ అన్న ముఖ్య సూత్రం కూడా బలంగా పనిచేస్తూ ఉంటుంది దాంతో చూస్తే కనుక ఈసారి మిత్రులు గట్టిగానే పట్టు బిగిస్తారు అని అంటున్నారు. ఏది ఏమైనా చంద్రబాబు లాంటి చాణక్యుడు కూటమి పెద్దగా ఉండడంతో కచ్చితంగా సక్సెస్ ఫుల్ గానే అందరినీ కలుపుకుంటూ పోతారని దాంతో మరో భారీ విజయానికి ఈ పెరిగిన సీట్లే కారణం అవుతాయని విశ్లేషణలూ ఉన్నాయి. చూడాలి మరి ఈ ప్రచారాలలో నిజమెంత ఉందో. ఎలా ముందు ముందు జరుగుతుందో.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# క్రైం వాయిస్

## నాంపల్లిలోని ఫర్నిచర్ దుకాణంలో భారీ అగ్నిప్రమాదం..



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** నాంపల్లిలోని ఓ ఫర్నిచర్ దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. బచాస్ ఫర్నిచర్ క్యసిల్‌లో ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగాయి. నాలుగు అంతస్తుల భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో అగ్నిప్రమాదం జరిగింది. 10 ఫైరింజన్ల సాయంతో మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. ఘటనాస్థలానికి భారీ క్రేన్లు చేరుకున్నాయి. అగ్ని ప్రమాదంలో మొత్తం ఆరుగురు చిక్కుకున్నట్టు భావిస్తున్నారు. ఈ భవనంలో మూడు కుటుంబాలు పనిచేస్తాయి. సెల్లార్‌లో వాచ్‌మెన్ కుటుంబంలోని ఇద్దరు పిల్లలు, మరో కుటుంబంలోని నలుగురు చిక్కుకున్నట్టు సమాచారం. పిల్లల తల్లిదండ్రులు యాదమ, లక్ష్మి బయటకు వెళ్లిన సమయంలో ప్రమాదం జరిగింది. అఖిల్ (11), ప్రణీత్(7) ఆచూకీ తెలియాల్సి ఉంది. భవనంలో చిక్కుకున్న వారి కోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. భవనం పరిసర ప్రాంతవాసులను అధికారులు ఖాళీ చేయిస్తున్నారు. పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడుతుండడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అగ్ని ప్రమాదం జరిగిన భవనంలోకి రోబోను పంపి ఫైర్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. హైదరాబాద్ సీపీ సజ్జనార్, అగ్నిమాపక శాఖ డీజీ ఘటనా స్థలిని పరిశీలించి సహాయక చర్యలు పర్యవేక్షించారు.

**అంబులెన్స్‌లు సిద్ధంగా..**

నాంపల్లి అగ్ని ప్రమాద ప్రాంతం వద్ద పోలీసులు, హైడ్రా, విపత్తు నిర్వహణ బృందం సహాయక చర్యలు చేపట్టింది. ఘటనాస్థలిలో అంబులెన్స్‌లను అధికారులు సిద్ధంగా ఉంచారు. భవనం చుట్టుపక్కల దట్టంగా పొగ అలుముకుంది. ప్రమాద తీవ్రతను పెంచే వస్తువులను స్థానికులతో కలిసి అధికారులు తొలగిస్తున్నారు.

## ఒంగోలులో రెచ్చిపోయిన గొలుసు దొంగ..

### ప్రతిఘటించిన మహిళపై కత్తితో దాడి

**ఒంగోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంలో పట్టపగలు గొలుసు దొంగ రెచ్చిపోయాడు. చోరీకి యత్నించగా..ప్రతిఘటించిన మహిళపై కత్తితో దాడికి యత్నించాడు. పోలీసుల కథనం ప్రకారం.. ఒంగోలులోని మంగమూరి రోడ్డులో కిరాణా దుకాణంలో సరకులు కొనుగోలు చేస్తున్న మహిళ మెడలో బంగారు గొలుసు తెంచుకుని పరారయ్యేందుకు ఓ దొంగ యత్నించాడు. ఆ దొంగను.. మహిళల ప్రతిఘటించడంతో ఆమెపై కత్తితో దాడి చేశాడు. అనంతరం పారిపోయేందుకు ప్రయత్నించిన నిందితుడిని స్థానికులు పట్టుకొని దేహశుద్ధి చేశారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే వచ్చి అదుపులోకి తీసుకున్నారు. గంజాయి మత్తులో నిందితుడు విచిత్రంగా ప్రవర్తించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.

## బాలిక ప్రాణం తీసిన సిమెంట్ జింక బొమ్మ

### ఆడుకుంటుండగా మీద పడిన వైనం - జి.పెదపూడి ప్రాథమిక పాఠశాలలో ఘటన



**పి.గన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పాఠశాల ప్రాంగణంలోని జింక బొమ్మ (సిమెంట్‌తో తయారు చేసినది) రెండో తరగతి విద్యార్థినిని బలితీసుకుంది. ఈ విషాద ఘటన డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పి.గన్నవరం మండలం జి.పెదపూడిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(మెయిన్)లో దివి జాహ్నవి(7) రెండోతరగతి చదువుతోంది. శుక్రవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో పాఠశాల ప్రాంగణంలో ఆడుకుంటుండగా అక్కడ ఉన్న జింక బొమ్మ బాలికపై పడటంతో అపస్మారక స్థితికి వెళ్లింది. చిన్నారిని కొత్తపేట సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతిచెందింది. జింక బొమ్మపై నుంచి చెల్లెలు దిగుతుండగా అది మీదపడిపోయిందని అదే పాఠశాలలో అయిదోతరగతి చదువుతున్న జాహ్నవి అక్క తేజశ్రీ భోరున విలపించింది. పిల్లలంతా తిన్న తర్వాత తాను ఇంటికి వెళ్తున్న సమయంలో జాహ్నవి 'బై..బై..అమ్మమ్మా' అంటూ వీడ్కోలు చెప్పిందని ఇదే పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారు చేసే చిన్నారి అమ్మమ్మ సత్యవతి కన్నీరుమున్నీరయ్యారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల పరిహారం అందజేస్తామని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ హామీ ఇచ్చారు.

**చిన్నారి మృతికి కారణమైన జింక బొమ్మ**
**పర్యవేక్షణ ఉంటే ప్రమాదం జరిగేది కాదు..**

వైకాపా హయాంలో రూ.15.46 లక్షలతో ఈ పాఠశాలలో నాడు-నేడు కింద మౌలిక వసతుల పనులు చేపట్టారు. పంచాయతీరాజ్‌శాఖ స్థానిక ఇంజినీరింగ్ అధికారులకు ఈ పనులు అప్పగించారు. అదే సమయంలో బడి ప్రాంగణంలో గ్రామ దాతలు ఇచ్చిన రూ.1.10 లక్షల విరాళాలతో విద్యార్థులు ఆడుకునేందుకు వీలుగా క్రీడాసామగ్రితో పాటు సరస్వతి విగ్రహం, సిమెంటుతో తయారుచేసిన రెండు జింక బొమ్మలు ఏర్పాటుచేశారని పి.గన్నవరం ఎంఈవో-1 కోన హెలీనా చెప్పారు. జింక బొమ్మలను బయట కొనుగోలు చేసి తెచ్చి పునాది ఏర్పాటుచేయకుండానే నేలమీద పెట్టడం ప్రస్తుత ప్రమాదానికి కారణమైంది. అధికారులు తగిన పర్యవేక్షణ చేసి జాగ్రత్తలు తీసుకుని ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదు.

## ఆటోను ఢీకొట్టిన ద్విచక్రవాహనం..

### ఒకరు మృతి, ఆరుగురికి తీవ్ర గాయాలు

**తాడికొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** గుంటూరు జిల్లా మండలంలోని నిడుముక్కల గ్రామ శివారులో కోళ్ల ఫారం వద్ద శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఓ మహిళ అక్కడిక్కడే మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు నుంచి మోతదక గ్రామానికి వెళ్తున్న ఆటోను ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం అతివేగంతో వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ఓ మహిళ (53) అక్కడికక్కడే మృతి చెందింది. మరో ఇద్దరు మహిళలకు, ఆటో డ్రైవర్‌తోపాటు.. ద్విచక్రవాహనం మీద ఉన్న యువకుడు, ఇద్దరు విద్యార్థినులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను గుంటూరు, అమరావతి ఆస్పత్రులకు తరలించారు. గుంటూరులో చికిత్స పొందుతున్న ఇద్దరు విద్యార్థినుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## మహిళా కానిస్టేబుల్‌ను కారుతో ఢీకొట్టి..

### గంజాయి గ్యాంగ్ హల్‌చల్



**నిజామాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** నగర శివారులో గంజాయి గ్యాంగ్ హల్‌చల్ చేసింది. శుక్రవారం అర్ధరాత్రి తనిఖీలు చేస్తున్న ఎక్సైజ్ సిబ్బందిని కారుతో ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఎక్సైజ్ మహిళా కానిస్టేబుల్ గాజుల సౌమ్య తీవ్రంగా గాయపడ్డారు. నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతున్నారు. ఆమె కిడ్నీలు దెబ్బతిన్నట్లు వైద్యులు తెలిపారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఘటన అనంతరం పోలీసులు వాహనాన్ని వెంబడించి ఇద్దరు గంజాయి స్మగ్లర్లను అరెస్ట్ చేశారు. 2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితులను నిర్మల్ జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. కానిస్టేబుల్ సౌమ్యను ఆస్పత్రిలో కలెక్టర్ ఇలా త్రిపాఠి పరామర్శించారు.

**కానిస్టేబుళ్ల ధర్నా..**

మరోవైపు నిజామాబాద్ ఆబ్కారీశాఖ ఎస్‌హెచ్‌వో కార్యాలయం ముందు కానిస్టేబుళ్లు ధర్నా చేపట్టారు. గంజాయి ముఠా దాడిలో గాయపడిన సౌమ్యకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## సైనైడ్ కేసులో సైకోకు జీవితశిక్ష

### రెండో నిందితుడికి పదేళ్ల కఠిన కారాగారం

### వెల్లంకి సింహాద్రి, అమీనుల్లా బాబు



**ఏలూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రసాదంలో సైనైడ్ కలిపి పది మందిని హతమార్చిన కేసులో ఇద్దరు నిందితులకు కోర్టు శిక్ష విధించింది. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఈ కేసులో ఏలూరు 8వ అదనపు డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి కోర్టు శుక్రవారం సంచలన తీర్పునిచ్చింది. కేసులో ప్రధాన నిందితుడు ఏలూరుకు చెందిన వెల్లంకి సింహాద్రి (శివ) ఎ2 షేక్ అమీనుల్లా బాబు (విజయవాడ వాంబేకాలనీ)పై నేరం రుజువైంది. వీరిలో సింహాద్రికి జీవితఖైదు, పదేళ్ల కఠిన కారాగారశిక్ష, అమీనుల్లాకు పదేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ జడ్జి తీర్పు వెలువరించారని ఏలూరు జిల్లా పోలీసులు తెలిపారు. ప్రధాన నిందితుడు సింహాద్రి సులువుగా డబ్బులు సంపాదించేందుకు స్థిరాస్తి వ్యాపారంలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని ఆశ పెట్టి, రైస్ పుల్లింగ్‌లో కాయిన్లు ఇప్పిస్తానని అమాయకులను నమ్మించి వారిని రప్పించేవాడు. వచ్చినవారు హిందువులైతే వారికి తిరుపతి ప్రసాదమని, క్రైస్తవులైతే జెరూసలెం ప్రసాదమని చెప్పి.. అందులో సైనైడ్ కలిపి ఇచ్చేవాడు. అది తిన్న కొద్దిసేపటికే వారు చనిపోయేవారు. తర్వాత వారివద్ద ఉన్న సొత్తు, బంగారం దోచుకుని వెళ్లిపోయేవాడు. ఇలా ఎవరికీ అనుమానం రాకుండా చంపేవాడు. అప్పట్లో ఈ హత్యలు సంచలనంగా మారాయి. 20 నెలల్లో మూడు జిల్లాల పరిధిలో పదిమందిని హతమార్చాడు. ఏలూరుకు చెందిన కాటి నాగరాజు బంధువుల ఫిర్యాదు మేరకు నిందితుడు సింహాద్రిపై 2019లో ఏలూరు మూడో పట్టణ పోలీసులు కేసు నమోదుచేశారు. దర్యాప్తులో భాగంగా విజయవాడ వాంబేకాలనీకి చెందిన అమీనుల్లా బాబు సైనైడ్ సరఫరా చేసేవాడని గుర్తించి అతన్ని ఎ2గా చేర్చారు. నిందితులు పాల్పడిన నేరాలపై సాక్ష్యాధారాలతో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఏలూరు ఎస్పీ కేపీఎస్ కిశోర్ ఆధ్వర్యంలో ఏర్పాటైన కోర్టు మానిటరింగ్ సెల్ ఈ కేసులో కోర్టుకు అవసరమైన సాక్ష్యాధారాలను అందజేసి నిందితులకు శిక్షలు పడేలా చేయడంలో విజయవంతంగా పనిచేసింది.

### బాడీలో పేరుకుపోయిన

## ఫ్యాట్, కేలరీలను కరిగించే శొంఠి..



మనం వంటల్లో ఎక్కువగా అల్లం వాడుతుంటాం. దీని వల్ల ఎన్నో లాభాలు ఉంటాయి. అయితే, అల్లంలో తాజా అల్లం, శొంఠి రెండు రకాలు ఉంటాయి. రెండూ కూడా ఆరోగ్యానికి మంచివి. తాజా అల్లాన్ని ఎక్కువగా వంటలకి వాడితే శొంఠిని మాత్రం మనం ఎక్కువగా ఏవైనా పనులు చేసేందుకు వాడతాం. వీటిని వాడడం వల్ల కలిగే లాభాలు ఏంటో ఇప్పుడు చూద్దాం. అల్లం అనేది మన వంటింట్లో ముఖ్యమైన పదార్థం. ఉదయం టీ చేయడం దగ్గర్నుంచీ వంటల వరకూ ఎన్నో రకాలుగా అల్లాన్ని వాడుతాం. దీనిని రుచి కోసమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాల కోసం కూడా వాడొచ్చు. తాజా అల్లాన్నే కాకుండా, ఎండిన అల్లాన్ని కూడా మన ఆరోగ్యప్రయోజనాలకి వాడొచ్చు. దీని గురించి న్యూట్రిషనిస్ట్ లిమా మహాజన్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియోని షేర్ చేశారు. అందులోని వివరాలేంటో చూద్దాం. అసలు, ఈ శొంఠిని వాడడం వల్ల కలిగే లాభాలేంటో చూద్దాం.

శొంఠిని ఎలా, ఎప్పుడు తీసుకోవాలి?

న్యూట్రిషనిస్ట్ ప్రకారం, ఓ కప్పు వేడినీటిలో అరటీస్పూన్ పరిమాణంలో ఎండు అల్లం పొడి కలిపి తాగడం మంచిది. ఎక్కువ పరిమాణంలో తీసుకోవద్దు. అలా తీసుకుంటే వేడిచేస్తుంది. దీనిని ఎప్పుడైనా తీసుకోవచ్చు. అయితే, ఉదయాన్నే తీసుకుంటే మెటబాలిజం పెరిగి మైగ్రేన్స్, వికారం తగ్గుతుంది. భోజనం తర్వాత ఈ నీటిని తాగొచ్చు.

శొంఠితో మెటబాలిజం పెరిగి బరువు తగ్గడం

శొంఠితో తయారైన హెర్బల్ టీ తాగితే దాదాపు 90 నుంచి 110 కేలరీలు ఎక్కువగా బర్న్ అవుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఉదయమే శొంఠిని తీసుకోవడం వల్ల శరీరంలోని కొవ్వు 10 శాతం కరుగుతుంది. కొన్ని వారాల పాటు శొంఠిని రెగ్యులర్?గా తీసుకుంటే కిలో నుంచి కిలోన్నర వరకూ బరువు తగ్గుతారు. కేలరీలు, ఫ్యాట్ కరుగుతుంది.

మైగ్రేన్, వికారం తగ్గడం

ఎండిన అల్లం బరువు తగ్గడానికి మాత్రమే కాకుండా, నొప్పి, వికారం తగ్గడానికి హెల్ప్ అవుతుంది. మైగ్రేన్స్, వికారం తగ్గించడంలో అల్లం హెల్ప్ అవుతుంది. ప్రెగ్నెన్సీలో సర్జరీ తర్వాత వచ్చే వికారాన్ని తగ్గించడంలో శొంఠి బాగా పనిచేస్తుంది.

శొంఠి ఎలా పనిచేస్తుంది?

అల్లం ఎండబెట్టినప్పుడు, దానిలో ఉండే జింజెరాల్స్ అనే మూలకాలు షోగోల్స్?గా మారతాయి.

షోగోల్స్ ఎక్కువగా యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా ఉంటాయి.

ఇవి బాడీలో వేడిని ఉత్పత్తి చేసి కేలరీలను బర్న్ చేస్తాయి.

అంతేకాకుండా బ్రౌన్ ఫ్యాట్ యాక్టివేట్ చేస్తాయి. కొవ్వుని కాల్చడంలో హెల్ప్ చేస్తాయి.

తాజా అల్లం కంటే ఎండిన అల్లాన్ని తీసుకుంటే మంచి బెనిఫిట్స్ అందుతాయి.

# హెల్త్ వాయిస్

## రాత్రి నిద్రకు ముందు గ్రీన్ టీ ఎప్పుడైనా తాగారా?

తెల్లారగానే వేడివేడిగా తేనీటిని తాగకపోతే మనసంతా అదోలా ఉంటుంది. కాస్త కాఫీ లేదా టీ ఏదో వేడిగా గొంతు తడిపితే ఎంతో హాయిగా ఉంటుంది. వీటికి బదులుగా ఉదయం గ్రీన్ టీని తాగారనుకోండి.. ఆ రోజంతా ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉంటారని అంటున్నారు నిపుణులు..

గ్రీన్ టీ తాగడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు తొలగిపోతాయి. అందుకే చాలా మంది తమ ఉదయం 'గ్రీన్ టీ' తో ప్రారంభిస్తారు. గ్రీన్ టీ తాగడం వల్ల ఆరోగ్య సమస్యలు నయమవుతాయి. అయితే చాలా మంది ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం ఎప్పుడుపడితే అప్పుడు వేళాపాళా లేకుండా గ్రీన్ టీ తాగుతుంటారు. ఈ టీలలో గ్రీన్‌టీకి బాగా ప్రాచుర్యం లభిస్తోంది. ఇందులో ఎన్నో ఆరోగ్యదాయిక గుణాలున్నాయి. ఆహారం అరుగుదల బాగుంటుంది. మెదడు చురుకుగా పనిచేస్తుంది. వయసు మళ్లిన వారు కూడా చాలా ఉల్లాసంగా ఉంటారు. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వారు పగటి పూట కంటే రాత్రిపూట ఆహారం తినకుండా ఉండాలనుకుంటే, గ్రీన్ టీ తాగడం



మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. దీనివల్ల అనవసరంగా తినకుండా నిరోధించవచ్చు. అంతేకాకుండా ఎక్కువగా ఆహారం తినాలనే కోరికలను కూడా ఇది నివారిస్తుంది. వేడిగా ఈ పానీయంగా తాగడం వల్ల భోజనం అయిపోయిందని మెదడుకు సంకేతాలు అందుతాయి. దీనివల్ల స్వీట్లు, స్నాక్స్ లేదా ఇతర ఆహారాలు తినాలనే కోరిక క్రమంగా తగ్గుతుంది.

మీరు ఆరోగ్యంగా ఉండాలనుకుంటే, తక్కువ తినాలనుకుంటే రాత్రి భోజనానికి ముందు లేదా తర్వాత గ్రీన్ టీ తాగండి. ఇది బరువు తగ్గడంలో ఖచ్చితంగా సహాయపడుతుంది.

### కబ్జాల చెర నుంచి మా ఇళ్ళ స్థలాలను

# విడిపించండి మహాప్రభో...!

**ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ళ పట్టా భూముల దురాక్రమణ - ఆపై ఇష్టారాజ్యంగా అమ్మకాలు, మారు అమ్మకాలు ఆక్రమణలను తొలిగించి ఇళ్ళ స్థలాలను అప్పగించాలి - జెసికి శంఖవరం వైష్ణవ మాన్యం కాలనీ బాధితుల వినతి**



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శంఖవరం వైష్ణవ మాన్యం కాలనీ సర్వే నెంబరు 8/2లో అసైన్డ్ నివేశన స్థల పట్టాలు పొందిన లబ్ధిదారుల్లో కొందరి స్థలాలను కొందరు దౌర్జన్యకారులు కబ్జా చేసారు. దీంతో అన్యాయమైన బాధితులు స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, మండల రెవెన్యూ అధికారుల వద్ద ఎంతకూ తమకు న్యాయం జరుగక పోవడంతో చివరకు తమకు న్యాయం చేయమని కోరుతూ జిల్లా కలెక్టర్ గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ కు ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. శంఖవరం శ్రీ సీతారామ స్వామి ఆలయ దేవస్థానంనకు చెందిన వైష్ణవమాన్యం సర్వే నెంబరు 8/2 లోని 24.50 ఎకరాల పంట భూమిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ నుంచి రాష్ట్ర రెవెన్యూశాఖ కొనుగోలు చేసింది. దీనిని రిఫరెన్సు నెంబరు 3688 ద్వారా 2.4.1987 న నాటి కాంగ్రెసు ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన సుమారు 680 కుటుంబాలకు (ఇబిసి కాలనీగా) ఇండ్ల స్థలాలను మంజూరు చేసి పట్టాలను పంపిణీ చేసింది. నివేశన స్థల పట్టాలనైతే పంపిణీ చేసిందే తప్ప ఆనాటి ప్రభుత్వం కనీసం రోడ్లు, విద్యుత్తు, మరుగుదొడ్లు తదితర సామాజిక ఉమ్మడి సౌకర్యాలను కల్పించలేదు. కనీస సౌకర్యాలను కల్పించని కారణంగా కొన్ని సంవత్సరాల ఆలస్యంగా కొందరు లబ్దిదారులు స్వంతంగానూ, మరికొందరు ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ సంస్థ ఆర్థిక సహాయంతోనూ 70 శాతం మంది లబ్ధిదారులు ఇళ్ళను నిర్మించు కున్నారు. మిగిలిన 30 శాతం మంది లబ్దిదారులూ కూడా ఇళ్ళను నిర్మించుకునే స్థోమత లేక ఆయా స్దలాలను ఖాళీగానే ఉంచుకున్నారు. ఈ నేపథ్యంలో ఇళ్ళను నిర్మించు కోలేని నిరుపేదల అసహాయతను అడ్డంపెట్టుకుని... మీరు ఇళ్ళు నిర్మించుకోనందున తొలి ఆరు నెలల్లోనే ప్రభుత్వ నిబంధనల ప్రకారం మీ పట్టాలు రద్దయ్యాయని అబద్ధాలు చెప్పి, మభ్యపెట్టి, భయపట్టి ఆపై 2014 లో అప్పటి అధికార పార్టీ నేతల అండదండలతో కొంత మంది కార్యకర్తలు ఆ 30 శాతం మంది లబ్దిదారుల ఇళ్ళ స్థలాలను కబ్జా చేసారు. ఆ తర్వాత మరో ఐదేళ్ల కాలక్రమంలో అదే ఖాళీ భూములను 2019 లోని అధికార పార్టీ చోటా, మోటా నేతలు ఆక్రమించారు. నాటి నుంచి ఆయా స్థలాల్లో అసలు లబ్దిదారులైన పట్టాదారులను గృహాలను నిర్మించుకోకుండా అధికార పార్టీ అండదండలతో కొంత మంది పెత్తందారులు అడ్డుకుంటూ వస్తున్నారు. చివరికి చేసేది లేక అధికార పార్టీ వత్తిళ్ళకు, అక్రమ పోలీసు కేసులకు భయపడి అసైన్డ్ పట్టాదారులు వారి స్దలాల్లో గృహాలను నిర్మాణం చేసుకొలేక పోయారు. ఇదే అదునుగా తీసుకొని నిజమైన లబ్దిదారులను నిండా ముంచేసి వారిని ఆ భూములు నుంచి నిర్భందంగా బయటకు వెళ్లగొట్టారు. అనంతరం ఆక్రమణదారులు ఆ అసైన్డ్ పట్టా ఇళ్ళ స్థలాలను ఇష్టానుసారం అమ్మేసు కున్నారు. వాటిలో అక్రమంగా అనధికారికంగా భవనాలను నిర్మించేసారు. తమకు జరిగిన ఈ అన్యాయం విషయమై విచారించి మాకు న్యాయం చేయాలని కోరుతూ బాధితులు జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ కు మొత్తం 14 మంది లబ్ధిదార బాధితులైన ఆకుల వెంకట రాజారత్నం, మంతిన నాగమణి, రామిశెట్టి సూర్యావతి, కోన సత్యనారాయణమ్మ, కీర్తి కామేశ్వరి, మన్యం చిలకమ్మ, పర్వత అప్పలరాజు, కుప్పులూరి వరలక్ష్మి, బేరా అప్పలరాజు, కోటిలింగం గంగాభవాని, కోటిలింగం వెంకట పద్మావతి, వైదాసు వీరసత్య, రౌతు శివకాంతి, రౌతు దేవి గురువారం ఫిర్యాదు చేశారు. అలాగే పెద్దాపురం ఆర్.డి.ఓ. శ్రీరమణి, శంఖవరం తహశీల్దారు అల్లాడి తాతారావు, శంఖవరం గ్రామ రెవెన్యూ అధికారిణి కాపారపు వీరలక్ష్మికి ఫిర్యాదు చేసారు. తమరు మాకు సహాయం చేయక పోయినా పర్లేదు గాని న్యాయం మాత్రం చేయండని బాధితులు ఆ ఉమ్మడి ఫిర్యాదులో విన్నవించారు.







### బాలికలంటే తల్లిదండ్రులకు

# భారం కాదు బాధ్యత

**పసలపూడిలో ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం**

**ఆడపిల్లంటే బరువు కాదు ఇంటి పరువు, టెన్షన్ కాదు టెన్ సన్స్‌తో సమానం**

**మెయిన్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు కోరుమిల్లి వెంకటరమణ**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** బాలికలు తల్లిదండ్రులకు టెన్సన్ కాదు, టెన్ సన్స్ తో సమానమని వారిని భారం గా కాక భాద్యతగా చూసుకోవాలని, ఆడపిల్ల చదువు అవనికి వెలుగని మానవహారం గా ఏర్పడి విద్యార్థులు నినదిస్తూ బాలికల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ బాలికల దినోత్సవ వేడుకలసందర్భంగా తూర్పుగోదావరి జిల్లా, రాయవరం మండలం, పసలపూడి గ్రామంలో అంగన్వాడీ, మెయిన్ స్కూల్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరుమిల్లి వెంకటరమణ మాట్లాడుతూ జాతీయ బాలిక దినోత్సవం ప్రాముఖ్యతను, బాలల హక్కులు, చట్టాల ప్రాముఖ్యతను వివరించారు. సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న అసమానతల గురించి అవగాహన కల్పించడానికి, ఆడపిల్లల హక్కులు, స్త్రీ విద్య, ఆరోగ్యం, పోషకాహారం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి జాతీయ బాలికల దినోత్సవం జరపడం జరుగుతుందని అంగన్వాడీ కార్యకర్త డి.ఆదిలక్ష్మి వివరించారు. బాలికల చట్టపరమైన హక్కులు, విద్య, వైద్య సంరక్షణ, వివాహం మొదలైన వాటిపై అవగాహన అవసరమని వివరిస్తూ విద్యార్థులతో ప్రధాన కూడలి లో మానవహారం ఏర్పాటు చేసి, బాలికలంటే తల్లిదండ్రులకు టెన్సన్ కాదు, టెన్ సన్స్ వంటి వారని, వారిని భారం గా కాక భాద్యతగా చూసుకోవాలని నినదించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ ఆదిలక్ష్మీ, సత్యవతి, భారతి, ప్రభ విజయ, మెయిన్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కోరుమిల్లి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల హక్కుల పోరాడిన

# కర్పూరీ ఠాగూర్ జయంతి వేడుకలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతదేశంలోని ప్రముఖ సామ్య వాద నాయకుడు, బీహార్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన జననాయకుడు. కర్పూరీ ఠాగూర్ జయంతిని బీజేపీ ఓబీసీ మోర్చా తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక జాగ్రుతీ బ్లడ్ బ్యాంక్ సమీపంలో ఉన్న అటల్ జీ సర్కిల్, వాజపేయి కాంశ్య విగ్రహం వద్ద నిర్వహించడం జరిగింది. ఆ మహానాయకుని జన్మదినం సందర్భంగా రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు రొంగల గోపీ శ్రీనివాస్ సూచనలతో పుష్పాలతో ఘన నివాళులర్పించి స్మరించుటం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యానాపు ఏసు, పాల్గొని మాట్లాడుతూ కర్పూరీ ఠాగూర్ రెండు పర్యాయాలు బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసి అతి నిరాడంబరంగా నిలిచిన గొప్ప నేత అని వారి ఆశయాలను యువత ఆచరణలో నికి తీసుకోవాలని అన్నారు, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాలెపు సత్య సాయి రామ్, పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కర్పూరీ ఠాగూర్ సేవ లను గుర్తించ లేదని నరేంద్ర మోడీ ప్రభుత్వం 2024జనవరిలొ భారతరత్న అవార్డు ప్రదానం చేసి గౌరవించారని అన్నారు. కురగంటి సతీష్, ఎనుమల రంగబాబు, నీరుకొండ వీరన్న చౌదరి, నాయీ బ్రాహ్మణ జిల్లా అధ్యక్షులు సిహెచ్. నాగబాబు, నాయీ బ్రాహ్మణ నగర అధ్యక్షులు కందికొండ అనంత్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శులు ఎన్.వి.బి.ఎన్.ఆచారి, బొట్టా శ్రీ రామక్రిష్ణ, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు, సిధాని వెంకట్ రామలింగేశ్వర రావు, ముంగండి సూర్యనారాయణ మాస్టర్ కడిమి వీర వెంకట మురళీ కృష్ణ, కార్యదర్శులు, టేకి శెంకర్, తొట్టా విజయ భాస్కర్, పోలవరపు రాము, అత్తిలి పోశేశ్వర రావు, దాసరి సుబ్బారావు, గుంటముక్కల శ్రీనివాస్, మువ్వల మహేష్ యాదవ్, కొండపల్లి చిన్నారావు, యానగంటి రత్నరాజు, కొమ్మన ప్రసాదరావు, రేలంగి వెంకట్రావు, చింతపల్లి సతీష్,గుత్తుల ధనలక్ష్మి, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుల, మత పక్షపాతాన్ని వదిలి ఓటు వేయాలి

### ఆర్‌డీవో ఆర్.కృష్ణ నాయక్ - ఆదిత్యలో జాతీయ ఓటర్ల దినోత్సవం




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ, మహిళా డిగ్రీ పీజీ కళాశాల బిజినెస్ స్కూల్ యానిమేషన్ వింగ్ కు చెందిన ఎన్.ఎస్.ఎస్., యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు 100 మంది జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు.ఓటర్ల దినోత్సవం యొక్క ప్రాధాన్యతను శశాంక్ తదితర విద్యార్థులు చక్కగా తెలియజేశారు. అంతేకాకుండా ఓటు హక్కును ఎలా నమోదు చేసుకోవాలో కూడా ఈ సదస్సులో అవగాహన కలిగించారు. వేదికపై అధ్యక్షునిగా ప్రిన్సిపాల్ సిహెచ్ ఫణికుమార్, బిజినెస్ స్కూల్ ప్రిన్సిపాల్ డి రామకృష్ణ,ముఖ్య అతిథిగా ఆర్ డీవో ఆర్ కృష్ణ నాయక్, ఇందిరా గాంధీ అవార్డి,ఎన్.ఎస్.ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ డాక్టర్ జి వి ఎస్ నాగేశ్వరరావు, అందరూ సక్రమంగా ఓటును వినియోగించు కోవాలని చెప్పారు.ఆర్డిఓ ఆర్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ ఒక కొటేషన్ తనను ఈ ఉద్యోగం చేసి ప్రజాసేవ చేయాలనే ఆలోచన కలిగించిందని చెప్పారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు నాలుగు "సి 'ను వదిలి వేయమని చెప్పారని క్యారెక్టర్ లేని వారు క్రిమినల్స్‌ని, కరప్షన్‌ని, కుల మత పక్షపాతాన్ని వదిలి ఓటు వేయాలని చెప్పిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు. 50 శాతం ఓటును వినియోగించుకోవడంలేదని, కొంతమంది ఓటును కూడా నమోదు చేయించుకోవడంలేదని, ఓటు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, సక్రమమైన నాయకుడు ఎంపిక చేసుకోవడానికి ఓటు ఒక ఆయుధమని ఆర్. కృష్ణ నాయక్ చెప్పారు. లెక్చరర్ సోను ప్రసాద్ ఓటరు యొక్క ప్రతిజ్ఞ ను ఆంగ్లంలో విద్యార్థులందరికీ చెప్పి చేయించారు. ప్రిన్సిపాల్ సిహెచ్ ఫణి కుమార్ మాట్లాడుతూ, తమ విద్యార్థులు చెప్పిన విషయాలకు చాలా ఆనందంగా ఉందని, 18 ఏళ్లు ఉన్న ప్రతి ఒక్క పౌరుడు ఓటును వినియోగించుకోవడమే కాకుండా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఆశ్రితపక్షపాతం లేకుండా ఓటు వేయాలని,తమ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఓటర్స్ డే సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనము, క్విజ్, వక్తృత్వం వంటి అనేక పోటీల్లో గెలుపొందిన వారికి జ్ఞాపికలు, పతకాలు, ధ్రువపత్రాలు బహుకరించారు. అనంతరం ఆర్డీవో ఆర్ కృష్ణనాయక్ కు ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్..ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మరియు యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ డాక్టర్ బి హెచ్ వి రమాదేవి పుష్పగుచ్ఛం ఇవ్వగా, ప్రిన్సిపాల్ మరియు డాక్టర్ జీవీఎస్ నాగేశ్వరరావు సోను ప్రసాదులు శాలువా జ్ఞాపకలతో వారిని సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ నాయకులు జి.వినయ్, వై.మనోజ్ పి. శంకర్, యశస్విని, శ్రావణి పల్లవి, సుగుణ, పృథ్వి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పో లుకొండ సాయి, బేటి విమల, ఆఫీస్ సిబ్బందిలో అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి కిరణ్ కుమార్‌లు సహకరించారు. బహుమతి పొందిన, చక్కగా మాట్లాడిన విద్యార్థులను మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కె. ఎన్ రెహమాన్, యానిమేషన్ ప్రిన్సిపాల్ ఎం.చంద్రశేఖర్, మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్ శ్రీరామ్ము అభినందించారు. డాక్టర్ జి.వి.ఎస్. నాగేశ్వర రావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో


# స్వచ్ఛ ఆంధ్రా - స్వర్ణాంధ్ర కార్యక్రమం



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో సిబ్బందితో ఇన్ ఛార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.చలమయ్య అధ్వర్యంలో కార్యాలయ ఆవరణలో ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగినది. రాష్ట అధికారుల ఆదేశానుసారం ఈనెల స్వచ్చాశీద్రా థిమ్ "జీరో -గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర" అని ఇవ్వడం జరిగినదని సిబ్బందికి తెలియజేయడంతో పాటు శితాకాలం తదనంతరం వచ్చే వ్యాధులు నుండి మరియు కీటక జనిత వ్యాధులు రక్షణ పొందుటకు మరియు ఆరోగ్యంగా ఉండుటకు, పరిసరాలు పరిశుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రత, నిల్వ ఉన్న వ్యర్ధ పదార్థాలు తొలగించుట వలన అందరూ ఆరోగ్యంగా వుందురని కాబట్టి జిల్లాలోని ప్రతీ ఆరోగ్య ఉప కేంద్రములలో పారిశుధ్యం మరియు ఫ్రైడే డ్రై డే కార్యక్రమం ప్రతీ శుక్రవారం క్రమం తప్పకుండా అమలు చేయుట వలన సత్ఫలితాలు ఇస్తున్నాయని ఇన్ ఛార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.చలమయ్య తెలియజేసినారు. అదేవిధంగా సిబ్బంది వారు పనిచేసే పరిసరాలు, ఫైల్స్ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగ ఉంచుకోవాలని ఆదేశించారు. ప్రజలకు వ్యక్తిగత సమాజ పరిశుభ్రతపై అవగాహన కల్పించుట, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి మారుతున్నా కాలానుగుణంగా ప్రజలకు త్వరగా చేరేవిధంగా ఆడియో మెసేజ్, లోకల్ కేబుల్ నెట్ వర్క్స్, కరపత్రాలు, వాట్స్ యాప్ ద్వారా అవగాహన కల్పించవచ్చునని తెలియజేసారు. అధికారులు సిబ్బందితో కలసి ఆఫీస్ ప్రాంగణం ను పరిశుభ్ర పరచినారు. తదనంతరం కార్యాలయ సిబ్బందితో కలిసి మనవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఇమ్మునైజెషన్ ఆఫీసర్ డాక్టర్ కె.వి.సుబ్బరాజు, డి.ఎం.ఒ ఐ/సి డాక్టర్ ఐ.ప్రభాకర్, ఫైలేరియా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.రవి, డి.పి.హెచ్.ఎన్.ఒటి. నీలవేణి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారని తెలియజేశారు.

# జనావాసాల్లోకి అరుదైన అతిథి..

### ఎప్పుడో బ్రిటీష్ పాలనలో కనిపించకుండా పోయి..



150 ఏళ్ల తరువాత నల్లమల అడవుల్లోకి తిరిగి వచ్చిన అరుదైన అడవి దున్న.. ఇప్పుడు గ్రామాల అంచులకు చేరింది. తర్లుపాడు మండలం బోడిచెర్లలో అడవి నుంచి దారితప్పి వచ్చిన బలిష్టమైన అడవి దున్న కలకలం రేపింది. జీవ వైవిధ్యానికి శుభ సంకేతమా? లేక గ్రామాలకు కొత్త సవాలా?. మార్కాపురం జిల్లా తర్లుపాడు మండలంలో అడవి దున్న ప్రత్యక్షమైంది. బోడిచెర్ల గ్రామంలో అడవి నుంచి దారితప్పి వచ్చిన ఓ బలిష్టమైన అడవి దున్న కలకలం రేపింది. బలమైన శరీరం, చురుకైన కదలికలతో గ్రామంలో సంచరించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. బాగా బలిష్టంగా ఉండి కాళ్లు తెల్లగా ఉండడంతో వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు గ్రామస్థులు. గ్రామస్థులు భయపడి కేకలు వేస్తుండటంతో సమీపంలోని పొలాల్లోకి పారిపోయింది అడవి దున్న. సమాచారం అందుకున్న ఫారెస్ట్ రేంజ? అధికారి సిబ్బందితో గ్రామానికి చేరుకొని ప్రజలతో మాట్లాడారు. అడవి దున్నకు హాని కలిగించే పనులు చేయరాదన్నారు కౌన్సిలింగ్ ఇచ్చారు. జంతువు నుంచి ఎలాంటి ప్రమాదం లేకుండా చర్యలు తీసుకుంటామని గ్రామస్థులకు హామీ ఇచ్చారౌ

**ఏమిటీ అడవిదున్న ప్రత్యేకత..**

జీవ వైవిధ్యానికి పేరెన్నికగన్న నల్లమల అటవీ ప్రాంతంలో 150 ఏళ్ల క్రితం అదృశ్యమైపోయాయి అడవిదున్నలౌ తిరిగి ఏడాది కాలంగా నల్లమల అడవిలో అక్కడక్కడ కనిపిస్తున్నాయి. బలిష్టమైన శరీరం, కాళ్ల దగ్గర ప్రత్యేకంగా బూట్లు వేసుకున్నట్టు తెల్లటి చర్మంతో ఉండే ఈ అడవిదున్నలను మహిషం అని కూడా అంటారు. ఎప్పుడో 1870లో బ్రిటీషర్ల పరిపాలనలో నల్లమల అడవుల నుంచి కనిపించకుండా పోయిన ఈ అడవిదున్నలు ఏడాది క్రితం నంద్యాల జిల్లాలోని నల్లమల అటవీ ప్రాంతంలో ఇటీవల కాలంలో తొలిసారి కనిపించాయి. ఈ అడవిదున్నలు కర్ణాటక రాష్ట్రంలోని అటవీప్రాంతం నుంచి కృష్ణా నదిని దాటుకుంటూ నల్లమల అడవిలోకి ప్రవేశించి ఉంటాయని భావిస్తున్నారు. ఇండియన్ బైసన్‌గా, మహిషంగా ఈ అడవి దున్నలను పిలుస్తారు. నల్లమలలో ఒకప్పుడు విరివిగా కనిపించే ఈ అడవిదున్నలు కాలనుగుణంగా అంతరించిపోయాయౌ నల్లమలలో నెలకొన్న కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణంగా ఇవి ఇక్కడి నుంచి కర్నాటక రాష్ట్రంలోని పశ్చిమ కనుమలకు వలస వెళ్లి ఉంటాయని ఓ అంచనౌ తిరిగి 150 ఏళ్ల తరువాత తిరిగి ఇవి పశ్చిమ కనుమల నుంచి తిరిగి నల్లమలకు వచ్చి ఉంటాయని భావిస్తున్నారౌ నల్లమలలో వీటి సంచారం కారణంగా జీవవైవిధ్యం వెల్లివిరుస్తుందని అటవీశాఖ అధికారులు చెబుతున్నారౌ ఇలాంటి అరుదైన అడవి జంతువులు గ్రామాల్లోకి వస్తే వాటికి హాని కలిగించేలా ప్రవర్తించవద్దని అటవీ సిబ్బంది సూచిస్తున్నారు.



### కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా

# విశ్వం వాయిస్ క్యాలెండర్ మెగా ఆవిష్కరణ

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మీడియా ప్రాధాన్యతను చాటిచెప్పేలా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్, రాజోలు నియోజకవర్గ శాసనసభ్యులు దేవ వరప్రసాద్ చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించి, మీడియా కృషిని కొనియాడారు. అమలాపురం లో అధికారికంగా నిర్వహించిన ఈ కార్యక్రమం మీడియా ప్రతినిధులు, అధికారుల సందడితో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజలకు ఉపయోగపడే సమాచారం, సామాజిక చైతన్యాన్ని పెంపొందించే అంశాలతో రూపొందించిన ఈ క్యాలెండర్ అందరి



దృష్టిని ఆకర్షించింది. ఈ కార్యక్రమానికి రూపకర్తలుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వెంకటేష్, అమలాపురం రూరల్ రిపోర్టర్ శ్రీనివాస్ వ్యవహరించి, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ మాట్లాడుతూ మీడియా అనేది ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య కీలకమైన వారధి. ఇటువంటి క్యాలెండర్లు ప్రజల్లో అవగాహనను పెంచుతూ, సామాజిక బాధ్యతను గుర్తుచేస్తాయి అని పేర్కొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మాట్లాడుతూ సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తి జర్నలిస్టుల చేతుల్లోనే ఉంది. వారి అంకితభావం ప్రశంసనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రముఖ జర్నలిస్టులు, స్థానిక నాయకులు పాల్గొని క్యాలెండర్ రూపకల్పన చేసిన మీడియా ప్రతినిధులను ఘనంగా అభినందించారు. ఈ మెగా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మీడియా వెలుగుల్లో ప్రత్యేక గుర్తింపు పొందుతూ విజయవంతంగా ముగిసింది.

### అక్రిడిటేషన్ కమిటీ మెంబర్‌గా

# 'విశ్వం వాయిస్' రిపోర్టర్ గణపతి ఎంపిక



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రాపురం నియోజకవర్గానికి చెందిన లివిశ్వం వాయిస్‌లి దినపత్రిక రిపోర్టర్ ఎం.ఎస్.ఎస్.వి.వి.ఎస్.ఆర్.కె. గణపతి ప్రసాద్ జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ మెంబర్‌గా ఎంపికయ్యారు. ఆయన ఎంపిక పట్ల జర్నలిజం వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. నిబద్ధతతో కూడిన వార్తా సేకరణ, ప్రజా సమస్యల పట్ల స్పందించే తీరు ఆయనకు ఈ గౌరవాన్ని తెచ్చిపెట్టాయని పలువురు కొనియాడారు.

**విశ్వం వాయిస్ యాజమాన్యం అభినందనలు:** గణపతి ప్రసాద్ ఎంపికపై విశ్వం వాయిస్ ఎడిటర్ & చైర్మన్ ఖండవిల్లి సునీల్ కుమార్ స్పందిస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు. "సామాన్యుల సమస్యలను నిస్వార్థంగా వెలుగులోకి తీసుకువస్తూ, విలువలతో కూడిన జర్నలిజం చేస్తున్న గణపతి ప్రసాద్‌కు ఈ బాధ్యత రావడం సంతోషకరం. అక్రిడిటేషన్ కమిటీ మెంబర్‌గా ఆయన మీడియా రంగానికి, జర్నలిస్టుల అభివృద్ధికి మరింత సేవ చేయగలరని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు. హర్షం వ్యక్తం చేస్తున్న మీడియా వర్గాలు: కేవలం ముమ్మిడివరం మాత్రమే కాకుండా, జిల్లా వ్యాప్తంగా ఉన్న విశ్వం వాయిస్ తోటి పాత్రికేయులు, వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఎప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారానికి కృషి చేసే వ్యక్తికి సరైన గుర్తింపు లభించిందని వారు అభిప్రాయపడ్డారు.

**బాధ్యతాయుతంగా పనిచేస్తా: గణపతి ప్రసాద్:** తన ఎంపికపై గణపతి ప్రసాద్ హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన కమిటీ సభ్యులకు, విశ్వం వాయిస్ ఎడిటర్ ఖండవిల్లి సునీల్ కుమార్ గారికి ధన్యవాదాలు. జర్నలిజం విలువలను కాపాడుతూ, మీడియా హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటాను. జర్నలిస్టుల సంక్షేమానికి నా వంతు కృషి చేస్తాను. రామచంద్రాపురం నియోజకవర్గం నుంచి ఒక ప్రతినిధికి ఈ అవకాశం రావడం స్థానిక మీడియా వర్గాలకు గర్వకారణమని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేద్దాం..

### స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని, స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమ లక్ష్యానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. రామచంద్రపురం పట్టణంలోని శ్రీ రాజీవ్ గాంధీ పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ స్వచ్ఛత అనేది ఒక్కరోజు కార్యక్రమం కాదనొ అది ప్రతి పౌరుడి నిత్య





బాధ్యత అని పేర్కొన్నారు. పాఠశాల స్థాయిలోనే పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తే, భవిష్యత్?లో ఆరోగ్యకరమైన సమాజం రూపుదిద్దుకుంటుందని అన్నారు. స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు స్వచ్ఛ ఆంధ్రే పునాది అని స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి మాట్లాడుతూ పాఠశాలలు పరిశుభ్రంగా ఉంటే విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆరోగ్య చైతన్యం పెరుగుతుందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛత కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేస్తామని తెలిపారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లు పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛత - ఆరోగ్యం - అభివృద్ధి పరస్పరంగా అనుసంధానమై ఉన్నాయని, ప్రజలంతా భాగస్వాములైతేనే స్వచ్ఛ ఆంధ్ర సాకారం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కేపిపి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు చందమామ వాసు, ఏఎంసీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, గరికపాటి సూర్యనారాయణ, కోమరిన వీరరాజు, కంచుమర్తి బాబురావు, అల్లం శ్రీనివాస్, జాస్తి విజయ లక్ష్మి, బళ్ల లక్ష్మి, దొమ్మలపాటి విజయలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### రైలు ప్రమాదంలో రెండు కాళ్లు పోగొట్టుకున్న వ్యక్తికి

# రూ.20 వేలు సాయం చేసిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల జరిగిన రైలు ప్రమాదంలో తన రెండు కాళ్లు కోల్పోయి దీనస్థితిలో ఉన్న ఒక వ్యక్తికి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామచంద్రపురం పట్టణం గుబ్బలవారి వీధికు చెందిన రేవల్లి



వెంకటేశ్వర్లు ఆక్వా గార్డ్ టెక్నీషియన్ పనిచేస్తుండేవారు. ఇటీవల రాజమండ్రిలో జరిగిన రైలు ప్రమాదంలో తన రెండు కాళ్లు పోగొట్టుకున్నారు. భార్య, ఇద్దరు ఆడపిల్లలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వెంకటేశ్వర్లు కు కృత్రిమ కాళ్లు ఏర్పాటు చేసు కునేందుకు గాను ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు. కష్టకాలంలో ఉన్న తన పట్ల మానవత్వం చూపించి రూ.20 వేలు సహాయం అందించటం పట్ల బాధితుడు రేవల్లి వెంకటేశ్వర్లు మంత్రి వాసంశెట్టి సుభాష్, వాసంశెట్టి సత్యంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాజులూరు మండల టిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి (డాక్టర్ బాబు), కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమ తిరుమల వాడపల్లికి పోటెత్తిన భక్తజనం

### స్వామి వారిని దర్శించుకున్న సినీ నటుడు మహేష్



**ఆత్రేయపుం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి శనివారం భక్తజనం పోటెత్తారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఏడు శనివారాల వాడపల్లి వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడి విశ్వవ్యాప్తం కావడంతో ఏడు వారాల మొక్కు తీర్చుకునే వారి సంఖ్య ప్రతి వారం పెరుగుతూ వస్తోంది. అదేవిధంగా ఈ వారం వేకువజామునుంచే వేలాదిమంది భక్తులు మాడవీధుల్లో ఏడు ప్రదక్షిణలు చేసి స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. సుప్రభాత సేవ, తొలి హారతి అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. క్యూలైన్ల ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమిషనర్నల్లం సూర్య చక్రధరరావుల ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.వేలాదిమంది భక్తులు దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం స్వీకరించారు.

**స్వామి వారిని దర్శించుకున్న సినీ నటుడు మహేష్ :** సినీ నటుడు, రంగస్థలం ఫేం మహేష్ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. తన కుమారుడికి తులాభారం వేసి మొక్కు తీర్చుకున్నారు. తనకు కుమారుడు పుట్టాలని తల్లి ఏడు శనివారాల మొక్కుకుందని, కుమారుడు జన్మించడంతో తులాభారం వేసి మొక్కు తీర్చుకున్నానని తెలిపారు.



### మంచినీటి చెరువుల్లో అదుపుతప్పి

# మోటారు సైకిలిస్టు మృతి



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మాచవరం పంచాయతీ పరిధిలోని పోతాయలంక, కామయ్యకోడు మంచినీటి చెరువులో అదుపు తప్పి మోటార్ సైకిల్ తో సహా పడి నందెపు ఏసుబాబు (40) మృతి. శనివారం ఉదయం టీవీఎస్ ఎక్సెల్ మోటార్ వాహనంపై వెళుతూ ప్రమాదవశాత్తు పడ్డట్టు స్థానికులు చెబుతున్నారు. ఏసుబాబు మృతి చెందడంతో కుటుంబంలో, పోతాయిలంకలో విషాధం నెలకొంది. ఇప్పటికే చెరువులో పడి గతంలో ఇద్దరు మృతి చెందారని అధికారుల నిర్లక్ష్యుశీ కారణంగా చెరువు చుట్టూ సరైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయకపోవడంతో ఇటువంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### అంతర్వేది జాతరకు

# ఏపీఎస్‌ఆర్టీసీ భారీ రవాణా ఏర్పాట్లు

### 125 ప్రత్యేక బస్సులు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి జాతరను పురస్కరించుకుని ఏపీఎస్ ఆర్టీసీ భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక రవాణా ఏర్పాట్లు చేసింది. జనవరి 28, 29, ఫిబ్రవరి 2వ తేదీ వరకు కోనసీమ జిల్లా పరిధిలోని అమలాపురం, రాజోలు, రావులపాలెం డిపోల నుంచి 75 ప్రత్యేక బస్సులు, అలాగే పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం, నర్సాపురం డిపోల నుంచి అదనంగా 50 ప్రత్యేక బస్సులు మొత్తం 125 ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నట్లు జిల్లా ప్రజారవాణా అధికారి ఎం. శ్రీనివాస రావు తెలిపారు. అమలాపురం డిపో నుంచి అమలాపురం-అంతర్వేది, పల్లం-అంతర్వేది మార్గాల్లో, రాజోలు డిపో నుంచి రాజోలు, అప్పనపల్లి, సఖినేటిపల్లి మార్గాల ద్వారా, రావులపాలెం డిపో నుంచి రావులపాలెం-అంతర్వేది రూట్లలో ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అమలాపురం నుంచి అంతర్వేదికి ప్రతి 15 నిమిషాలకు ఒక ప్రత్యేక బస్సు నడుస్తుందని స్పష్టం చేశారు. అదేవిధంగా ఫిబ్రవరి 2న జరిగే చక్రస్నానం సందర్భంగా కూడా ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు పేర్కొన్నారు. ఈ జాతర ప్రత్యేక సర్వీసుల్లో పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు స్త్రీశక్తి పథకం వర్తిస్తుందని తెలిపారు. ఇక 27-01-2026 నుంచి 02-02-2026 వరకు పశ్చిమ గోదావరి జిల్లా నుంచి వచ్చే 50 ప్రత్యేక బస్సులకు చించినాడ వంతెన మీదుగా వెళ్లేందుకు జిల్లా కలెక్టర్ అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు. మరిన్ని వివరాలకు అమలాపురం డిపో ఎంక్వైరీ నంబర్: 9959225550ను సంప్రదించాలని కోరారు.

# సమాజసేవలో అక్షయ సేవ సంస్థ



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** రావులపాలెం గ్రామానికి చెందిన కంచర్ల సత్యనారాయణకి హార్ట్ స్ట్రోక్ రావడం వల్ల హార్ట్ సర్జరీ చేయించుకున్నారు ఐదు నెలల తర్వాత ఆపరేషన్ దగ్గర ఇన్ఫెక్షన్ వచ్చి మళ్లీ సర్జరీ చేయించుకున్నారు. ఆరు నెలలు బెడ్ రెస్ట్ తీసుకుంటూ మందులు వాడాలని డాక్టర్లు చెప్పారు. ఈయనకి పిల్లలు లేరు సత్యనారాయణ కి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం కారణంగా అక్షయ సేవా సంస్థను సహాయం కోరగా సంస్థ నుంచి 10000 రూపాయలు అక్షయ సేవా సంస్థ సభ్యులు చేతుల మీదుగా సత్యనారాయణ కి ఇవ్వడం జరిగింది దీనికి సహకరించిన సభ్యులందరికీ ధన్యవాదములు సంస్థ తరుపున తెలియజేసారు.

### డా బిఆర్ అంబేడ్కర్ గురుకులాల్లో

# 5వ తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్..



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలోని డా.బీఆర్ అంబేడ్కర్ గురుకులాలు, డా.బీఆర్ అంబేడ్కర్ ఐఐటీ-మెడికల్ అకాడమీల్లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. 5వ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సులు, 6 నుంచి 10వ తరగతి.. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలోని డా.బీఆర్ అంబేడ్కర్ గురుకులాలు, డా.బీఆర్ అంబేడ్కర్ ఐఐటీ-మెడికల్ అకాడమీల్లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. 5వ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సులు, 6 నుంచి 10వ తరగతి బ్యాక్‌లాగ్ ఖాళీల్లో ప్రవేశాలకు బ్రాగ్ సెట్ 2026 రాత పరీక్ష నిర్వహించనుంది. అర్హులైన బాలబాలికలు ఆన్‌లైన్ విధానంలో ఫిబ్రవరి 19, 2026వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్షలో వచ్చిన ర్యాంకు ఆధారంగా విద్యార్థులకు సీట్లు కేటాయిస్తారు. సీట్లు పొందిన విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు వసతి, క్రీడలు, వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ అందిస్తారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2025-26 విద్యాసంవత్సరంలో నాలుగో తరగతి చదువుతూ ఉండాలి. ఇతర తరగతులకు 6వ, 7వ, 8వ, 9వ, 10వ తరగతి చదువుతూ ఉండాలి. ఐదో తరగతికి విద్యార్థి వయస్సు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఆగస్ట్ 31, 2026 నాటికి 13 ఏళ్లు, ఇంటర్‌కు 19 ఏళ్లకు మించకుండా ఉండాలి. జనరల అభ్యర్థులకు 5వ తరగతికి 11 ఏళ్లు, ఇంటర్‌కు 17 ఏళ్లలోపు వయసు ఉండాలి. విద్యార్థి తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.2,50,000 మించకూడదు. ఈ అర్హతలు ఉన్న వారు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. మొత్తం సీట్లలో రిజర్వేషన్ వర్గాలకు అంటు ఎస్సీ విద్యార్థులకు 75% సీట్లు కేటాయిస్తారు. దరఖాస్తు ఫీజు కింద రూ.100 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది.

ముఖ్యమైన తేదీలు ఇవే..

5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు ప్రారంభం: జనవరి 20, 2026.

6వ తరగతి ప్రవేశాలకు బ్యాక్‌లాగ్ దరఖాస్తులు ప్రారంభ తేదీ: జనవరి 22, 2026.

ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తులు ప్రారంభ తేదీ: జనవరి 21, 2026.

దరఖాస్తులకు చివరి తేదీ: ఫిబ్రవరి 19, 2026.

ఐదో తరగతి ప్రవేశ పరీక్ష తేదీ: మార్చి 1, 2026.

ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష తేదీ: మార్చి 1, 2026.

ఐఐటీ మెడికల్ కోచింగ్ సెంటర్ల ప్రవేశ పరీక్ష తేదీ: మార్చి 1, 2026.

6 నుంచి 10వ తరగతుల ప్రవేశ పరీక్ష తేదీ: మార్చి 2, 2026.

అన్ని తరగతుల ఫలితాలు విడుదల: మార్చి 25, 2026.

# ఎల్ఐసి ఏజెంట్ల వృత్తి రక్షణపై అమలాపురంలో సమావేశం

### గ్రూప్ ఇన్సూరెన్స్ వయో పరిమితి 80 ఏళ్లకు పెంచాలని డిమాండ్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** జీవిత భీమా సంస్థ (ఎల్ ఐ సి) వృత్తి రక్షణలో భాగంగా అమలాపురం బ్రాంచి ఆవరణలో అమలాపురం ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యూనియన్ అధ్యక్షులు సుందరనీడి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డివిజనల్ అధ్యక్షులు రావుల మాధవరావు మాట్లాడుతూ, ఎల్ ఐ సి ఏజెంట్లకు వర్తించే గ్రూప్ ఇన్సూరెన్స్ వయో పరిమితిని ప్రస్తుతం ఉన్న 69 ఏళ్ల నుంచి 80 ఏళ్లకు పెంచాలని యూనియన్ తరపున డిమాండ్ చేశారు. అమలాపురం బ్రాంచ్ మేనేజర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో నూతన వ్యాపారాన్ని మరింత బలంగా చేసి, ఏజెంట్లు క్లబ్ మెంబర్స్‌గా, ఉన్నత క్లబ్ మెంబర్?గా ఎదగాలని ఆకాంక్షించారు. ఏ. పి.పి. డే యొక్క విశిష్టతను పోలిశెట్టి బ్రహ్మయ్య వివరించారు. ఈ సందర్భంగా ఎమ్‌డిఆర్‌టి, గెలాక్సీ క్లబ్ సభ్యుడు బోదూరి ప్రతాప్‌తో పాటు, అత్యధిక పాలసీలు చేసిన సీనియర్ ఏజెంట్లను సన్మానించారు. అనంతరం లక్కీ డిప్ ద్వారా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిండి రెడ్డమ్మ, కానూరి అరవింద్, సెక్రెటరీ శ్యాంబాబు, ట్రెజరర్ కొల్లు జ్ఞానేశ్వరరావు, కొల్లూరి ఉదయ భాస్కర్, విత్తనాల రామరావు, రాజేంద్ర, కే. భాస్కరరావు, పి. అర్జున్, ఉండ్రు సత్యనారాయణ, నూకవరపు త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో

# స్వచ్ఛఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం




**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లా పోలీస్ గ్రౌండ్స్ నందు స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ (ఏ.ఆర్) ఎస్.శ్రీనివాస్ రావు, ఏ.ఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్, ఎస్.బి. డీఎస్పీ కె.వి.వి. సత్యనారాయణ గారితో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ మాట్లాడుతూ "స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర" కార్యక్రమం ద్వారా మన చుట్టూ పరిశుభ్రమైన పరిసరాలు, హరిత వాతావరణం ఏర్పడితేనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, ఈ రోజు మనం నాటిన ప్రతి మొక్క రేపటి తరాలకు ప్రాణవాయువుగా మారుతుందని, పోలీస్ శాఖ ప్రజల భద్రతతో పాటు పర్యావరణ పరిరక్షణలోనూ ముందుండాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ, మొక్కలు నాటి, వాటిని సంరక్షించాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు." అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణహిత జీవనశైలిని అలవర్చుకుంటూ హరిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రతి పౌరుడు తనవంతు బాధ్యతగా సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది కూడా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.

# కాకినాడకు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ రాక



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ నెల 30వ తేదీన కాకినాడలోని జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం(జేఎన్టీయూ)లో రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులతో నేరుగా ఇంట్రాక్ట్ అయ్యే 'హలో లోకేష్' కార్యక్రమం ఖరారైంది. ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లపై మంత్రి నారా లోకేష్ ప్రోగ్రాం కో-ఆర్డినేషన్ బృంద సభ్యులతో కలిసి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సిఎస్ఆర్ ప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమం నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, విద్యార్థుల భాగస్వామ్యం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్తిబాబు, మాజీ ఎమ్మెల్యే అనంత లక్ష్మి, మేకా లక్ష్మణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో 'నేషనల్ మెగా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్'

## ఏర్పాటుకు కేంద్రం సమ్మతి : ఎంపీ తంగెళ్ల వెల్లడి



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లా కేంద్రం కాకినాడలో కేంద్ర టెక్స్ టైల్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 'నేషనల్ మెగా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్'ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సమ్మతించినట్లు కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో చేనేతరంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు, చేనేత ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు కాకినాడలో మెగా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ గత నెలలో కేంద్ర టెక్స్ టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాయగా సానుకూలంగా స్పందించి సంబంధిత జిల్లా శాఖ అధికారుల నుండి ప్రతిపాదనలు పంపిస్తే 'నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం'ద్వారా త్వరలోనే కాకినాడలో మెగా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడించారు. హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు ద్వారా దేశవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన ఉప్పాడ చేనేత రంగానికి జాతీయస్థాయిలో గుర్తింపు వస్తుందని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# జిజిహెచ్ సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలు పరిష్కరించాలి

## కార్తికేయ సెక్యూరిటీ సర్వీస్ యాజమాన్యం కార్మికులతో చర్చలు చేయాలి



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో సెక్యూరిటీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఆసుపత్రి ఆవరణలో తల్లి పిల్ల విగ్రహం వద్ద నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలకా వెంకటరమణ మాట్లాడుతూ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ కాంట్రాక్ట్ కార్మికులకు కాంట్రాక్టు సంస్థగా కార్తికేయ సెక్యూరిటీ సర్వీస్ వారు బాధ్యత వహిస్తున్నారని వీరు గత సంవత్సరం జూన్ నెలలో కాంట్రాక్టు పొంది ఉన్నారని నాటి నుంచి కార్మికులకు పెరిగిన ధరలు కనుగొనంగా జీతాలు పెంచుతామని చెప్పి పెంచకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. సెక్యూరిటీ కార్మికుల జీవో ప్రకారం 18600 రూపాయలు ఇవ్వవలసి ఉండగా కేవలం 12100 జీతం ఇస్తున్నారని ఇది చాలా దారుణం అన్నారు. గతం వరకు ఇచ్చిన క్యాజువల్ లీవులు కూడా ఈ కాంట్రాక్టర్ వారు బాధ్యత తీసుకున్న నాటి నుంచి కార్మికులకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రతి నెల ఏడవ తేదీలోపు జీతాలు చెల్లించాలని చట్టం చెబుతున్నా గాని కార్మికులకు 20, 25 తేదీల్లో జీతాలు చెల్లిస్తున్నారని దీనివల్ల కార్మికులు చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి తో పాటు రంగరాయ మెడికల్ కాలేజీ లో కూడా పనిచేసే సెక్యూరిటీ కార్మికులకు వేతనాలు చెల్లించడంలో కూడా ఆలస్యం చేస్తున్నారని కొంతమందికి బకాయిలు కూడా తెలియజేశారు. కాంట్రాక్ట్ సంస్థ వారు వచ్చి కార్మికులతో చర్చలు చేసి సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు సిఐటియు నాయకులు ఫోన్ చేసి మాట్లాడినా వస్తామని చెప్తున్నారు గానీ వచ్చి సమస్య పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. సెక్యూరిటీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యంతో పాటుగా ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అధికారులు కూడా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. లేనిపక్షంలో దశల వారి ఆందోళన చేస్తూ ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేయడానికి, సెక్యూరిటీ గార్డుల పోరాటానికి సిఐటియు అనుబంధ సంఘాలు అన్నిటిని మద్దతుగా నిలపడానికి సిద్ధపడుతున్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కాకినాడ నగర కోకన్వీనర్ పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ, సెక్యూరిటీ గాడ్స్ యూనియన్ నాయకులు ధర్మ, భాగ్యలక్ష్మి, సోమరాజు, భాస్కరరావు, ఆదినారాయణ, ఎస్ దుర్గమ్మ, చిలకమ్మా, కుమారి, ఏ శ్రీను, అనిత, బాలరాజు, డి కామేశ్వరరావు, లోకేష్ బాబు, దీపక్, సిహెచ్ సత్యవేణి, దేవి, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# కోరమాండల్ సేవలు అభినందనీయం



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరమాండల్ ఫ్యాక్టరీ యాజమాన్యం చేస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా ఎస్పీ గరికపాటి బిందు మాధవ్ పేర్కొన్నారు. కాకినాడ రూరల్ మండల పరిధిలో గల కోరమాండల్ ఫ్యాక్టరీ యాజమాన్యం సిఎస్ఆర్(కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధుల నుంచి కాకినాడ జిల్లా పోలీసు శాఖకు రూ 10.50లక్షల విలువ గల మహీంద్రా బొలెరో వాహనాన్ని అందజేశారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి సంస్థ ప్రతినిధులతో కలిసి ఎస్పీ జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పోలీస్ శాఖ సేవలు మరింత విస్తృతంగా బలోపేతం చేసేందుకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సిఎస?ర్ నిధులతో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఏఆర్) ఎస్.శ్రీనివాసరావు, ఎస్బీ డీఎస్పీ కెవివి.సత్యనారాయణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సర్పవరం ఇన్స్పెక్టర్ బి.పెద్దిరాజు, కోరమాండల్ ఫ్యాక్టరీ కాకినాడ యూనిట్ హెడ్ కె.జగన్నాథన్, సీనియర్ జీఎం(హెచ్ఆర్) పురుషోత్తం పద్మనాభం, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ జివి సాయి కృష్ణ, సీనియర్ మేనేజర్ (సిఎస్ఆర్)వంశీ కృష్ణ, పిఆర్వి రవికుమార్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# మూడున్నర ఏళ్ళుగా సాయిప్రియ సేవా సమితి అన్నదానం

## 182 వారాలుగా నిరాటంక అన్నదానం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సాయిప్రియ సేవా సమితి ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం కేంద్రం పిఠాపురం పశువుల సంతలో అన్నదాతలైన రైతులకుగా నిరవధికంగా వారానికి ఒక రోజు చొప్పున శనివారం మధ్యాహ్నం పూట ఆంధ్రా అన్నపూర్ణ డొక్కా సీతమ్మ గుర్తుగా డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం పేరుతో నిర్వహిస్తున్న అన్నదానం ఈ శనివారంతో 182 వ వారానికి చేరుకుంది. అన్ని దానాల కన్న అన్నదానం మిన్న అన్న లోకోక్తి అనుసారం దేశానికి వెన్నెముకైన అన్నదాతకు పెట్టెడు అన్నం పెట్టి వారిని ఆదుకుంటే అదే మహా భాగ్యమని భావించిన కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్ తలంచారు. గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామానికి చెందిన శ్రీనివాస్ స్థానికంగా 2010 లో సాయిప్రియ సేవా సమితిని స్థాపించి, దానికి వ్యవస్థాపక అధ్యక్షులుగా కొనసాగుతూ శంఖవరం మండలం కత్తిపూడి కేంద్రంగా సాయిప్రియ సేవా సమితి ద్వారా వివిధ ప్రజాభివృద్ధి, సంక్షేమ, అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలను 16 ఏళ్ళుగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రం పేరుతో వరుసగా మూడున్నర ఏళ్ళుగా పిఠాపురం పట్టణంలో పశువుల సంత కేంద్రంగా రైతులు, పశువుల బేరగాళ్ళు, మధ్యవర్తులు, స్థానిక వివిధ ఆస్పత్రులకు వచ్చే దూర ప్రాంతాల రోగులకూ ప్రతీ శనివారం మధ్యాహ్నం అన్నదానాన్ని నిర్వహిస్తూ ఉన్నారు. ఈ అన్నదానం ఈ శనివారంతో 182 వ వారానికి చేరుకుంది. దీనిని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో నిర్వహిస్తున్నారు. నేటి మధ్యాహ్నం రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రులకు వచ్చిన ఔట్ పేషెంట్లకు కలిపి 670 మందికి అన్నదానం చేశారు. ఆహార పదార్థాలు వడ్డనలో స్వచ్ఛందంగా సేవలను అందించిన కోలా నాని, సఖినాల లచ్చబాబు, జ్యోతుల నాని, విప్పర్తి శ్రీనులను సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు అభినందించారు. తమ ఈ సేవలను పిఠాపురం పశువుల సంతకు వచ్చే రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియా సేవా సమితి ప్రధాన కార్యాలయం ఓ ప్రకటనలో కోరింది.

# ఫిబ్రవరి 12న జరిగే అఖిల భారత సమ్మెను జయప్రదం చేయండి

## 138 జీవో ప్రకారంగా జీతాలు మంజూరుకై ఐక్యంగా సమ్మె చేద్దాం



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ & సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం, రంగరాయ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అనుబంధ సంఘ ఆధ్వర్యంలో సెక్యూరిటీ,శానిటేషన్ కాంట్రాక్టర్లకు కాంట్రాక్టర్లకు ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పనులు నిలుపుదల చేస్తామని సమ్మె నోటీస్లు అందజేయడం జరిగింది. దీనిలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలని, సెక్యూరిటీ అండ్ శానిటేషన్ కార్మికులకు 138 జీవో ప్రకారంగా జీతాలు మంజూరు చేయాలని క్యాజువల్ లీవ్స్ అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న అదనపు బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని, యూనిఫామ్ కుట్టుకూలీ మంజూరు చేయాలని, పి ఎఫ్ పి ఎస్ ఎ పూర్తిస్థాయిలో జమ చేయాలని పని ప్రదేశాల్లో ప్రమాదాలకు కాంట్రాక్టర్ల బాధ్యత వహించాలని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12వ తేదీన జరిగే సమ్మె డిమాండ్స్ లో భాగంగా నాలుగు లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని, హైర్ & ఫైర్ విధానం రద్దు చేయాలని, ఉద్యోగ, ఉపాధి భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అధ్యక్షులు కె.వి రామయ్య, ప్రధాన కార్యదర్శి ఎన్.అనిల్ కుమార్,కాటూరి రాజు, వెంకటేష్, రంగరాయ మెడికల్ కాలేజ్ ఔట్సోర్సింగ్ శానిటేషన్ వర్కర్స్ అధ్యక్షులు వనమాడి కాటవేణి, ప్రధాన కార్యదర్శి భూపతి శివ వరప్రసాద్, జానకి, పార్వతి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడే రథసప్తమి ... విశిష్టత ఇదే..!




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** హిందువులు మాఘ శుద్ధ సప్తమి రోజున రథసప్తమి పండుగను జరుపుకుంటారు. ఇతర మాసములలోని సప్తమి తిథులు కన్న మాఘ మాసంలోని సప్తమి బాగా విశిష్టమైనది. సూర్యరథం దక్షిణాయనంలో దక్షిణ దిశగా పయనిస్తుంది. తరువాత సూర్యుడు మకరరాశి ప్రవేశం ఉత్తరాయన ప్రారంభ సూచకంగా రథసప్తమి అని పేరు వచ్చింది. అందుకే ఈ రోజు పవిత్ర దినంగా భావించి భారతీయులు సూర్యుని ఆరాధిస్తారు. "భా" అంటే సూర్యకాంతి, "రతి" అంటే సూర్యుడు, కావున సూర్యుని ఆరాధించు వారు అందరూ భారతీయులు. ప్రత్యక్ష దైవం, సృష్టిని దర్శింప జేసే దివ్య దీపం సూర్యుడు. ఎత్తున దీపం పెడితే చుట్టూ అంతటా స్పష్టంగా కనిపిస్తుంది. సూర్యుడు పైన నింగిలో అలాగే ప్రతిష్ఠితుడు అయ్యాడు. విశ్వ రూప భగవానుని కన్ను ఆయనే. మన కంటికి చూసే సామర్థ్యాన్నిచ్చే దివ్య శక్తి ఆయనే. తానున్న వ్యవస్థను ధరించి పోషించే వాడై జగత్సాక్షి అయ్యాడు. ఆయనే బ్రహ్మ చైతన్యం. సూర్యుడు మన దృష్టి పరిధిని సమర్థంగానూ, విస్తృతంగానూ చేస్తాడు. మనిషికి దీర్ఘదర్శిత్వమూ, అంతటా అన్నివైపులా ఒకేసారిగా చూడగలిగే శక్తినీ ఇచ్చే ఉద్దేశంతోనే శిరస్సు అనే ఆకాశంలో సూర్యుడి లాంటి మూడో కన్ను ఒకటి భగవానుడు ఇచ్చాడు. ఈ ఆధ్యాత్మికమైన కంటి వెలుగు బ్రహ్మ చైతన్యమనే మహా సూర్యుడి నుంచి ప్రేరేపితమైనదే. ఈ సకల చరాచర జగత్తుకు కన్ను అయిన సూర్యుడు పైకి బంగారు రంగు గానూ, లోపలికి వెళ్తున్న కొద్దీ ఉష్ణోగ్రత పెరుగుతూ ఉండటంవల్ల కేంద్రానికి చుట్టుపక్కల నీలంగానూ, చివరికి కేంద్రంలో అతిశయమైన ఉష్ణోగ్రతతో మిరుమిట్లు గొల్పుతూ మహా దీప్తితో దుర్నిరీక్ష్యంగానూ ఉంటాడు. అలాగే మనలోని మూడో కన్ను అనే సూర్యుడు కూడా మూడు రకాల కిరణాలతో అన్ని వైపులా ఒకేసారిగా ప్రసరిస్తాడు. బంగారు కాంతి వలయంలో నీల గోళం, ఆ నీల గోళం లోపల ఒక తెల్లని ఐదు కోణాల నక్షత్రం. ఇదీ ఈ మూడో కన్నయిన అంతస్సూర్యుడి రూపం. ఈ సంవత్సరం మాఘ శుక్ల సప్తమి తిథి జనవరి 25న తెల్లవారు జామున 12:39 గంటలకు ప్రారంభం అవుతుంది. ఈ తిథి జనవరి 25న రాత్రి 11:10 గంటలకు ముగుస్తుంది. కాబట్టి సూర్యుడు ఉదయించే తేదీ ప్రకారం.. ఈ రథ సప్తమిని ఈ ఆదివారం 25న నజరుపు కుంటారు.

# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం శనివారం సాలిపేట ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్ (శ్రీమతి పి.ఎస్.ఎం.సి హైస్కూల్) కాకినాడ నందు ఇన్ ఛార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.చలమయ్య అధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించడం జరిగినది. ఇన్ ఛార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.ఎస్. చలమయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం... జనవరి 24న భారతదేశం "జాతీయ బాలికా దినోత్సవం" జరుపుకుంటున్నామని, మన సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరిస్తూ బాలురు, బాలికల మధ్య అసమానతలను దూరంచేసేలా ప్రజల్లో అవగాహన కలిగించేందుకు జరుపుతున్నదే ఈ ప్రత్యేక దినోత్సవం తెలియజేసారు. జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి మరియు నోడల్ ఆఫీసర్ పి.సి.పి.ఎన్.డి.టి యాక్ట్ వారు మాట్లాడుతూ ప్రతీ బాలిక కౌమార దశ నుండి విద్య మరియు ఆరోగ్యం పై శ్రద్ధ పేడుతూ మంచి పౌష్టిక ఆహరం తీసుకుంటూ రక్తహీనత లేకుండా చూసుకుంటూ క్రీడల్లో పాల్గొని అన్నీ రంగాలలో ముందకు వెళ్ళే దిశగా ప్రయత్నించాలని తెలియజేసారు. ఆడపిల్లలు మంచి చదువు, మంచి ఆరోగ్యం పెంపొందించుకొవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో కె.సూర్యచంద్రరావు, ఉపాధ్యాయులు జి.వి.వెంకటేశ్వరి, కే.పద్మావతి, టి.దుర్గ భవాని, ఎ.పద్మజ, మోనిటరింగ్ కన్సల్టెంట్ ఎల్.శృతి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారని తెలియజేశారు.



### విశ్వం వాయిస్ క్యాలండర్‌ను
# ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం స్థానిక తిలక్ రోడ్‌లో నగర టీడీపీ కార్యాలయంలో విశ్వం వాయిస్ తెలుగు దినపత్రిక క్యాలండర్ ను రాజమహేంద్రవరం నగర శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు, నగర టీడీపీ నాయకులు 50వ వార్డు ఇంచార్జి మరుకుర్తి రవియాదవ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి మాట్లాడుతూ ఈనాటి రోజుల్లో పత్రికను నడపడం చాలా సాహసోపేతమైన స్థితిలో కూడా విశ్వం వాయిస్ దినపత్రిక 10 ఏళ్ళు కాలం దిగ్విజయం పూర్తి చేసుకుని వాస్తవాలను ప్రజలకు తెలుపుతూ.. సమజానికి కావలసిన పూర్తి సమాచారాన్ని ప్రచురిస్తున్న విశ్వం వాయిస్ పత్రిక యాజమాన్యానికి, పాఠకులకు, శ్రేయాభిలాషులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కూడేల్లి రత్నకిషోర్, సీనియర్ రిపోర్టర్ గొర్రెల రాజు తదితరులు పాల్గొన్నారు.

# గోరక్షణపేట రోడ్డు 50 ఏళ్ళు ఉండేలా నిర్మిస్తున్నాం..

## సేవ్ రాజమండ్రి కాదు... సేవ్ వైసీపీ చేసుకో.. - టీడీపీ నాయకులు మజ్జి వర్రే



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నగర అభివృద్ధి పై కానీ, ఇతర విషయాల్లో కానీ మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ కనీస అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేస్తున్నారని నగర టీడీపీ అధ్యక్షులు మజ్జి రాంబాబు, శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘం చైర్మన్ వర్రే శ్రీనివాసరావు తీవ్రంగా ఆక్షేపించారు. స్థానిక గోరక్షణపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. గోరక్షణపేటరోడ్డులో భూగర్భ పైపులైన్ పనులు పక్కాగా పూర్తి చేశాక ఆ రోడ్డు నిర్మాణం పూర్తవుతుందని దీనిపై వైసీపీ నగర అధ్యక్షుడు మార్గాని భరత్ అవగాహన లేకుండా విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సుమారు 250 నుంచి 300 మీటర్ల లోతున 15 ఏళ్ళ క్రితం వేసిన భూగర్భ పైపులైన్ లీకేజీ వల్ల పూడ్చుకువచ్చి పక్కాగా రోడ్డు వేయాల్సి ఉందని, రూ.3 కోట్లతో ఆ పనులు జరుగుతున్నాయని వారు చెప్పారు. స్వతంత్ర ఆసుపత్రి నుంచి కంబాలచెరువు, దేవీచౌక్, అజాద్ చౌక్, ముగ్గుపేట, గోరక్షణపేట, శీలం నూకరాజు లే అవుట్, షెల్టాన్ హోటల్ మీదుగా ఈ పైపులైన్ పనులు జరుగుతున్నాయని వారు వివరించారు. హడావిడిగా రోడ్డు పూర్తి చేస్తే మళ్ళీ దిగిపోతుందని, ఏదైనా ప్రమాదం జరగవచ్చని అందుకే ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అధికారులతో చర్చించి 50 ఏళ్ళపాటు నిలిచేలా ఈ పనులు చేయిస్తున్నారని మజ్జి రాంబాబు, వర్రే శ్రీనివాసరావు వివరించారు. దశలవారీగా పనులు జరుగుతుంటే పబ్లిసిటీ స్టార్ మార్గాని భరత్ పదిమంది పటాలాన్ని వేసుకునివచ్చి ఇక్కడ ఏదో అన్యాయం జరిగిపోతోందన్నట్టుగా హడావిడి చేస్తూ సేవ్ రాజమండ్రి అంటూ ఏదో చేస్తానని చెప్పడం హాస్యాస్పదమని వారు ఎద్దేవా చేశారు. కూటమి పాలనలో రాజమండ్రి సురక్షితంగా ఉందని, కనీసం 7 వార్డుల్లో కూడా బలం లేని వైసీపీని కాపాడుకునేందుకు భరత్ సేవ్ వైసీపీ కార్యక్రమం చేసుకోవాలని వారు హితవు పలికారు. వైసీపీకి 151 సీట్లు వచ్చినప్పుడు కూడా రాజమండ్రి సిటీలో ఆదిరెడ్డి భవాని 33 వేల ఓట్లకు పైగా మెజారిటీతో ఘన విజయం సాధించారని, 2024 ఎన్నికల్లో ఆదిరెడ్డి శ్రీనివాస్ సునామీలో భరత్ కొట్టుకు పోయాడని వారు గుర్తు చేశారు. ఇకనైనా భరత్ అవగాహన లేకుండా విమర్శలు చేయడం మానుకోవాలని హితవుపలికారు. ఆదిరెడ్డి కుటుంబం అండదండలతో రాజమహేంద్రవరంలో టీడీపీ 42 వార్డుల్లోనూ పటిష్టమైన పునాదులు వేసుకుందన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా రాజమండ్రిలో ఎగిరేది టీడీపీ జెండా అని స్పష్టం చేశారు. మార్గాని భరత్ పబ్లిసిటీ యావతో ఆదిరెడ్డి కుటుంబాన్ని అప్రతిష్టపాలు చేయాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరూపయోగంగా వాటర్ ట్యాంక్

### ప్రజల ఆందోళన



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలోని ఇనుగంటివారిపేట గ్రామంలో లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన వాటర్ ట్యాంక్ నిరుపయోగంగా మారింది.నిర్మాణ పనులు పూర్తయి నెలలు గడుస్తున్న పంచాయతీ సిబ్బంది దీనిని అందుబాటులోకి తీసుకురాక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అది కాస్త బట్టలు ఆరేసుకోవడానికి ఉపయోగపడేదిగా దర్శనమిస్తుంది. గతంలో ఉన్న విద్యుత్ సమస్యలు తొలగిపోయినా అధికారులు ట్యాంకును ఎందుకు ప్రారంభించడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించి వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించి స్వచ్ఛమైన నీటిని అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

# 25 నుంచి చందన యాత్ర మహోత్సవాలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక కోరుకొండ రోడ్డులోని సింహాచల నగర్ శ్రీ వరహాలక్ష్మి నృసింహస్వామి క్షేత్రంలో శ్రీ మదుభయ వేదాన్తా చార్య పీఠం ట్రస్టు, శ్రీరంగం ఆధ్వర్యాన శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామానుజ చినజీయర్ స్వామి మంగళాశాసనాలతో జనవరి 25నుంచి 30వ తేదీ వరకూ 24వ వార్షిక చందన యాత్ర మహోత్సవాలు నిర్వహించడానికి శ్రీ వరహాలక్ష్మి నృసింహస్వామి ట్రస్ట్, ఆలయ ధర్మకర్తలు కాలెపు సూర్య సింహాచలం, కాలెపు నాగేశ్వరరావు పర్యవేక్షణలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనేపథ్యంలో ఆలయ ప్రాంగణంలో శనివారం ఉదయం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అర్చకుడు అవసరాల శ్రీకిరణ్ స్వామి వివరాలు వెల్లడించారు. 25వ తేదీ ఆదివారం సాయంత్రం 6గంటలకు ఉత్సవ ప్రార్ధన, విష్వక్సేన పూజ, పుణ్యాహవ చనం, ఋత్విక్ వరుణం, రక్షా సూత్రం, అంకురారోపణ, వైనతేయ ప్రతిష్ఠ జరుగుతాయని తెలిపారు. 26వ తేదీ సోమవారం ఉదయం 8గంటలకు ధ్వజారోహణ (గరుడ ప్రసాదం), యాగశాల ప్రవేశం, నిత్యహోమాలు, నిత్య పూర్ణాహుతి, సంతాన సాఫల్యం కోసం గరుడ ప్రసాద వితరణ, సాయంత్రం 4గంటలకు తిరువీధి (గరుడ సేవ) ఉత్సవం ఉంటుందని ఆయన చెప్పారు. ముప్పిరాల అనంతాచార్యులు, పరాశర రఘునాథ భట్టర్ స్వామి ఆధ్వర్యంలో ఆలయం నుంచి మొదలై, కంబాలచెర్వు, దేవీచౌక్, కోటగుమ్మం, మెయిన్ రోడ్డు, సాయికృష్ణ, భారతబొమ్మలు, జాంపేట, కంబాలచెర్వు మీదుగా సుమారు 11కి మీ ఊరేగింపు సాగి, తిరిగి ఆలయానికి చేరుతుంది. 27వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటలకు నిశా చూర్ణోత్సవం (పసుపు కొట్టుట), నవకలశ స్నపనం, సాయంత్రం 6గంటలకు ఎదురు సన్నాహం, తిరుకల్యాణ మహోత్సవం, మూర్తి కలశారాధన నిర్వహిస్తారు. 28వ తేదీ బుధవారం తెల్లవారుఝామున 3గంటలకు సుప్రభాతం, ఆరాధన, చందనోత్తరణ, సువర్ణ పుష్పార్చన , ఉదయం 6నుంచి సాయంత్రం 6గంటల వరకూ నిజరూప దర్శన సేవ, రాత్రి 8గంటలకు నిజరూప స్వామికి అష్టోత్తర శత కలశాభిషేకం, 9గంటలకు చందన సమర్పణ, తీర్ధ గోష్టి తదితర కార్యక్రమాలుంటాయి. 29వ తేదీ గురువారం ఉదయం 8 గంటలకు ఆరాధన హోమాలు, చందన రూపంతో నిత్యరూప దర్శనం(చందనరూప సేవ), 11గంటలకు శ్రీవారి చక్రస్నానం, సాయంత్రం 6 గంటలకుచోరోత్సవం నిర్వహిస్తారు. 30వ తేదీ శుక్రవారం ఉదయం 10గంటలనుంచి శ్రీ వారి ప్రసాదం, తదియారాధన (అన్న సమారాధన), సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం, ద్వాదశారాధనలు, మహా పూర్ణాహుతితో ఉత్సవ పరిసమాప్తి అవుతుంది. కావున భక్తజనులు ఈ ఉత్సవాల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఆలయ ధర్మకర్తలు కాలెపు సూర్య సింహాచలం, నాగేశ్వరరావు, సూర్యకుమారి, శ్రీదేవి, శ్రీ మదుభయ వేదాన్తాచార్య పీఠం, శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామి ట్రస్టు ప్రతినిధులు శిఘాకొల్లి సీతారామాంజనేయులు, అర్చకులు చిరంజీవి పండిట్ జీ, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

### శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయానికి
# కంబాల లక్ష రూపాయలు విరాళం



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ మండలం శ్రీరంగపట్నం లోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయ అభివృద్ధికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళం అందించారు. శనివారం శ్రీరంగపట్నంలో శ్రీ లక్ష్మీ నారాయణస్వామి ఆలయ అభివృద్ధికి సహకారం అందించాలని శ్రీరంగపట్నం మహిళలు కంబాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకురాగా, సహాయం చేస్తానని మాటిచ్చానని ఆ మేరకే లక్ష రూపాయలు విరాళం అందించానన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, శ్రీరంగపట్నం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయానికి కళాకారులకు...**



కోరుకొండ మండలం శ్రీరంగపట్నం లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం అభివృద్ధికి, కళాకారులకు లక్ష రూపాయలు విరాళాన్ని అందించినట్లు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. శనివారం శ్రీరంగపట్నంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కంబాల శ్రీనివాసరావు లక్ష 50వేల రూపాయలు విరాళం ప్రకటించగా, గతంలో లక్ష రూపాయలు విరాళం అందజేశానని మిగిలిన 50వేలు రూపాయలు విరాళం శనివారం గోకవరంలోని సీఎండీ కార్యాలయం వద్ద ఆలయ కమిటీసభ్యులకు చెక్ అందించానన్నారు. అదేవిధంగా సంక్రాంతి సందర్భంగా శ్రీరంగపట్నంలో శివాలయం వద్ద హరిచంద్రనాటకం ప్రదర్శించిన పదిమంది కళాకారులకి ఒక్కొక్కరికి ఐదువేల రూపాయలు చొప్పున 50 వేలు రూపాయలు విరాళం చెక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ సభ్యులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

**రామాలయం అభివృద్ధికి..**



కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలోని రామాలయం అభివృద్ధికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు,భారతీయ జనతాపార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు రెండు లక్షలు రూపాయలు విరాళం అందజేసినట్లు ఆలయ కమిటీసభ్యులు తెలిపారు. శనివారం శ్రీరంగపట్నంలో రామాలయం అభివృద్ధి కంబాల శ్రీనివాసరావు 5 లక్షలు విరాళం ప్రకటించగా, గతంలో 3 లక్షలు రూపాయలు విరాళం అందించారన్నారు. మిగిలిన రెండు లక్షలు రూపాయల విరాళాన్ని శనివారం గోకవరం సీఎండీ కార్యాలయం వద్ద కమిటీ సభ్యులకు చెక్ అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కంభాలకు ఆలయ కమిటీసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, ఆలయ కమిటీసభ్యులు రాంబాబు, శివ, అప్పలరాజు, చిన్నారి, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆదిరెడ్డిని కలిసిన బరియల్ గ్రౌండ్ కమిటీ సభ్యులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మెయిన్ రోడ్డు బరియల్ గ్రౌండ్ నూతన కమిటీ సభ్యులు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)ను మర్యాదపూర్వకంగా కలిశారు. తిలక్ రోడ్డులోని ఆయన కార్యాలయంలో నూతన కమిటీ అధ్యక్షులు యండి నసూరుల్లా భేగ్, వైస్ ప్రెసిడెంట్ ఎస్కె అబ్దుల్ కరీమ్, సెక్రటరీ, యండి నజీర్, ట్రజరర్ యండి నయిముద్దీన్ ఖాన్, సభ్యులు యండి ఇలియాజ్ ఖాన్, అస్సరఫ్ ఆలి, ఎస్కె రహీమ్ కలవగా వారికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అభినందనలు తెలిపి శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అలాగే ఏమైనా సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. అందరూ సమన్వయంతో పని చేసి పార్టీకి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఛాన్ బాషా, మహబూబ్ ఖాన్, ఉస్సేన్, మున్నీర్, అల్లా బక్సు, మోహిన్ తదితరులు పాల్గొన్నారు.

### ఆలా ఉపాధ్యక్షులుగా
# ఉన్నవ నాగరాజు నియామకం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** న్యాయవాదులు భద్రత, భవిష్యత్ కోసం అవిశ్రాంతంగా శ్రమిస్తున్న "ఆలా" సంస్థకు సీనియర్ న్యాయవాది ఏపి హైకోర్టు స్టేండింగ్ కౌన్సిల్ (ఎండోమెంట్స్) ఉన్నవ నాగరాజు ను "ఆలా" అధ్యక్షులు రాజారామ్ ఎమ్.వి.వారి ఆదేశాల మేరకు "ఆలా" ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ నియమించాము అని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రాజారామ్ గెలుపుకు న్యాయవాదులు అందరు కృషి చేసి న్యాయవాదుల భద్రతకు, భవిష్యత్ కు అండగా నిలవాలని ఉన్నవ నాగరాజు పేర్కొన్నారు. వరస సంఖ్య: 73కు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో రాజారామ్ ను గెలిపించ గలరని నాగరాజు కోరారు. ఈ మేరకు "ఆలా" ఉపాధ్యక్షులుగా నియమితులైన ఉన్నవ నాగరాజుకి ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ (ఆలా) సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

### విజ్ఞాన్ పాఠశాలలో చిన్నారులకు
# ఘనంగా అక్షరాభ్యాసం



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వసంత పంచమి ని పురస్కరించుకుని రాయవరంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించి, వారి విద్యాభ్యాసానికి శుభారంభం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ప్రారంభ విద్య, పునాధులు బలంగా ఉంటే విద్యార్థిగా వారి ఎదుగుదల మరింత గొప్పగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యా సంస్థల ఛైర్పర్సన్ డా. మల్లిడి శేష వేణి, స్కూల్ ప్రిన్సిపాల్ ఎం. త్రివేణి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

### ఎస్‌కేఆర్ కళాశాల ఆస్తులను
# ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

### హాస్టల్, గ్రౌండ్, తరగతి గదులు కళాశాలకే చెందుతాయి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమండ్రిలో ఉన్నటువంటి శ్రీ కందుకూరి రాజ్యలక్ష్మి కళాశాల హాస్టల్, గ్రౌండ్, తరగతి గదులు విద్యాశాఖకి అప్పగించాలని 700 మంది విద్యార్థులతో కళాశాల నుంచి ర్యాలీగా ఆర్.జె.సి ఆఫీస్ వద్దకు వెళ్లి ఆందోళన చేయటం జరిగింది. విద్యార్థులందరూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు మా హాస్టల్, ఆట స్థలం, తరగతి గదులు మాకు ఇవ్వాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆర్.జె.సి వచ్చి సమాధానం ఇచ్చేంత వరకూ కదలమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎమ్. గంగా సూరిబాబు, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు వై. భాస్కర్, ఎన్. రాజా మాట్లాడుతూ కళాశాలలో ఉన్నటు వంటి స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ ని హితకారిని సమాజం కరెస్పాండెంట్ అక్రమంగా హాస్టల్లోకి చొరబడి హాస్టల్ మెనేజ్మెంట్ ని భయపెట్టి హాస్టల్ ని లాక్కున్నారని అన్నారు. జీవో నెం. 28 ప్రకారం మొత్తం కళాశాల ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తుందని అవేమి పట్టించుకోకుండా దౌర్జన్యంగా అక్కడ ఉన్న కరెస్పాండెంట్ హాస్టల్ ని స్వాధీనం చేసుకున్నారని. దీనికి మద్దతుగా సిటీ ఎమ్.ఎల్.ఎ నిలిచి కందుకూరి ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని అన్నారు. అలాగే ఇప్పుడు బయట గ్రౌండ్ లో గణతంత్ర దినోత్సవం కూడా జరుపుకోవద్దని చెప్పటం ఏంటి అని ప్రశ్నించారు. కళాశాల విద్యాశాఖ ఆధీనంలోకి వచ్చాక ఎవరి దగ్గరో విద్యార్థులు అనుమతులు ఎందుకు తెచ్చుకుంటారని ప్రశ్నించారు. కళాశాల ఆట స్థలం కళాశాలకే చెందుతుందని అన్నారు. కావున తక్షణమే కందుకూరి రాజ్యలక్ష్మి కళాశాల మొత్తం కళాశాల స్థిర, చర ఆస్తులతో పాటు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని. తక్షణమే హాస్టల్ ని స్వాధీనం చేసుకొని త్వర తగితిన చర, స్థిర ఆస్తులతో ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని అన్నారు. ఆర్.జె.సి ఆఫీస్ నుంచి జాయింట్ కమిషనర్ రమేష్ బాబు వచ్చి మీరే గ్రౌండ్ లో గణతంత్ర దినోత్సవం జరుపుకోండి అని, హాస్టల్ సంబంధించి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి ఏంటి అనేది తెలియజేస్తాము అని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఎస్.ఎఫ్.ఐ నాయకులు కలిసి వాళ్ళ డిమాండ్స్ అన్ని లెటర్ రాసి వినతిపత్రం అందజేశారు. జాయింట్ కమిషనర్ హామీ ఇవ్వడం తో విద్యార్థులు వినతిపత్రం అందజేసి సమస్యలను తొందరగా తేల్చాలని చెప్పి ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ తూర్పుగోదావరి జిల్లా కమిటీ సభ్యులు కె. జ్యోతిర్మయి, కనక, సౌమ్య, లహరి, సాహితి, శివ బాలాజీ, నాగ చైతన్య, కార్తిక్, హేమంత్, కళాశాల విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ గట్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

### జాతర కమిటీకి పలు సూచనలు చేసిన సీఐ దొర రాజు, ఎస్సై సురేష్ బాబు



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా, రాయవరం మండలం, కురకాళ్ళపల్లి గ్రామంలో జనవరి 26 సోమవారం నిర్వహించే శ్రీ గట్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలలో ఎటువంటి అశ్లీల నృత్యాలు, అసభ్యకర కార్యక్రమాలకు తావు లేకుండా సాంప్రదాయ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకుని జాతరను జరిగించాలని, జాతర కమిటీ సభ్యులకు మండపేట రూరల్ సిఐ పి.దొరరాజు సూచించారు. శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాయవరం ఎస్సై డి.సురేష్ బాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ గట్లమ్మ అమ్మవారి గుడి కమిటీ సభ్యులను సమావేశ పరిచి పలు సూచనలు చేశారు. శ్రీ గట్లమ్మ అమ్మవారి జాతరలో ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, కమిటీ సభ్యులు కూడా భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని, జాతరలో ఎటువంటి అశ్లీల నృత్యాలు, అసభ్యకర కార్యక్రమాలు లేకుండా సాంప్రదాయ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకుని జాతర జరుపుకోవాలని కమిటీ సభ్యులకు సూచిస్తూ, అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, జాతర కమిటీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్జెక్టులో రాటు దేలితేనే ర్యాంకు..

## సరికొత్త గుణపాఠం నేర్పిన జెఇఇ మెయిన్ 2026 పరీక్షలు!



పెరుగుతున్న పోటీ దృష్ట్యా ప్రస్తుత కాలంలో ప్రవేశ పరీక్షలు, పోటీ పరీక్షల తీరు తెన్నులు మారుతున్నాయి. ఈ విధానం ప్రస్తుతం దేశ వ్యాప్తంగా జరుగుతున్న జేఈఈ మెయిన్స్ పరీక్షల తీరులో స్పష్టంగా కనిపిస్తోంది. ఇదే విధానం మునుముందు ఈఏపీసెట్‌లోనూ కనిపించే ప్రమాదం లేకపోలేదు. అందుకు కారణం తెలంగాణ ఈఏపీసెట్‌కు కొత్త సిలబస్ రాబోవడమే.. రాష్ట్ర వ్యాప్తంగా 2026లో ఇంటర్ అడ్మిషన్ పొందిన విద్యార్థులు కొత్త సిలబస్‌తోనే ఈసారి EAPCET పరీక్షలు రాయబోతున్నారు. ఈ దిశగా తెలుగు అకాడమీ కసరత్తు చేస్తోంది. మరోవైపు ప్రవేశ పరీక్షల తీరుపై జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ) కొన్ని మార్గదర్శకాలను ఇప్పటికే జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం జరుగుతున్న జేఈఈ సిలబస్‌లో మార్పులు చేశారు. ఇదే బాటలో అన్ని రాష్ట్రాలూ ప్రవేశ పరీక్షల సిలబస్‌ను మారుస్తున్నాయి. విద్యార్థులకు సబ్జెక్టుపై పట్టు పెంచడమే ఈ మార్పు ప్రధాన ఉద్దేశ్యం.

**మారుతున్న ప్రశ్నల సరళి..**

ఎన్ఈపీ ప్రకారం.. పరీక్ష విద్యార్థి ఆలోచన విధానానికి అద్దం పట్టేలా ఉండాలి. ఈ మేరకు జేఈఈ ప్రశ్నల ప్యాటర్న్, మార్కింగ్, సెక్షన్లు, ప్రశ్నల రకంలో మార్పులు చేశారు. మల్టీపుల్ చాయిస్ క్వశ్చన్స్ ఆప్షన్లలో కీలక మార్పులు చేశారు. చూసేందుకు దాదాపు అన్ని ఆప్షన్లు ఒకేలా ఉంటున్నాయి. దీంతో ఆయా చాప్టర్‌ల మూల సిద్ధాంతంతోపాటు, అనుబంధ సమాచారం కూడా తెలిసి ఉంటేనే క్వశ్చన్ పేపర్‌లో ప్రశ్నలకు ఖచ్చితమైన సమాధానాలు పెట్టే అవకాశం ఉంటుంది. అందుకు ప్రతీ సబ్జెక్టును విశ్లేషణాత్మకంగా తెలుసుకోవాలి. అంటే.. ఫిజిక్స్‌లో ఫోటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్ చాప్టర్ నుంచి ప్రశ్నలను కేవలం ఇంటర్ సిలబస్ నుంచి మాత్రమే ఇవ్వరు. ఫొటో ఎలక్ట్రిక్ ద్వారా వివిధ పరిశోధనలు, వస్తున్న మార్పుల నుంచి కూడా ప్రశ్నలు ఉంటాయి. ఆ ప్రశ్నకు ఖచ్చితమైన సమాధానం కనుగొనాలంటే విద్యార్థి ఇంటర్‌లో ఆ చాప్టర్ పాఠం చదవడంతోపాటు తాజాగా వస్తున్న సరికొత్త ట్రెండ్, పారిశ్రామికంగా దాన్ని వాడే విధానం, మార్పులను గుర్తించాల్సి ఉంటుంది. ఇక ఇదే విధానాన్ని మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలోనూ ఫాలో చేస్తున్నారు. ఎప్పుడూ మూస విధానంలోనే కాకుండా ఐటీలో వాడుతున్న లాంగ్వేజ్ లెర్నింగ్ మాడ్యూల్స్‌ను రూపొందించే స్థాయిలో అధ్యయనం చేయాల్సి ఉంటుంది. టెక్స్ట్ బుక్స్, పాఠాలను మాత్రమే నమ్ముకుంటే ర్యాంకు అసాధ్యమన్నమాట. ఇలా ప్రిపరేషన్ సాగించిన వారికి మాత్రమే జేఈఈ మెయిన్‌లో మెరుగైన ర్యాంకు వస్తుంది. జేఈఈ మెయిన్‌లో ఈ ఏడాది వచ్చిన ప్రశ్నలన్నీ ఇదే విధంగా విశ్లేషణాత్మకంగా వచ్చాయి. సబ్జెక్టుపై పట్టున్న వారే ఎక్కువ మార్కులు పొందేలా క్వశ్చన్ పేపర్‌ను రూపొందిస్తున్నారు.

**పైపై కాదు.. మూలాల్లోకి వెళ్లి చదవాల్సిందే!**

అయితే ఈ మారిన ట్రెండ్‌ను ఈ ఏడాది పరీక్షలు రాస్తున్న విద్యార్థులు సకాలంలో గుర్తించలేదు. అలవాటు ప్రకారం గతంలో మాదిరిగానే సన్నద్ధమయ్యారు. ఆన్‌లైన్ పరీక్షలు కాబట్టి విద్యార్థులంతా ఈసారి బోల్తా కొట్టారు. మ్యాట్రిక్స్, క్యాల్యుక్యులేషన్స్‌లో ఏఐ ఆధారిత మ్యాథ్స్ విధానం నుంచి ఈసారి మరిన్ని ప్రశ్నలు వచ్చాయి. ఫిజిక్స్‌లో గందరగోళంగా ఒకేలా అనిపించే ఆన్స ర్లు వస్తున్నాయి. ఇలా దాదాపు 40 శాతం జేఈఈ ప్రశ్నలు భిన్నంగా వచ్చాయి. ఈ గందరగోళం నుంచి బయటపడి ప్రశ్నలకు సులువుగా సమాధానాలు పెట్టాలంటే సబ్జెక్టులో రాటు దేలితేలాల్సిందే అన్నట్లు పరిస్థితి మారింది. ఈఏపీసెట్ పరీక్షలు రాసే విద్యార్థులు ఈ మార్పులు దృష్టిలో ఉంచుకుని సన్నద్ధమైతే బెస్ట్ స్కోర్ సాధించొచ్చు.

# కన్న తల్లి కళ్ల ముందే ఘోరం..


## రోడ్డు రోలర్ కింద చితికిపోయిన నాలుగేళ్ల బాలుడు..!




మహారాష్ట్రలో ఒక హృదయ విదారక సంఘటన వెలుగులోకి వచ్చింది. దౌండ్ నగరంలోని జనతా కాలనీ ప్రాంతంలోని సెయింట్ సెబాస్టియన్ హై స్కూల్ వెనుక ఉన్న రోడ్డుపై తారు పని జరుగుతోంది. ఈక్రమంలో అక్కడే ఆడుకుంటున్న నాలుగేళ్ల చిన్నారిని రోడ్ రోలర్ ఢీకొట్టింది. దీంతో రోడ్డు రోలర్ కింద నలిగిపోయిన చిన్నారి అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. మహారాష్ట్రలో ఒక హృదయ విదారక సంఘటన వెలుగులోకి వచ్చింది. దౌండ్ నగరంలోని జనతా కాలనీ ప్రాంతంలోని సెయింట్ సెబాస్టియన్ హై స్కూల్ వెనుక ఉన్న రోడ్డుపై తారు పని జరుగుతోంది. ఈక్రమంలో అక్కడే ఆడుకుంటున్న నాలుగేళ్ల చిన్నారిని రోడ్ రోలర్ ఢీకొట్టింది. దీంతో రోడ్డు రోలర్ కింద నలిగిపోయిన చిన్నారి అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. రోడ్డు నిర్మాణం కోసం ఆ తల్లి అవిశ్రాంతంగా కృషి చేస్తుండగా, ఆమె అమాయకపు బిడ్డ అదే చోట మరణించింది. పూణే జిల్లాలోని దౌండ్ నగరంలోని జనతా కాలనీలోని ఒక రోడ్డుపై తారు పని జరుగుతోంది. పనిని త్వరగా పూర్తి చేయాలనే ఆశతో, డ్రైవర్ రోడ్ రోలర్‌ను వేగంగా నడుపుతున్నాడు. రోడ్డు పనుల కోసం వచ్చిన మహిళ కూలీ తన కొడుకును వెంట తెచ్చుకుంది. రోడ్డుపై ఆడుకుంటున్న నాలుగేళ్ల బాలుడు ఆర్యన్ జాదవ్‌ను రోడ్ రోలర్ ఢీకొట్టింది. ఆ చిన్నారి ఏడుపులను రోడ్ రోలర్ గమనించకపోవడంతో అతను అక్కడికక్కడే మరణించాడు. రోడ్డు రోలర్ కింద బాలుడు ఛిద్రమై పోయాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. ఆ తర్వాత డ్రైవర్ అక్కడి నుంచి పారిపోయాడు. రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్ నిబంధనలను ఉల్లంఘిస్తూ పనులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ట్రాఫిక్‌ను నియంత్రించకుండా తారు వేయడం జరిగింది. ఇది కాంట్రాక్టర్ వైపు నుండి మాత్రమే కాకుండా పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ వైపు నుండి కూడా తీవ్ర నిర్లక్ష్యం. పిల్లవాడిని చితకబాదిన వెంటనే నిందితుడు డ్రైవర్ పారిపోయాడు. కొన్ని గంటలు గడిచినా, బాధ్యతాయుతమైన శాఖ అధికారి, కాంట్రాక్టర్, ఇతర సంబంధిత వ్యక్తులు ఎవరూ సంఘటనాస్థలానికి రాలేదని స్థానికులు తెలిపారు. నిందితుడు డ్రైవర్ తన పనిని త్వరగా పూర్తి చేయాలనే తొందరలో, పిల్లవాడు రోడ్డుపై ఆడుకుంటుండగా, అతి వేగంగా రోడ్ రోలర్‌ను నడిపినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అతని తల్లి రోడ్డు నిర్మాణ పనుల్లో బిజీగా ఉంది. ఈ ప్రక్రియలో, అతను నిర్లక్ష్యంగా పిల్లవాడిని చిదిమివేయడంతో, అతను విషాదకరంగా మరణించాడని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఆ పిల్లవాడి తల్లిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు. కాగా, ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ఓరి నీ దుంపదెగ ఇదేం పిచ్చి..

## దివ్యాంగుల కోటాలో ఎంబిబిఎస్ సీటు కోసం కాలు నరికేసుకున్నాడు!



డాక్టర్ కావాలన్న కల ఎందరికో ఉంటుంది. ఊరికే కల కంటే ఏముంది..? దాన్ని సాకారం చేసుకోవడంలోనే కదా అసలు సత్తా తేలేది. కృషి, పట్టుదలతో ప్రయత్నిస్తే గమ్యం చేరువవుతుంది. అందుకు నిర్వహించే నీట్ పరీక్ష వడపోతలో నకిలీలు పడిపోతే.. నికార్సైన విద్యార్థులు ముత్యాల్లా మెరుస్తారు. వారికి మాత్రమే డాక్టర్ కల నెరవేరుతుంది.. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఓ విద్యార్థి మాత్రం ఎలాగైనా డాక్టర్ కావాలని నిర్ణయించుకున్నాడు. అందుకు తప్పుడు మార్గాన్ని ఎంచుకున్నాడు. వరుసగా 2 సార్లు నీట్ పరీక్షలో బోల్తా కొట్టడంతో ఈ సారి దివ్యాంగుల కోటాలో తేలికగా సీటు సంపాదించాలని తీవ్రంగా ఆలోచించి ఓ దారుణ నిర్ణయానికి వచ్చాడు. కనీవినని రీతిలో ఏకంగా తన పాదాన్ని తన చేతులోనే నరుక్కున్నాడు. ఇంతజేసి చివరకు పోలీసులకు దొరికిపోవడంతో మొత్తం నాటకం బెడిసికొట్టింది. అసలేం జరిగిందంటే.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని జౌన్‌పుర్‌కు చెందిన సూరజ్ భాస్కర్ (20) ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు దక్కించుకోవడానికి 2 సార్లు ప్రయత్నించాడు. అయితే రెండు సార్లు విఫలమయ్యాడు. ఈ క్రమంలో తాజాగా అతడికి తీవ్రంగా గాయాలయ్యాయి. తనపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడంతో అతని కాలు తెగిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయినట్లు సూరజ్ సోదరుడు ఆకాష్ భాస్కర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులకు సూరజ్ పొంతనలేని సమాధానాలు అనుమానం కలగడంలో అతడి ఫోన్ పరిశీలించారు. ఫోన్‌లో ఓ మహిళ నంబర్ డిలీట్ చేసి ఉంది. 'నేను 2026లో ఎంబిబిఎస్ డాక్టర్ అవుతా' అనిసూరజ్ తన డైరీలో రాసుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. దీంతో అనుమానం మరింత బలపడింది. ఆ దిశగా దర్యాప్తు చేయగా షాకింగ్ విషయం వెల్లడైంది. ఈ సంఘటనపై పోలీసు దర్యాప్తులో వెల్లడైన విషయాలను బుధవారం అదనపు పోలీసు సూపరింటెండెంట్ (నగరం) ఆయుష్ శ్రీవాస్తవ వెల్లడించారు. రెండు సార్లు నీట్‌లో అర్హత సాధించని సూరజ్ తీవ్ర ఒత్తిడికి గురయ్యాడు. దివ్యాంగుల కోటాలో అయితే తేలికగా సీటు సాధించవచ్చని భావించి తన కాలును తానే నరుక్కుని, క్రిమినల్ దాడిగా చిత్రీకరించాడు. కట్టు కథతో దర్యాప్తును తప్పుదారి పట్టించడానికి ప్రయత్నించాడు. కానీ పోలీసుల దర్యాప్తులో మొత్తం కథ అడ్డం తిరిగింది. ప్రస్తుతం సూరజ్ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు లైన్ బజార్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సతీష్ సింగ్ తెలిపారు. అయితే సూరజ్‌పై ఏయే సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలో తెలియడం లేదని, దీనిపై న్యాయ సలహా తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.


# మరీ ఇలా ఉన్నారేంట్రా బాబు!

## రాత్రికి రాత్రే బ్రిడ్జ్‌ను మాయం చేసిన కేటుగాళ్లు.. ఎందుకంటే?




ఎక్కడైనా ఇంట్లో ఉన్న వస్తువులనో లేదా షాప్‌లలో ఉన్న బంగారాన్ని ఎత్తుకెళ్లడం చూస్తుంటాం. కానీ ఇక్కడ కొందరు వ్యక్తులు మాత్రం ఏకంగా ఒక కాలువపై వేసి ఉన్న స్టీల్ వంతెననే రాత్రి రాత్రే ఊడాయించుకెళ్లారు. సుమారు 10 టన్నుల బరువున్న ఆ వంతెనను గ్యాస్ కట్టర్లతో పార్ట్ పార్ట్‌లుగా కట్ చేసి ఎత్తుకెళ్లారు. ఈ వింత ఘటన చత్తీస్‌గడ్ రాష్ట్రంలోని రాయ్‌గడ్ జిల్లాలో వెలుగు చూసింది. సుమారు 60 అడుగుల పొడవు, ఐదు అడుగుల వెడల్పు 10 టన్నుల బరువున్న ఓ ఉక్కు వంతెనను స్క్రాప్ మాఫియా రాత్రిరాత్రే ఎత్తుకెళ్లిన ఘటన చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో వెలుగు చూసింది. ఉదయం నిద్రలేచిన స్థానికులకు వంతెన కనిపించకపోవడంతో అధికారులకు సమాచారం ఇవ్వగా ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కోర్బా జిల్లాలోని దోధిపారా ప్రాంతం హస్దియో ఎడమ కాలువపై నాలుగు దశాబ్ధాల క్రితం ఒక ఉక్కు వంతెనను నిర్మించారు. 60 అడుగుల పొడవు, ఐదు అడుగుల వెడల్పు 10 టన్నుల బరువు ఉంటుంది. అయితే జనవరి 17న రాత్రి 11 గంటల వరకు స్థానికులు ఈ వంతెన రాకపోకలు సాగించారు. కానీ 18 నాడు ఉదయం లేచి చూడగా అక్కడ వంతెన కనిపించకపోయే సరికి వారందూ ఆశ్చర్యానికి గురయ్యారు. వెంటనే ఈ విషయాన్ని స్థానిక 17వ వార్డు కౌన్సిలర్ లక్ష్మణ్ శ్రీవాస్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఇదే ఘటనపై పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేశారు. దీంతో ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. స్థానిక సీసీ కెమెరా దృశ్యాల ఆధారంగా జనవరి 17న రాత్రి 12 గంటల సమయంలో 15 మందిని గుర్తు తెలియని వ్యక్తులు బ్రిడ్జ్ వద్దకు చేరుకొని, గ్యాస్ కట్టర్లతో వంతెనను కట్ చేసి ఎత్తుకెళ్లినట్టు పోలీసులు గుర్తించారు. వారిలో ఐదుగురిని అరెస్టు చేశామని, పట్టుబడిన వారు స్క్రాప్ మాఫియాకు చెందిన లోచన్ కేవత్, జైసింగ్ రాజ్‌పుత్, మోతీ ప్రజాపతి, సుమిత్ సాహు, కేశవ్‌పురి గోస్వామి అని పోలీసులు తెలిపారు. స్టీల్ రెయిలింగ్‌లను అమ్ముకొని చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ దొంగతనానికి పాల్పడినట్టు నిందితులు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు.

# జార్జియాలో దారుణం.. భార్య సహా నలుగురిని కాల్చి చంపిన భారత సంతతి వ్యక్తి..!



అమెరికాలోని జార్జియా రాష్ట్రంలో ఒక దిగ్భ్రాంతికరమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. లారెన్స్‌విల్లేలో జరిగిన కాల్పుల్లో నలుగురు మరణించగా, ముగ్గురు పిల్లలు తప్పించుకోగలిగారు. భారతీయ సంతతికి చెందిన వ్యక్తి తన భార్య తోపాటు ముగ్గురు బంధువులను తుపాకీతో కాల్చి చంపాడు. అతని ముగ్గురు పిల్లలు ఒక గదిలోని అల్మరాలో దాక్కుని తమ ప్రాణాలను కాపాడుకున్నారు. అమెరికాలోని జార్జియా రాష్ట్రంలో ఒక దిగ్భ్రాంతికరమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. లారెన్స్‌విల్లేలో జరిగిన కాల్పుల్లో నలుగురు మరణించగా, ముగ్గురు పిల్లలు తప్పించుకోగలిగారు. భారతీయ సంతతికి చెందిన వ్యక్తి తన భార్య తోపాటు ముగ్గురు బంధువులను తుపాకీతో కాల్చి చంపాడు. అతని ముగ్గురు పిల్లలు ఒక గదిలోని అల్మరాలో దాక్కుని తమ ప్రాణాలను కాపాడుకున్నారు. దాడి చేసిన వ్యక్తిని 51 ఏళ్ల విజయ్ కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్?కు తరలించారు. మృతులను అతని భార్య మీము డోగ్రా, వారి ముగ్గురు బంధువులు నిధి చందన్, హరీష్ చందర్, గౌరవ్ కుమార్ గా పోలీసులు గుర్తించారు. ఈ సంఘటన కుటుంబ వివాదం కారణంగా జరిగిందని పోలీసులు తెలిపారు. కాల్పుల సమయంలో విజయ్ కుమార్ ముగ్గురు పిల్లలు ఒక గదిలోని అల్మరాలో దాక్కోవడంతో తప్పించుకోగలిగారని పోలీసులు వెల్లడించారు. కుటుంబ వివాదానికి ఒక భారతీయ సంతతి కుటుంబ ప్రాణాలు కోల్పోయింది. ఈ సంఘటన శుక్రవారం (జనవరి 23, 2026) తెల్లవారుజామున లారెన్స్‌విల్లేలో జరిగింది, ఈ ఘటనలో ఒక ఇంట్లో నలుగురు వ్యక్తులు మరణించారు. సంఘటన జరిగిన సమయంలో ముగ్గురు పిల్లలు కూడా ఇంట్లోనే ఉన్నారు, కానీ వారు తప్పించుకోగలిగారు. శుక్రవారం తెల్లవారుజామున 2:30 గంటల ప్రాంతంలో బ్రూక్ ఐవీ కోర్టు ప్రాంతంలో కాల్పులు జరిగినట్లు పోలీసులకు సమాచారం అందింది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, ఇంటి లోపల నలుగురు పెద్దల మృతదేహాలను కనుగొన్నారు. వీరందరూ తుపాకీ గాయాలతో మరణించారు. మృతుల్లో భారత సంతతికి చెందిన ఒక మహిళతోపాటు మరో ముగ్గురు కూడా ఉన్నారు. ఈ సంఘటనపై అట్లాంటాలోని భారత కాన్సులేట్ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ఈ సంఘటన కుటుంబ వివాదానికి సంబంధించినదని, ఒక భారతీయ కుటుంబం మరణానికి దారితీసిందని దౌత్య కార్యాలయం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ "ఎక్స్"లో పేర్కొంది. నిందితుడిని అరెస్టు చేశామని, బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా సహాయం అందిస్తున్నామని దౌత్య కార్యాలయం పేర్కొంది. నిందితుడిని అట్లాంటా నివాసి అయిన 51 ఏళ్ల విజయ్ కుమార్‌గా పోలీసులు గుర్తించారు. మృతుల్లో విజయ్ కుమార్ భార్య మీము డోగ్రా (43), గౌరవ్ కుమార్ (33), నిధి చందర్ (37), హరీష్ చందర్ (38) ఉన్నారని పోలీసులు తెలిపారు. విజయ్ కుమార్ పై హత్య, తీవ్రమైన దాడి, పిల్లలపై క్రూరత్వం వంటి అనేక తీవ్రమైన అభియోగాలు మోపిన పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ దారుణ సంఘటనలో ఇంట్లో ఉన్న ముగ్గురు పిల్లలు తప్పించుకోగలిగారు. కాల్పులు ప్రారంభమైన వెంటనే పిల్లలు ఒక గదిలోని అల్మరాలో దాక్కున్నారు. పిల్లలలో ఒకరు ధైర్యంగా 911 కు ఫోన్ చేసి సంఘటన గురించి పోలీసులకు సమాచారం అందించారు దీంతో పోలీస్ బృందాలు నిమిషాల్లోనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పిల్లలకు శారీరకంగా ఎటువంటి హాని జరగలేదు. తరువాత వారిని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## బిజినెస్ వాయిస్

# చరిత్ర తిరగరాసిన సిల్వర్..

### కేవలం 550 గంటల్లో రూ.లక్ష పెరిగిన వెండి




యూరోపియన్ మార్కెట్లో వెండి ధరలు 6.47 శాతం పెరిగి ఔన్సుకు వి87.22కి చేరుకున్నాయి. బ్రిటిష్ మార్కెట్లో వెండి ధరలు 6.15 శాతం పెరిగి ఔన్సుకు వి75.64కి చేరుకున్నాయి. ఇక ప్రస్తుతం జనవరి 24న హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.3,60,100వద్ద ఉండగా, అదే ఢిల్లీ, ముంబైలలో రూ.3,35,000 వద్ద ట్రేడవుతోంది. 2025లో కూడా వెండి ధరలు 2026 మొదటి నెలలో చూస్తున్నంత పెరుగుదలను చూడలేదు. శుక్రవారం వెండి ధరలు రూ.7,400 కంటే ఎక్కువ పెరిగాయి. ముఖ్యంగా ముందు రోజు తగ్గుదల ఉన్నప్పటికీ, ట్రేడింగ్ సెషన్‌లో ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. అయితే, జనవరి 2026లో గత 550 గంటల్లో వెండి అనేక రికార్డులను సృష్టించింది. కానీ అది ప్రపంచం మొత్తాన్ని ఆశ్చర్యపరిచిన ఒక తిరుగులేని రికార్డును కూడా సృష్టించింది. నిజానికి వెండి ధరలు కేవలం 550 గంటల్లో (23రోజులు) లక్ష రూపాయలకు పైగా పెరిగాయి. ఇది ఇంతకు ముందు ఎప్పుడూ జరగలేదు. రాబోయే రోజుల్లో అలాంటిది జరుగుతుందనే ఆశ కూడా లేదు. దేశ ఫ్యూచర్స్ మార్కెట్లో వెండి ధర ఏ స్థాయికి చేరుకుందో తెలుసుకుందాం..

**రికార్డు స్థాయిలో వెండి ధర:**

దేశ ఫ్యూచర్స్ మార్కెట్ అయిన మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో వెండి ధరలు రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి. శుక్రవారం, ట్రేడింగ్ సెషన్‌లో వెండి ధరలు రూ.339,927 రికార్డు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. ట్రేడింగ్ సెషన్‌లో వెండి ధరలు రూ.12,638 పెరిగాయి. జనవరి 22న ధరలు తగ్గి రూ.327,289 వద్ద ముగిశాయి. ఆ తర్వాత జనవరి 23న వెండి ధరలు మళ్లీ పుంజుకుని రాకెట్ లాగా దూసుకుపోయాయి.

**మార్కెట్ ఏ స్థాయిలో ముగిసింది?**

దేశ ఫ్యూచర్స్ మార్కెట్ అయిన మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో శుక్రవారం వెండి ధరలు రూ.334,699 వద్ద ముగిశాయి. గురువారం వెండి ధరలు రూ.327,289కి పడిపోయాయి. అంటే శుక్రవారం వెండి ధరలు కిలోగ్రాముకు రూ.7,410 పెరిగి ముగిశాయి. వెండి గతంలో శుక్రవారం రూ.333,333 వద్ద ప్రారంభమైంది. రాబోయే రోజుల్లో వెండి ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతాయని నిపుణులు భావిస్తున్నారు.

**550 గంటల్లో లక్ష పెరుగుదల:**

జనవరి నెలలో 550 గంటల్లో వెండి ధరలు రూ. లక్ష వరకు పెరిగాయి. వెండి ధర ఒక నెలలోపు ఎప్పుడూ రూ. లక్ష పెరుగుదలను చూడలేదు. గణాంకాల ప్రకారం, గత సంవత్సరం చివరి ట్రేడింగ్ రోజున వెండి ధరలు రూ. 2,35,701 వద్ద ముగిశాయి. ఇంతలో జనవరి 23న ట్రేడింగ్ సెషన్?లో ఇది రికార్డు స్థాయిలో రూ. 3,39,9247కి చేరుకుంది. అంటే ఈ కాలంలో వెండి ధరలు రూ. 1,04,226 లేదా 44.22 శాతం పెరిగాయి. అంటే జనవరి 23 రోజుల్లో ప్రతిరోజూ రూ. 4531 పెరుగుదల కనిపించింది.

**ఢిల్లీ బులియన్ మార్కెట్ పరిస్థితి:**

దేశ రాజధాని ఢిల్లీలో వెండి ధరలు శుక్రవారం కిలోగ్రాముకు రూ.9,500 లేదా దాదాపు మూడు శాతం పెరిగి రూ.3,29,500కి (అన్ని పన్నులతో సహా) చేరుకున్నాయి. ఇది మునుపటి ముగింపు ధర కిలోగ్రాముకు రూ.3,20,000గా ఉంది. బుధవారం, స్థానిక బులియన్ మార్కెట్లో వెండి కిలోగ్రాముకు రూ.3,34,300 రికార్డు స్థాయిలో నమోదైంది. ముఖ్యంగా, ఈ నెలలో ఢిల్లీలో వెండి ధర ఇప్పటికే రూ.90,500 పెరిగింది.

**విదేశీ మార్కెట్లలో వెండి ధర వి100 దాటింది:**

ఇదిలా ఉండగా విదేశీ మార్కెట్లలో వెండి ధరలు ఔన్సుకు వి100 దాటాయి. న్యూయార్క్?లోని కామెక్స్ మార్కెట్‌లో శుక్రవారం వెండి ధరలు 5.15 శాతం పెరిగి ఔన్సుకు వి101.33కి చేరుకున్నాయి. స్పాట్ వెండి ధరలు 7.22 శాతం పెరిగి ఔన్సుకు వి103.19కి చేరుకున్నాయి. అలాగే యూరోపియన్ మార్కెట్లో వెండి ధరలు 6.47 శాతం పెరిగి ఔన్సుకు వి87.22కి చేరుకున్నాయి. బ్రిటిష్ మార్కెట్లో వెండి ధరలు 6.15 శాతం పెరిగి ఔన్సుకు వి75.64కి చేరుకున్నాయి. ఇక ప్రస్తుతం జనవరి 24న హైదరాబాద్?లో కిలో వెండి ధర రూ.3,60,100వద్ద ఉండగా, అదే ఢిల్లీ, ముంబైలలో రూ.3,35,000 వద్ద ట్రేడవుతోంది.

# రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్..

### స్పెషల్ రైళ్లు మరికొన్ని రోజులు పొడిగింపు!




సంక్రాంతి పండుగ ముగిసినా రైల్వే ప్రయాణికుల రద్దీ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుల సౌకర్యార్థం వీక్లీ స్పెషల్ రైలు సేవలను మరికొన్ని రోజులు పొడిగించింది. ఫిబ్రవరి వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. సంక్రాంతి పండుగ ముగిసినప్పటికీ రైల్వే ప్రయాణికుల రద్దీ మాత్రం తగ్గలేదు. ఈ రద్దీని దృష్టిలో పెట్టుకొని దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. వివిధ గమ్యస్థానాలకు వెళ్తున్న వీక్లీ స్పెషల్ రైలు సేవలు మరికొన్ని రోజులు పొడిగించింది. ప్రస్తుతం టిక్కెట్లు దొరక్క ఇబ్బంది పడుతున్న వారికి ఈ పొడగింపు ఎంతో ప్రయోజనకరంగా ఉండనుంది. ప్రతి ట్రైన్ 4 ట్రిప్పులు నడవనుంది.

రైలు నంబర్ 07191 కాచిగూడ టు మధురై (సోమవారం) 02.02.2026 నుంచి 23.02.2026
రైలు నంబర్ 07192 మధురై టు కాచిగూడ (బుధవారం) 04.02.2026 నుంచి 25.02.2026
రైలు నంబర్ 07193 హైదరాబాద్ టు కొల్లం (శనివారం) 31.01.2026 నుంచి 21.02.2026
రైలు నంబర్ 07194 కొల్లం టు హైదరాబాద్ (సోమవారం) 02.02.2026 నుంచి 23.02.2026
రైలు నంబర్ 07230 హైదరాబాద్ టు కన్యాకుమారి (బుధవారం) 04.02.2026 నుంచి 25.02.2026
రైలు నంబర్ 07229 కన్నియాకుమారి టు హైదరాబాద్ (శుక్రవారం) 06.02.2026 నుంచి 27.02.2026
రైలు నంబర్ 07219 నరసాపూర్ టు తిరువణ్ణామలై (బుధవారం) 04.02.2026 నుంచి 25.02.2026
రైలు నంబర్ 07220 తిరువణ్ణామలై టు నర్సాపూర్ (గురువారం) 05.02.2026 నుంచి 26.02.2026

### ఎయిర్‌టెల్ ఫ్యామిలీ ప్లాన్ గురించి

# మీకు తెలుసా ఒకే ప్లాన్ ఇద్దరికి!




ఈ ఇన్ఫినిటీ ఫ్యామిలీ ప్లాన్ ముఖ్యంగా జంటలు లేదా చిన్న కుటుంబాలకు అనుకూలంగా ఉంటుంది. ఒకే నెలవారీ బిల్లు అవసరమయ్యే వారికి, ఓటీటీ, క్లౌడ్ స్టోరేజ్ ఫీచర్‌లను కలిపి, గణనీయమైన మొత్తంలో కాలింగ్, డేటాను ఉపయోగించే వారికి, ఈ ప్లాన్ చాలా బాగుంటుంది.. ఎయిర్‌టెల్ ఇన్ఫినిటీ ఫ్యామిలీ పోస్ట్‌పెయిడ్ ప్లాన్ ఒకే ప్లాన్ కింద కుటుంబ సభ్యుడితో కనెక్ట్ అవ్వాలనుకునే వినియోగదారుల కోసం రూపొందించారు. రూ.699 ధరకు ఈ ప్లాన్ ఇద్దరు వ్యక్తుల కోసం. బహుళ కాలింగ్, డేటా, వినోద ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్య విషయం ఏమిటంటే రెండు నంబర్‌లకు ఒకే బిల్లు ఉంటుంది. దీని వలన నిర్వహణ చాలా సులభం అవుతుంది.

పోస్ట్‌పెయిడ్ ఫ్యామిలీ ప్లాన్ ఎందుకు ప్రయోజనకరంగా ఉంటుంది

ఇటీవల ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌ల మధ్య ధర వ్యత్యాసం తక్కువగా మారింది. తరచుగా రీఛార్జ్ చేయవలసిన అవసరం లేనందున పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లు మరింత సౌకర్యవంతంగా ఉంటాయి. నిర్ణీత తేదీలో ఒకే బిల్లు వస్తుంది. అన్ని ప్రయోజనాలను పంచుకోవచ్చు. ఎయిర్‌టెల్ వంటి ప్రధాన టెలికాం ఆపరేటర్లు ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఫ్యామిలీ పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లను అందిస్తున్నాయి.

ఇన్ఫినిటీ ఫ్యామిలీ 699 ఏం అందిస్తుంది?

ఈ ప్లాన్ ఇద్దరు వినియోగదారులకు అంటే ఒక్కో సిమ్ ధర దాదాపు రూ.350. ఇది వేర్వేరు ప్లాన్‌లను కొనుగోలు చేయడం కంటే చౌకగా ఉండవచ్చు. బిల్లింగ్ చేసేటప్పుడు జీఎస్టీ కూడా ఉంటుంది. కాలింగ్ రెండు సిమ్‌లలోని అన్ని నెట్‌వర్క్‌లకు అపరిమిత కాలింగ్, రోజుకు 100 ాామీలను అందిస్తుంది.

డేటా ప్రయోజనాల పూర్తి వివరాలు

ఈ ప్లాన్ ప్రాథమిక వినియోగదారునికి 75జీబీ హై-స్పీడ్ డేటాను అందిస్తుంది. ద్వితీయ వినియోగదారుడు 30జీబీ పొందుతారు. ఎయిర్‌టెల్ అపరిమిత 5జీ డేటాను కూడా అందిస్తుంది. అయితే ఫెయిర్ యూసేజ్ పాలసీ ప్రకారం ఈ పరిమితి 30 రోజులకు 300జీబీగా పరిమితం.

ఓటీటీ, అదనపు ప్రయోజనాలు


ఈ పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌తో ఎయిర్‌టెల్ అనేక ప్రీమియం ఫీచర్లను కూడా అందిస్తుంది. ఇందులో 6 నెలల పాటు అమెజాన్ ప్రైమ్, ఒక సంవత్సరం పాటు జియో హాట్‌స్టార్ మొబైల్ సబ్‌స్క్రిప్షన్, 6 నెలల పాటు 100జీబీ గూగుల్ వన్ క్లౌడ్ స్టోరేజ్ ఉన్నాయి. అదనంగా ఇది ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్ ప్లే ప్రీమియం, ఉచిత హలో ట్యూన్స్, బ్లూ రిబ్బన్ బ్యాగ్, మోసం గుర్తింపు, స్పామ్ హెచ్చరికలు వంటి లక్షణాలను కూడా అందిస్తుంది.

ఈ ప్లాన్ ఎవరికి ఉత్తమమైనది?

ఈ ఇన్ఫినిటీ ఫ్యామిలీ ప్లాన్ ముఖ్యంగా జంటలు లేదా చిన్న కుటుంబాలకు అనుకూలంగా ఉంటుంది. ఒకే నెలవారీ బిల్లు అవసరమయ్యే వారికి, ాు, క్లౌడ్ స్టోరేజ్ ఫీచర్‌లను కలిపి, గణనీయమైన మొత్తంలో కాలింగ్, డేటాను ఉపయోగించే వారికి, ఈ ప్లాన్ చాలా బాగుంటుంది.

# ఇక ఎస్‌బీఐలో ఈ ఉచిత సేవలు బంద్..

### ఛార్జీలు చెల్లించాల్సిందే.. ఫిబ్రవరి 15 నుంచి అమల్లోకి..!




ఈ మార్పులు ముఖ్యంగా వ్యాపారులు, ఫ్రీలాన్సర్లు, చిన్న వ్యాపారాలు లేదా పెట్టుబడిదారులు వంటి వారి బ్యాంకు ఖాతాల నుండి నెలకు అనేకసార్లు నేరుగా ఆన్‌లైన్‌లో పెద్ద మొత్తంలో డబ్బును బదిలీ చేసే వారిపై ప్రభావం చూపుతాయి. వారు ఇప్పుడు..

భారతదేశపు అతిపెద్ద బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఐఎంపిఎస్ (ఇన్‌స్టంట్ మనీ పేమెంట్ సర్వీస్) లావాదేవీ నియమాలను మార్చింది. ఇది ఫిబ్రవరి 15, 2026 నుండి అమలులోకి రానుంది. తన కస్టమర్లకు ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యోనో యాప్ ద్వారా ఐఎంపిఎస్ ద్వారా రూ.5 లక్షల వరకు ఉచిత ఆన్‌లైన్ డబ్బు బదిలీలను అందించింది. అయితే, ఈ ఫీచర్ ఇప్పుడు మార్పుకు లోనవుతోంది. కొన్ని లావాదేవీలకు సర్వీస్ ఛార్జ్ విధిస్తోంది. కొత్త నిబంధనల ప్రకారం, ఎస్‌బిఐ ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ లేదా్ాచీూ ద్వారా రూ.25,000 వరకు పంపడం ఇప్పటికీ ఉచితం. అయితే రూ.25,000 కంటే ఎక్కువ ఏదైనా బదిలీకి సేవా రుసుము చెల్లించాల్సి ఉంటుంది. గతంలో రూ.5 లక్షల వరకు ఎటువంటి ఛార్జీ లేకుండా పంపవచ్చు.

**కొత్త ఫీజు రేట్లు ఏమిటి?**

ఆన్‌లైన్ ఐఎంపిఎస్ బదిలీలకు కొత్త ఛార్జీలు ఈ కింది విధంగా ఉంటాయి: రూ.25,000 నుండి రూ.100,000లకు రూ.2 జీఎస్టీ, రూ.100,000 నుండి రూ.200,000ల వరకు రూ.6 జీఎస్టీ, రూ.200,000 నుండి రూ.500,000 వరకు రూ.10 జీఎస్టీ. ఈ సేవా ఛార్జీలు ప్రతి లావాదేవీపై వర్తిస్తాయి. ఇది ప్రతిరోజూ పెద్ద మొత్తాలను పంపే కస్టమర్‌లను ప్రభావితం చేస్తుంది.

ఎస్‌బిఐ శాఖలకు ఐఎంపీఎస్ ఛార్జీలలో మార్పు లేదు:

ఈ మార్పు ఆన్‌లైన్ ఐఎంపిఎస్ బదిలీలకు మాత్రమే వర్తిస్తుందని గమనించాలి. మీరు బ్యాంక్ బ్రాంచ్ ద్వారా ఐఎంపిఎస్ బదిలీ చేస్తే, రుసుములు మారవు. బ్రాంచ్ ద్వారా చేసే ఐఎంపిఎస్ బదిలీలకు పాత ఛార్జీలు రూ.2 నుండి రూ.20 జీఎస్టీవరకు అలాగే ఉంటాయి.

**ఏ ఖాతాలకు ఛార్జీ ఉండదు?**

ఎస్‌బిఐ కొన్ని ఖాతాలకు దీని నుండి మినహాయింపు ఇచ్చింది. ఈ ఖాతాల కస్టమర్లకు బ్యాంక్ ఇప్పటికీ ఉచిత ఐఎంపిఎస్ బదిలీలను అందించవచ్చు. వీటిలో డిస్‌సి, పిఎంఎస్‌పి, ఐసిఎస్‌పి, సిజిఎస్‌పి, పిఎస్‌పి, ఆర్‌ఎస్‌పి, శౌర్య ఫ్యామిలీ పెన్షన్, ఎస్బిఐ రిష్టే ఫ్యామిలీ సేవింగ్స్ అకౌంట్ వంటి కొన్ని జీతం, పొదుపు ఖాతాలు ఉన్నాయి. ఈ ఖాతాల కస్టమర్లకు కొత్త ఛార్జీల నుండి మినహాయింపు ఉండవచ్చు.

రోజువారీ ఐఎంపిఎస్ బదిలీ పరిమితి అలాగే ఉంది:

కొత్త నియమం ఉన్నప్పటికీ ఎస్‌బిఐ రోజువారీ ఐఎంపిఎస్ పరిమితిని మార్చలేదు. ఐఎంపిఎస్ ద్వారా వినియోగదారులు రోజుకు రూ.5 లక్షల వరకు బదిలీ చేయవచ్చు. ఈ పరిమితి అలాగే ఉంటుంది. ఐఎంపిఎస్ తక్షణమే డబ్బును బదిలీ చేస్తుంది. లావాదేవీలను తిరిగి పొందలేము కాబట్టి, లబ్ధిదారుల వివరాలను జాగ్రత్తగా తనిఖీ చేయాలని బ్యాంక్ కస్టమర్లకు సలహా ఇస్తుంది.

**మార్పు ఎలాంటి ప్రభావం చూపుతుంది?**

ఈ మార్పులు ముఖ్యంగా వ్యాపారులు, ఫ్రీలాన్సర్లు, చిన్న వ్యాపారాలు లేదా పెట్టుబడిదారులు వంటి వారి బ్యాంకు ఖాతాల నుండి నెలకు అనేకసార్లు నేరుగా ఆన్‌లైన్‌లో పెద్ద మొత్తంలో డబ్బును బదిలీ చేసే వారిపై ప్రభావం చూపుతాయి. వారు ఇప్పుడు చిన్న రుసుమును కూడా వసూలు చేస్తారు. ఇది నెలవారీ ఖర్చులను కొద్దిగా పెంచుతుంది. అయితే, ఈ సేవను తక్కువ తరచుగా అవసరమయ్యే లేదా రూ.25,000 కంటే తక్కువ బదిలీ చేసే కస్టమర్‌లపై పెద్దగా ప్రభావం ఉండదు.

# ఎల్‌ఐసీలో రోజుకు రూ.150 పెట్టుబడి పెడితే రూ.19 లక్షలు వస్తాయి..




లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో రకరకాల ప్లాన్స్ ఉన్నాయి. రోజు వారీగా పెట్టుబడి పెట్టినట్లయితే మెచ్యూరిటీ సమయానికి లక్షలాది రూపాయలను కూడబెట్టుకోవచ్చు. అయితే పిల్లలపై అనేక పాలసీలు అందుబాటులో ఉన్నాయి. వారి ప్రయోజనాల కోసం అద్భుతమైన పాలసీని తీసుకోవచ్చు.. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వివిధ ఆదాయ వర్గాలకు రక్షణ, పొదుపు రెండింటినీ అందించడానికి వివిధ పథకాలను అందిస్తుంది. అలాంటి ఒక ఎల్ఐసి పాలసీ గురించి తెలుసుకుందాం. ఈ ఎల్ఐసి పాలసీ పేరు ఎల్ఐసి న్యూ చిల్డ్రన్ మనీ బ్యాక్ ప్లాన్. దీనిలో ప్రతిరోజూ రూ. 150 ఆదా చేయడం ద్వారా మీరు ఒక నిర్దిష్ట కాలం తర్వాత రూ.19 లక్షల నిధిని కూడబెట్టుకోవచ్చు. ఈ పథకం మీ పిల్లల చదువుకు నిధులు సమకూర్చడంలో సహాయపడుతుంది. ఇది నాన్-లింక్డ్, పార్టిసిపేటింగ్ ప్లాన్. ఇది మీ బిడ్డ 0-12 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నప్పుడు పెట్టుబడి పెట్టడం ప్రారంభించడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. మీరు మీ పిల్లల వయస్సు నుండి ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం ప్రారంభించి ప్రతిరోజూ రూ.150 డిపాజిట్ చేస్తే మీకు నెలకు సుమారు రూ.4,500 జమ అవుతుంది. ఒక సంవత్సరం తర్వాత మీ డబ్బు సుమారు రూ.55,000 వరకు పెరుగుతుంది. మీరు ఈ మొత్తాన్ని 25 సంవత్సరాలు పెట్టుబడి పెట్టడం కొనసాగిస్తే, ఈ మొత్తం రూ.1.4 మిలియన్లకు చేరుకుంటుంది. బోనస్‌లు, మెచ్యూరిటీని జోడించిన తర్వాత ఈ మొత్తం సుమారు రూ.1.9 మిలియన్లు అవుతుంది. ఈ ఎల్ఐసి పథకం కింద ప్రీమియం చెల్లింపు సులభం. మీరు దీన్ని నెలవారీ, త్రైమాసిక, అర్ధ వార్షిక లేదా వార్షికంగా చెల్లించవచ్చు. ఇది మీ బడ్జెట్, ఆదాయానికి అనుగుణంగా పెట్టుబడి పెట్టడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. ఈ పథకం కింద మీ పిల్లలు ఒక నిర్దిష్ట వయస్సు తర్వాత మనీ-బ్యాక్ ప్రయోజనాలను పొందుతారు. మీ బిడ్డకు 18, 20, 22, 25 సంవత్సరాల వయస్సు వచ్చినప్పుడు పెట్టుబడి పెట్టిన మొత్తంలో కొంత భాగాన్ని మనీ-బ్యాక్ ప్రయోజనాలుగా తిరిగి ఇస్తారు. 18, 20, 22 సంవత్సరాల వయస్సులో హామీ ఇచ్చిన మొత్తాన్ని తిరిగి చెల్లిస్తారు. 25 సంవత్సరాల వయస్సులో హామీ ఇచ్చిన మొత్తంలో 40% బోనస్ అందుతుంది.

# ఇండిగోపై చర్యలు చేపట్టిన ప్రభుత్వం..




దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ అయిన ఇండిగో, దేశీయ విమానాశ్రయాలలో 700 కి పైగా స్లాట్‌లను వదులుకుంది. భారత విమానయాన నియంత్రణ సంస్థ డిజిసిఎ కఠినమైన చర్య తరువాత, ఎయిర్‌లైన్ తన శీతాకాలపు విమానాలను తగ్గించుకోవాలని ఆదేశించింది. గత సంవత్సరం డిసెంబర్ ప్రారంభంలో సంభవించిన భారీ అంతరాయం తర్వాత ఈ నిర్ణయం వెలువడింది. పొగమంచు, ఇతర కారకాలు గణనీయమైన విమాన ఆలస్యాలకు కారణమయ్యాయి. ప్రయాణీకులు విమానాశ్రయాలలో గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. వేలాది విమానాలు రద్దు అయ్యాయి. డిసెంబర్ 3నుండి 5 మధ్య, సుమారు 2,507 ఇండిగో విమానాలు రద్దు చేయడం జరిగింది. 1,852 విమానాలు ఆలస్యం అయ్యాయి, ఇది దేశవ్యాప్తంగా 3,00,000 మందికి పైగా ప్రయాణికులపై ప్రభావం చూపింది. ఈ అంతరాయం నేపథ్యంలో, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ కఠినమైన చర్యలు తీసుకుంది. ఇండిగో శీతాకాల షెడ్యూల్‌ను 10 శాతం తగ్గించింది. దీని కారణంగా ఇండిగో విమానయాన సంస్థ తన కొన్ని సేవలను రద్దు చేయాల్సి వచ్చింది. ఈ ఆదేశాన్ని పాటిస్తూ, ఇండిగో ఇప్పుడు 717 ఉచిత స్లాట్‌ల జాబితాను మంత్రిత్వ శాఖకు సమర్పించింది. స్లాట్ అంటే విమానాశ్రయంలో విమానం ల్యాండింగ్, బయలుదేరడానికి కేటాయించిన నిర్ణీత సమయం. ఇండిగో ఖాళీ చేసిన స్లాట్లలో అత్యధిక వాటా దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో ఉంది. 717 స్లాట్లలో 364 ఆరు ప్రధాన మెట్రో విమానాశ్రయాలలో ఉన్నాయని సూచిస్తున్నాయి. ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్. వీటిలో, హైదరాబాద్ - బెంగళూరు అత్యధిక సంఖ్యలో స్లాట్‌లను కలిగి ఉన్నాయని చెబుతున్నారు. జనవరి నుండి మార్చి వరకు ఈ స్లాట్‌లను ఖాళీ చేశారు. ఈ పరిస్థితిని పరిష్కరించడానికి, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వెంటనే స్పందించింది. ఇతర విమానయాన సంస్థల నుండి దరఖాస్తులను కోరింది. ప్రయాణీకులకు అసౌకర్యాన్ని నివారించడానికి ఇండిగో ఖాళీ చేసిన స్లాట్‌లను ఇతర విమానయాన సంస్థలు ఉపయోగించుకోవాలని ప్రభుత్వం కోరుతోంది. అయితే, ఈ కొత్త స్లాట్‌లను పొందడానికి ఏ విమానయాన సంస్థ కూడా దాని ప్రస్తుత మార్గాలను మూసివేయకూడదని మంత్రిత్వ శాఖ స్పష్టంగా పేర్కొంది. ప్రభుత్వం ఇతర విమానయాన సంస్థలను ఆహ్వానించినప్పటికీ, విమానయాన నిపుణులు కంపెనీలు పెద్దగా ఆసక్తి చూపకపోవచ్చని భావిస్తున్నారు. దీనికి రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటిది, నెట్‌వర్క్ ప్లానింగ్, కొత్త మార్గాలను ప్రారంభించడం అనేది సుదీర్ఘమైన ప్రక్రియ. అంత త్వరగా సాధించడం కష్టం. కొత్త మార్గాన్ని ప్రారంభించి, ఒకటి లేదా రెండు నెలల తర్వాత దానిని మూసివేయడం ఆచరణాత్మకం కాదు. మరో ప్రధాన కారణం ఏమిటంటే, ఖాళీ స్లాట్‌లలో ఎక్కువ భాగం "రెడ్-ఐ" విమానాల కోసం కేటాయించనవి. ఇవి రాత్రి ఆలస్యంగా లేదా తెల్లవారుజామున నడిచే విమానాలు. ప్రయాణీకులు సాధారణంగా ఈ సమయాల్లో ప్రయాణించకూడదని ఇష్టపడతారు. కాబట్టి విమానయాన సంస్థలు ఈ స్లాట్‌లను తక్కువ లాభదాయకంగా భావిస్తాయి. ఈసారి విమానయాన సంస్థల ఏకపక్ష వైఖరిపై డిజిసిఎ కఠిన వైఖరి తీసుకుంటున్నట్లు కనిపిస్తోంది. స్లాట్ కోతలతో పాటు, నియంత్రణ సంస్థ జనవరి 17న కార్యాచరణ లోపాల కారణంగా ఇండిగోపై రూ. 22.20 కోట్ల భారీ జరిమానా విధించింది. ఎయిర్‌లైన్ సిఇవో పీటర్ ఎల్బర్స్‌కు కూడా హెచ్చరిక జారీ చేశారు. విషయం అక్కడితో ముగియలేదు. డిజిసిఎ కూడా ఇండిగోను రూ. 50 కోట్ల బ్యాంక్ గ్యారెంటీని డిపాజిట్ చేయాలని ఆదేశించింది.

# 3 లక్షలకు పైగా స్కూటర్ల రీకాల్.. ఎందుకు?

కొన్ని స్కూటర్లను కంపెనీలు రీకాల్ చేస్తుంటాయి. అంటే కంపెనీ నుంచి విడుదలైన స్కూటర్లలో ఏదైనా సాంకేతిక లోపం, ఇతర భద్రతా లోపాలు ఉన్నట్లయితే వాటిని గుర్తించి వెనక్కి తీసుకుని ఉచితంగా సరి చేసి ఇస్తుంటుంది. ఇప్పుడు ఓ కంపెనీ కూడా 3 లక్షలకుపైగా స్కూటర్లను రీకాల్ చేసింది. ఇందులో మీ స్కూటర్ ఉందా? తనిఖీ చేసుకోండి.. యమహా 300,000 కంటే ఎక్కువ 125సిసి హైబ్రిడ్ స్కూటర్లను రీకాల్ చేసింది. వీటిలో రాయ్ జెడ్ఆర్ 125 ఎఫ్ఐ హైబ్రిడ్, ఫాసినో 125 ఎఫ్ఐ హైబ్రిడ్ స్కూటర్లు ఉన్నాయి. ఈ రీకాల్ మే 2, 2024- సెప్టెంబర్ 3, 2025 మధ్య తయారు చేసిన స్కూటర్లకు వర్తిస్తుంది. యమహా దీనిని స్వచ్ఛంద రీకాల్‌గా అభివర్ణించింది. అంటే వినియోగదారుల భద్రతను నిర్ధారించడానికి కంపెనీ ఈ చర్య తీసుకుంది.

**మీ మోడల్‌ను ఎలా కనుగొనాలి?**

రీకాల్ నోటీసు ప్రకారం.. ప్రభావిత స్కూటర్లకు ముందు బ్రేక్ కాలిపర్‌లో సమస్య ఉంది. కొన్ని పరిస్థితులలో ముందు బ్రేక్ కాలిపర్ సరిగ్గా పనిచేయకపోవచ్చు. ఈ సమస్య ప్రతి స్కూటర్?లో కనిపించకపోవచ్చు. ఇది తీవ్రమైన భద్రతా సమస్యగా పరిగణిస్తోంది కంపెనీ. అందువల్ల యమహా మొత్తం 306,635 స్కూటర్‌లను రీకాల్ కింద చేర్చింది. ఈ స్కూటర్లన్నింటినీ సర్వీస్ సెంటర్‌లో తనిఖీ చేస్తారు. అలాగే అవసరమైన విడిభాగాలను ఉచితంగా భర్తీ చేస్తారు. అనుకూలమైన సేవను నిర్ధారించుకోవడానికి సర్వీస్ సెంటర్‌ను సందర్శించే ముందు అపాయింట్‌మెంట్ షెడ్యూల్ చేసుకోవాలని కంపెనీ వినియోగదారులకు సలహా ఇస్తుంది.

**రీకాల్ ప్రచారం:**

తమ స్కూటర్ రీకాల్ పరిధిలోకి వస్తుందో లేదో తెలుసుకోవడానికి వినియోగదారులు యమహా ఇండియా వెబ్‌సైట్‌లోని "వాలంటరీ రీకాల్ క్యాంపెయిన్" పేజీని సందర్శించవచ్చు. ఇక్కడ స్కూటర్ ఛాసిస్ నంబర్‌ను నమోదు చేయడం ద్వారా రీకాల్ స్థితిని తనిఖీ చేయవచ్చు. అదనంగా వినియోగదారులు తమ అధీకృత యమహా షోరూమ్‌ను సంప్రదించవచ్చు లేదా అందించిన టోల్-ఫ్రీ నంబర్, ఇమెయిల్ ద్వారా ఆన్‌లైన్ సహాయం పొందవచ్చు.



**125సీసీ హైబ్రిడ్ స్కూటర్:**

యమహా నుండి వచ్చిన ఈ 125సిసి హైబ్రిడ్ స్కూటర్లు 125సిసి ఎయిర్-కూల్డ్ ఎస్ఒహెచ్‌సి ఇంజిన్‌తో శక్తిని కలిగి ఉంటాయి. ఇది 8.2 పిఎస్ శక్తిని, 10.3 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజిన్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌కు జతచేసింది. పెట్రోల్ ఇంజిన్ బ్యాటరీని ఛార్జ్ చేసే స్మార్ట్ మోటార్ జనరేటర్ సిస్టమ్‌తో జత చేసింది. హైబ్రిడ్ సెటప్ పవర్ అసిస్ట్ సిస్టమ్ ద్వారా స్థిరమైన టార్క్‌ను అందిస్తుంది. స్కూటర్ పవర్ అవుట్‌పుట్‌ను పెంచుతుంది.

**వై-కనెక్ట్ కనెక్టివిటీ ఫీచర్:**

రెండు స్కూటర్లు 12-అంగుళాల ముందు, 10-అంగుళాల వెనుక చక్రాలపై ట్యూబ్‌లెస్ టైర్లతో (90/90 ముందు, 110/90 వెనుక) నడుస్తాయి. సస్పెన్షన్ ముందు భాగంలో టెలిస్కోపిక్ ఫోర్క్, వెనుక భాగంలో యూనిట్ స్వింగ్‌ఆర్మ్ ఉంటాయి. బ్రేకింగ్‌ను ముందు భాగంలో 190 ఎఎ డిస్క్, వెనుక భాగంలో డ్రమ్ బ్రేక్ ద్వారా నిర్వహిస్తారు. ఇంకా రెండు స్కూటర్లలో వై-కనెక్ట్ కనెక్టివిటీ, యుఎస్‌బి ఛార్జింగ్ పోర్ట్ ఉన్నాయి. ధర రేయ్‌జెడ్ఆర్ 125 డిస్క్ వేరియంట్ రూ. 80,900 (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతుంది. అయితే ఫాస్కినో 125 డిస్క్ వేరియంట్ రూ. 87,100 (ఎక్స్-షోరూమ్)కు అందుబాటులో ఉంది.

## ప్రసవం కోసం

# నరకయాతన..

**అడవిలో 6 కి.మీ. నడిచెళ్లిన నిండుగర్భిణి! అంతలో పెను విషాదం**



ఓ నిండు గర్భిణీకి పురిటి నొప్పులు వచ్చాయి. గత్యంతరంలేక టౌన్‌లో ఉన్న ఆస్పత్రికి వెళ్లవల్సి వచ్చింది. అయితే ఆమె చేసిన సాహసం అంతాఇంతాకాదు. ఏకంగా 6 కిలోమీటర్ల అవతల ఉన్న ఆస్పత్రికి నడుచుకుంటూ వెళ్లి సొమ్మసిల్లింది. వైద్యులు పరుగున వచ్చి చికిత్స అందించేలోపే ఆ నిండు గర్భిణీ.. ఆ ఊరికి రోడ్లు లేవు. వాహనాలు రావు. కనీసం ఓ చిన్న ఆస్పత్రి అయినా లేదు. ఇంతలో నిండు గర్భిణీకి పురిటి నొప్పులు వచ్చాయి. గత్యంతరంలేక టౌన్‌లో ఉన్న ఆస్పత్రికి వెళ్లవల్సి వచ్చింది. అయితే ఆమె చేసిన సాహసం అంతాఇంతాకాదు. ఏకంగా 6 కిలోమీటర్ల అవతల ఉన్న ఆస్పత్రికి నడుచుకుంటూ వెళ్లి సొమ్మసిల్లింది. వైద్యులు పరుగున వచ్చి చికిత్స అందించేలోపే ఆ నిండు గర్భిణీ.. తన కడుపులో బిడ్డతో సహా కన్నుమూసింది. ఈ హృదయవిదారక ఘటన భోపాల్‌లోని గడ్చిరోలీలో శుక్రవారం (జనవరి 2) చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. మహారాష్ట్రలోని గడ్చిరోలీకి రోడ్డు మార్గం, సరిగ్గా వైద్య సదుపాయాలు కూడా లేవు. అక్కడి ఎటపల్లి తాలూకాలోని ఆల్దండి టోలో గ్రామానికి చెందిన ఆశా సంతోష్ కిరంగ (24) తొమ్మిది నెలల నిండు గర్భిణి. ఆ స్వగ్రామంలో రోడ్డు మార్గతోపాటు వైద్య సదుపాయాలు కూడా లేవు. దీంతో ఆమె డెలివరీ కోసం తన భర్తతో కలిసి అడవి మార్గం గుండా ప్రయాణించింది. అలా దాదాపు 6 కి.మీలు నడుచుకుంటూ జనవరి 1వ తేదీన వెళ్లారు. పక్క ఊరిలో ఉన్న తన అక్క ఇంటికి చేరుకుంది. ఈ క్రమంలో జనవరి 2వ తేదీన ఆమెకు పురిటి నొప్పులు వచ్చాయి. కుటుంబసభ్యులు వెంటనే అంబులెన్స్?లో హెడ్రిలోని కాళీ అమ్మాల్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు సిజేరియన్ ఆపరేషన్ చేయాలని నిర్ణయించినప్పటికీ, అప్పటికి చాలా ఆలస్యమైంది. అప్పటికే తీవ్ర రక్తస్రావమవడంతో కడుపులోనే శిశువు మరణించింది. రక్తపోటు పెరగడంతో మహిళ కూడా కొద్దిసేపటికే మరణించింది. ఈ ఘటనపై గడ్చిరోలి జిల్లా ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రతాప్ షిండేను సంప్రదించగా.. ఆ మహిళ ఆశా కార్యకర్తల ద్వారా నమోదు చేయబడిందని చెప్పారు. ఆకస్మిక ప్రసవ నొప్పులు ఎక్కువగా నడవడం వల్ల వచ్చి ఉండవచ్చు. వైద్యులు ఆమెను కాపాడటానికి ప్రయత్నించారు. కానీ అప్పటికే ఆలస్యమైంది. తల్లీబిడ్డ మృతిచెందారు. ఈ విషయంపై దర్యాప్తు చేస్తున్నామని ఆయన అన్నారు.

# అడవి బిడ్డల అద్భుత పండుగ..

## గ్రామస్తుల ఐక్యతను చాటిచెప్పే వేడుక ప్రత్యేకతలివే..



ఏజెన్సీలో పండగైనా.. ఉత్సవమైనా ప్రత్యేకతే.. సాంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ సంబరాలు చేసుకుంటారు అడవి బిడ్డలు. తెలుగు ప్రజలంతా సంక్రాంతి ఘనంగా జరుపుకుంటే.. ఆ సంక్రాంతి ముగింపు కూడా ఉత్సవంలా చేసుకున్నారు గిరిజనులు. సరదాగా సహపంక్తి భోజనాలు చేశారు. బుడియాల విచిత్ర వేషధారణతో సందడే సందడి.. పాడేరు ఏజెన్సీలో జరిగిన గొట్టి పండుగ విశేషాల గురించి తెలుసుకుందాం.. ప్రాంతాలకు తగ్గట్టుగా గిరిజనులు తమ సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తుంటారు. పండుగలు ఉత్సవాల్లో సందడిగా పాల్గొంటారు. ఇక అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీ సంక్రాంతి ముగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సహపంక్తి భోజనాలు చేసి సరదాగా ఆడి పాడారు. సంక్రాంతి సంబరాల ముగింపులో గొట్టి పండుగది ప్రత్యేకత సంతరించుకుంటుంది. ఎందుకంటే పండుగ పూట ఎవరి ఇళ్లల్లో వాళ్లు బంధువులు సన్నిహితులతో సరదాగా గడిపితే.. సంక్రాంతి ముగిశాక చేసుకునే గొట్టి పండుగలో గ్రామస్తులంతా కలిసి సంబరాలు చేసుకుంటారు. ఒక్కచోట చేరి ఒకే వేదికపైకి వచ్చి.. సరదాగా గడుపుతామని పాత పాడేరు కు చెందిన శంకరరావు, అప్పలమ్మ తెలిపారు. గొట్టి పండుగలో సహ పంక్తి భోజనాలకు కూడా ఓ ప్రత్యేకత ఉంది. గ్రామస్తులంతా గ్రామాల్లోని షాపుల వద్దకు వెళ్లి బియ్యం, ఇతర వస్తువులు సేకరిస్తారు. వారికి దినుసులు ఇవ్వడంలో కూడా ఆసక్తి చూపుతుంటారు దుకాణదారులు. విచిత్ర వేషధారణలతో.. బుడియాలు పాటలు పాడుతూ సందడి చేస్తూ ఊరంతా తిరుగుతారు. వచ్చిన దాంతో గ్రామ చావడి, పొలిమేరలో వంటలు చేస్తారు. వాటినే గ్రామస్తులంతా ఒక్కచోట చేరి సరదాగా భోజనం చేస్తామని కోటిబాబు చెప్పారు. అదే సమయంలో.. గొట్టి పండగ సందర్భంగా అందరూ కలిసి ఒక చోట కూర్చుని సమావేశమవుతారు. ఆ ఏడాది గ్రామానికి కావలసిన తలారి, పశువుల కాపరిని కూడా ఎన్నుకుంటారు. గొట్టి అంటే మాట్లాడుకోవడం అని అర్థం. ఆ రోజంతా గ్రామస్తులంతా ఒక్కచోట చేరి గ్రామం కోసం కలిసి మాట్లాడుకోవడాన్ని పండగలా జరుపుకుంటారు. దాన్నే గొట్టి పండగ అంటారు. చూశారు కదా సంక్రాంతి ఎంత ఆనందంగా ఆరంభమవుతుందో.. అంతే ఆనందంగా ముగింపు కూడా ఒక ఉత్సవంలో నిర్వహిస్తారు పాడేరు ఏజెన్సీలో అడవి బిడ్డలు.

# ఉసిరికాయ వారికీ మస్త్ డేంజర్..

## తింటే ఇక అంతే సంగతి!



ఉసిరి కాయ మన శరీరానికి అన్ని రకాలుగా మేలు చేస్తుంది కానీ, అతిగా తీసుకుంటే అనారోగ్య సమస్యలు వస్తాయి. ముఖ్యంగా అలాంటి సమస్యలతో బాధ పడేవారు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. మరి, ఈ ఉసిరిని ఎవరు తీసుకోకూడదో ఇక్కడ చూద్దాం. ఉసిరికాయలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, వీటిని రాత్రి వేళలో తీసుకుంటే సరిగా జీర్ణం కాక కొత్త సమస్యలు వస్తాయి. ఇది నరాల వ్యవస్థ ను యాక్టీవేట్ చేసి బ్లడ్ ఎక్కువగా ఫ్లో అయ్యి నరాలు గట్టిగా అయ్యేలా చేస్తుంది. దీంతో నిద్ర లేమి సమస్యలు మొదలవుతాయి. ఒక వేళ మీరు తీసుకోవాలనుకుంటే రాత్రి సమయంలో తీసుకోకండి. మనలో చాలామంది డీ హైడ్రేషన్ సమస్యతో బాధ పడుతుంటారు. అలాంటి వారికి ఉసిరికాయ డేంజర్ అని నిపుణులు చెబుతున్నారు. దీనిని తినడం వలన ఆ సమస్య ఇంకా పెరుగుతుంది. కాబట్టి, వాళ్లు దీనిని తినకపోవడమే మంచిది. కడుపు సంబంధిత సమస్యలతో బాధ పడేవారు ఉసిరికాయను తినకూడదని నిపుణులు చెబుతున్నారు. విటమిన్ సి ఎక్కువగా దొరికే ఉసిరిలో ఆమ్లం అధికంగా ఉంటుంది. దీనిని రోజూ తీసుకుంటే పొట్టలో అల్సర్లు వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి , కడుపు నొప్పి ఉన్న వారు ఉసిరిని మితంగా తీసుకోవాలి. ప్రెగ్నెంట్ మహిళలు , పాలిచ్చే తల్లులు ఉసిరితో చాలా జాగ్రత్తగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. గర్భంతో ఉన్న ఆడవాళ్ళు ఉసిరిని తింటే అది నేరుగా జీర్ణక్రియ పై ప్రభావం చూపుతుంది. దీని వలన వారికీ విరోచనాలు అయ్యే ప్రమాదం ఉంది. గ్యాస్ట్రిక్ సమస్యలతో బాధపడే వారు ఉసిరి కాయను తినకపోవడమే మంచిది. ఎందుకంటే, ఇది కడుపులో యాసిడ్ పెంచి గ్యాస్ సమస్యను మరింత ఎక్కువయ్యేలా చేస్తుంది.




# పాము కాటేసిందనీ..

**బతికుండగానే చొక్కా జేబులో వేసుకుని ఆస్పత్రికి వెళ్లిన పెద్ద మనిషి! ఆ తర్వాత**

ఓ ఆటో డ్రైవర్‌ను పాము కాటేసింది. అంతే అతగాడు దాన్ని అమాంతం పట్టి బతికుండగానే చొక్కాలో వేసుకున్నాడు. అనంతరం పాముతోపాటు చకచకా దగ్గరిలోని ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాడు. అయితే అక్కడ డాక్టర్లు అతగాడిని కనీసం పట్టించుకోలేదు. 'పాము కరిచింది బాబోయ్..' అన్నా కనీసం ఎవరూ స్పందించకపోవడంతో చిర్రెత్తుకొచ్చి రోడ్డెక్కి నానా హంగామా చేశాడు. ఈ విచిత్ర ఘటన ఉత్తరప్రదేశ్‌లోని మధురలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. యూపీలో మథురలో ఈ-రిక్షా నడిపే దీపక్ (39) అనే డ్రైవర్‌ను ఓ పాము కాటేసింది. అయితే అతను వెంటనే చికిత్స కోసం సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాడు. అక్కడ తనను పామును కాటు వేసిందని, చికిత్స చేయాలని అడిగాడు. అయితే అక్కడి వైద్య సిబ్బంది యాంటీ-విష చికిత్స కోసం కాసేపు వేచి ఉండాలని సూచించారు. దీంతో అతడు ప్రశాంతంగా తన చొక్కా జేబులో పామును పెట్టుకుని అరగంట సేపు కూర్చున్నాడు. అయితే ఎవరూ దీపక్‌ని పట్టించుకోకపోవడంతో కోపం నషాలానికి అంటింది.

తనకు చికిత్స చేయడం లేదని గోల చేశాడు. అయితే అక్కడి సిబ్బందిలో ఒకరు వచ్చి అతన్ని ఏం పాము కాటేసిందని అడిగారు. ఆ పాము ఎక్కడుందని ప్రశ్నించారు. దీంతో దీపక్ తన షర్ట్‌లో దాచిపెట్టిన బతికున్న పామును తీసి చూపించాడు.

క్రీడా వాయిస్

# సన్‌రైజర్స్ నయా రికార్డ్..




సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ జట్టు తన తిరుగులేని ఆధిపత్యాన్ని చాటుతోంది. వరుసగా నాలుగోసారి ఫైనల్‌కు చేరుకుని ఈ లీగ్‌లో తామే కింగ్ అని నిరూపించుకుంది. శుక్రవారం జరిగిన రెండో క్వాలిఫైయర్ మ్యాచ్‌లో పార్ల్ రాయల్స్‌ను మట్టికరిపించి టైటిల్ వేటలో నిలిచింది. ఈ అద్భుత విజయాన్ని చూసి సన్‌రైజర్స్ యజమాని కావ్య మారన్ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. స్టేడియంలోనే ఆమె గెంతులేస్తూ తన సంతోషాన్ని పంచుకున్నారు. దక్షిణాఫ్రికా గడ్డపై జరుగుతున్న టీ20 లీగ్‌లో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ అజేయ శక్తిగా ఎదుగుతోంది. జనవరి 23, శుక్రవారం జరిగిన క్వాలిఫైయర్-2 మ్యాచ్‌లో పార్ల్ రాయల్స్‌ను 7 వికెట్ల తేడాతో చిత్తు చేసి ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. ఇప్పటికే రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన సన్‌రైజర్స్, వరుసగా నాలుగోసారి ఫైనల్‌కు చేరడం ఒక రికార్డు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఎంత బలంగా ఉంటుందో, సౌతాఫ్రికా లీగ్‌లో సన్‌రైజర్స్ అంతటి ఆధిపత్యాన్ని కనబరుస్తోంది.ఈ మ్యాచ్‌లో 21 ఏళ్ల యువ ఆల్‌రౌండర్ జేమ్స్ కోల్స్ సన్‌రైజర్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. మొదట బ్యాటింగ్ చేసిన పార్ల్ రాయల్స్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి కేవలం 117 పరుగులు మాత్రమే చేయగలిగింది. సన్‌రైజర్స్ బౌలర్ ముత్తుస్వామి 3 వికెట్లతో కివీస్ బ్యాటర్లను వణికించగా, కోల్స్ పొదుపుగా బౌలింగ్ చేసి ఒక వికెట్ తీశాడు. అనంతరం 118 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ 50 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కాస్త తడబడింది. అయితే ఐదో నంబర్‌లో వచ్చిన జేమ్స్ కోల్స్ కేవలం 19 బంతుల్లోనే 45 పరుగులు (4 ఫోర్లు, 3 సిక్సర్లు) బాది మ్యాచ్‌ను కేవలం 11.4 ఓవర్లలోనే ముగించేశాడు. జట్టు విజయం ఖాయం కాగానే వీఐపీ బాక్స్‌లో ఉన్న కావ్య మారన్ ఆనందంతో ఉప్పొంగిపోయారు. స్టేడియంలో గెంతులేస్తూ తన సంతోషాన్ని వ్యక్తం చేసిన ఆమె, వెంటనే పక్కనే ఉన్న తన తండ్రి, సన్ గ్రూప్ అధినేత కళానిధి మారన్?ను ఆప్యాయంగా హత్తుకున్నారు. సాధారణంగా కళానిధి మారన్ మ్యాచ్?లకు రావడం చాలా అరుదు, కానీ ఈ కీలక పోరును చూడటానికి ఆయన రావడమే కాకుండా, తన కుమార్తె పడుతున్న ఆరాటాన్ని, జట్టు సాధించిన విజయాన్ని చూసి మురిసిపోయారు. ఈ ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. గత మూడు సీజన్లలో ఫైనల్స్ ఆడి రెండుసార్లు ట్రోఫీ గెలిచిన సన్‌రైజర్స్, ఈసారి కూడా టైటిల్ గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని పట్టుదలతో ఉంది. జట్టులో సీనియర్లతో పాటు యువ ఆటగాళ్లు కూడా ఫామ్‌లో ఉండటం కావ్యా మారన్ నమ్మకాన్ని రెట్టింపు చేస్తోంది. దక్షిణాఫ్రికా లీగ్‌లో తన జట్టు సాధిస్తున్న విజయాలు చూసి ఐపీఎల్ సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్యాన్స్ కూడా ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇదే ఊపును ఫైనల్‌లోనూ కొనసాగించి మూడోసారి టైటిల్ గెలవాలని సన్‌రైజర్స్ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# ఇండియా బ్యాటర్ల దెబ్బకు వణికిపోయిన సాంట్నర్..

## భారత్‌ను ఓడించాలంటే అదొక్కటే మార్గమట





రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో టీ20లో టీమిండియా సృష్టించిన విధ్వంసానికి న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ దిమ్మతిరిగిపోయింది. 209 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ కేవలం 15.2 ఓవర్లలోనే ఊదేయడం చూసి సాంట్నర్ షాక్‌కు గురయ్యాడు. రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో టీ20లో టీమిండియా సృష్టించిన విధ్వంసానికి న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ దిమ్మతిరిగిపోయింది. 209 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ కేవలం 15.2 ఓవర్లలోనే ఊదేయడం చూసి సాంట్నర్ షాక్‌కు గురయ్యాడు. మ్యాచ్ అనంతరం అతను చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. భారత్‌ను ఓడించాలంటే ఎంత స్కోరు చేయాలని అడిగిన ప్రశ్నకు సాంట్నర్ ఇచ్చిన సమాధానం నవ్వులు పూయిస్తూనే, టీమిండియా పవర్‌ను చాటిచెబుతోంది. టీమ్ ఇండియా బ్యాటర్ల విధ్వంసకర బ్యాటింగ్ తీరు చూస్తుంటే ప్రత్యర్థి కెప్టెన్లకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. రాయ్‌పూర్ వేదికగా శుక్రవారం (జనవరి 23) జరిగిన రెండో టీ20లో న్యూజిలాండ్ మొదట బ్యాటింగ్ చేసి 6 వికెట్ల నష్టానికి 208 పరుగుల భారీ స్కోరు సాధించింది. సాధారణంగా ఏ టీ20 మ్యాచ్‌లోనైనా 209 పరుగుల లక్ష్యం అంటే అది కొండంత స్కోరు. కానీ టీమిండియా మాత్రం ఆ లక్ష్యాన్ని ఒక ఆట ఆడుకుంది. ఓపెనర్లు సంజు శాంసన్, అభిషేక్ శర్మ కేవలం 6 పరుగులకే అవుట్ అయినా.. ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్ వీరవిహారం చేయడంతో భారత్ మరో 28 బంతులు మిగిలి ఉండగానే విజయం అందుకుంది. ఈ ఘోర పరాజయం తర్వాత ప్రెజంటేషన్ సెర్మనీలో మిచెల్ సాంట్నర్ చాలా నీరసంగా కనిపించాడు. “ఇండియా లాంటి బలమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న జట్టుపై ఎంత స్కోరు చేస్తే సరిపోతుంది” అని యాంకర్ అడిగిన ప్రశ్నకు సాంట్నర్ నవ్వుతూ, “నా ఉద్దేశం ప్రకారం 300 పరుగులు చేయాలి” అని బదులిచ్చాడు. ఈ సమాధానం విన్నవారంతా ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. భారత్ దగ్గర ప్రతి బ్యాటర్‌కు స్వేచ్ఛగా ఆడే లైసెన్స్ ఉందని, అందుకే మొదటి బంతి నుంచే వారు విరుచుకుపడుతున్నారని సాంట్నర్ కొనియాడాడు. సాంట్నర్ మాట్లాడుతూ.. “మేము మంచి స్కోరే సాధించామనుకున్నాం. కానీ ఇండియా బ్యాటింగ్ చూశాక 200 లేదా 210 పరుగులు అసలు సరిపోవని అర్థమైంది. ఇక్కడ వికెట్లు చాలా బాగున్నాయి, దానికి తోడు ఇండియా బ్యాటర్లు చాలా లోతు వరకు ఉన్నారు. మా బౌలర్లు శ్రమించినా ప్రయోజనం లేకుండా పోయింది. మేము ఇంకా కష్టపడాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత క్రికెట్‌లో 200 రన్స్ అనేవి సేఫ్ టార్గెట్ కాదని తేలిపోయింది” అంటూ తన అసహనాన్ని వ్యక్తం చేశాడు. భారత్ ఈ రన్ ఛేజ్‌తో ఒక అరుదైన రికార్డును కూడా తన పేరిట లిఖించుకుంది. కేవలం 10 పరుగుల లోపే రెండు వికెట్లు కోల్పోయి, 200 కంటే ఎక్కువ పరుగుల లక్ష్యాన్ని అత్యంత వేగంగా ఛేదించిన జట్టుగా భారత్ నిలిచింది. ఈ గెలుపుతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఇక మూడో టీ20 గెలిస్తే కివీస్‌ను టీమిండియా క్లీన్ స్వీప్ చేయడం ఖాయం. సాంట్నర్ వ్యాఖ్యలు చూస్తుంటే కివీస్ జట్టు భారత్ బ్యాటింగ్ పవర్ కి ఎంతలా భయపడుతుందో అర్థమవుతోంది.

# మళ్లీ రెచ్చిపోయిన హార్దిక్..

## ఈసారి ఏకంగా టీవీ కామెంటేటర్ మీదే యుద్ధం ప్రకటించాడా..?

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, మాజీ క్రికెటర్, కామెంటేటర్ మురళీ కార్తీక్ మధ్య ఏదో గట్టిగానే జరిగినట్లు కనిపిస్తోంది. రాయ్‌పూర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌కు ముందు వీరిద్దరి మధ్య జరిగిన ఒక సంభాషణ ఇప్పుడు సోషల్ మీడియాలో దావానలంలా వ్యాపిస్తోంది. వీరిద్దరూ మైదానంలో ఒకరిపై ఒకరు సీరియస్‌గా అరుచుకుంటున్నట్లు ఉన్న వీడియో చూస్తుంటే, ఏదో పెద్ద గొడవే జరిగిందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. టీమిండియా ఆటగాళ్లు మైదానంలో ఎంత దూకుడుగా ఉంటారో, కొన్నిసార్లు మైదానం బయట కూడా అంతే వేడిని ప్రదర్శిస్తుంటారు. తాజాగా రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో టీ20కి ముందు హార్దిక్ పాండ్యాకు సంబంధించిన ఒక వీడియో చర్చనీయాంశంగా మారింది. మ్యాచ్ ప్రారంభానికి ముందు హార్దిక్ ప్రాక్టీస్ కోసం మైదానంలోకి వస్తున్న సమయంలో, అక్కడ ఉన్న కామెంటేటర్ మురళీ కార్తీక్?తో ఏదో విషయంలో వాగ్వాదానికి దిగాడు. మొదట సాధారణంగా మొదలైన వీరి సంభాషణ, కొద్దిసేపటికే సీరియస్ చర్చగా మారింది. హార్దిక్ ముఖ కవళికలు చూస్తుంటే అతను చాలా కోపంగా ఉన్నట్లు స్పష్టమవుతోంది.వైరల్ అవుతున్న వీడియోను గమనిస్తే.. హార్దిక్ మాట్లాడుతూ దూరం వెళ్లిపోవడం, మళ్ళీ వెనక్కి వచ్చి మురళీ కార్తీక్ దగ్గర నిలబడి గట్టిగా ఏదో చెప్పడం కనిపిస్తుంది. మురళీ కార్తీక్ కూడా తన వాదనను వినిపించడానికి ప్రయత్నించినప్పటికీ, హార్దిక్ ఏమాత్రం తగ్గలేదు. ఈ వీడియోను షేర్ చేసిన క్రికెట్ సెంట్రల్ అనే ఎక్స్ ఖాతా.. “రాయ్‌పూర్‌లో రెండో టీ20 ప్రారంభానికి ముందు హార్దిక్ పాండ్యా, మురళీ కార్తీక్ మధ్య పెద్ద గొడవ జరిగింది” అని పేర్కొంది. అయితే ఈ గొడవకు గల అసలు కారణం ఏమిటనేది మాత్రం ఇంకా అధికారికంగా తెలియలేదు. కేవలం అది సరదా చర్చా లేక నిజంగానే విభేదాలా అన్నదానిపై స్పష్టత లేదు. మరోవైపు న్యూజిలాండ్ సిరీస్‌లో హార్దిక్ పాండ్యా తన ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. నాగ్‌పూర్‌లో జరిగిన తొలి టీ20లో బ్యాట్‌తో 25 పరుగులు చేయడంతో పాటు బౌలింగ్‌లో ఒక వికెట్ తీశాడు. ఇక రాయ్‌పూర్‌లో జరిగిన రెండో టీ20లో టీమ్ ఇండియా టాప్ ఆర్డర్ బ్యాటర్లు లక్ష్యాన్ని త్వరగా ముగించడంతో హార్దిక్?కు బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. కానీ, బౌలింగ్‌లో ఒక కీలక వికెట్ పడగొట్టి తన వంతు సహకారం అందించాడు. ఈ గొడవ వీడియోపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. కొందరు హార్దిక్ వైఖరిని తప్పుపడుతుంటే, మరికొందరు మురళీ కార్తీక్ ఏమైనా అనవసరమైన ప్రశ్నలు అడిగి ఉంటారా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా హార్దిక్ మైదానంలో తన సహచర ఆటగాళ్లపై, ప్రత్యర్థులపై కోపం ప్రదర్శించిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు ఒక సీనియర్ మాజీ క్రికెటర్‌తో ఇలా వ్యవహరించడం క్రికెట్ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఈ వివాదంపై అటు హార్దిక్ కానీ, ఇటు మురళీ కార్తీక్ కానీ ఇప్పటివరకు ఎలాంటి వివరణ ఇవ్వలేదు.

# గంభీర్ కాదు..ఆ వ్యక్తి కాళ్ల మీద పడ్డ సూర్యకుమార్..





టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మైదానంలో తన బ్యాట్‌తోనే కాదు, తన ప్రవర్తనతోనూ అందరి మనసు గెలుచుకున్నాడు. న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20లో ఆకాశమే హద్దుగా చెలరేగి, 82 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో జట్టుకు విజయాన్ని అందించిన సూర్య.. మ్యాచ్ ముగిసిన తర్వాత ఒక అరుదైన దృశ్యానికి వేదికయ్యాడు. టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మైదానంలో తన బ్యాట్‌తోనే కాదు, తన ప్రవర్తనతోనూ అందరి మనసు గెలుచుకున్నాడు. న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20లో ఆకాశమే హద్దుగా చెలరేగి, 82 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో జట్టుకు విజయాన్ని అందించిన సూర్య.. మ్యాచ్ ముగిసిన తర్వాత ఒక అరుదైన దృశ్యానికి వేదికయ్యాడు. దాదాపు 15 నెలల తర్వాత అంతర్జాతీయ టీ20ల్లో హాఫ్ సెంచరీ మార్కును అందుకున్న సంతోషంలో, సూర్య చేసిన ఒక పని ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రాయ్‌పూర్ టీ20లో న్యూజిలాండ్ నిర్దేశించిన 209 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన విశ్వరూపాన్ని ప్రదర్శించాడు. గత కొన్ని నెలలుగా ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్న సూర్యపై విమర్శలు వెల్లువెత్తాయి. చివరిసారిగా 2024 అక్టోబర్‌లో బంగ్లాదేశ్‌పై హైదరాబాదులో హాఫ్ సెంచరీ చేసిన సూర్య, మళ్లీ ఇన్నాళ్లకు అంటే సుమారు 15 నెలల తర్వాత తన మార్క్ ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 37 బంతుల్లోనే 82 పరుగులు చేసి అజేయంగా నిలిచిన సూర్య, జట్టుకు ఘనవిజయాన్ని అందించాడు. అయితే మ్యాచ్ గెలిచిన అనంతరం జరిగిన ఒక సంఘటన నెటిజన్ల మనసును హత్తుకుంది. జట్టులోని ఆటగాళ్లతో పాటు కోచ్ గౌతమ్ గంభీర్‌కు షేక్ హ్యాండ్ ఇచ్చిన సూర్యకుమార్.. టీమిండియా త్రో-డౌన్ స్పెషలిస్ట్ రఘు కనిపించగానే ఒక్కసారిగా ఆయన కాళ్లపై పడి నమస్కరించాడు. ఇది చూసి రఘు కూడా ఆశ్చర్యపోయి వెంటనే సూర్యను పైకి లేపి హత్తుకున్నారు. అసలు సూర్య అంతటి గౌరవాన్ని రఘుకు ఎందుకు ఇచ్చాడంటే.. ఫామ్ కోల్పోయి సతమతమవుతున్న సమయంలో నెట్స్ లో గంటల తరబడి సూర్యకు ప్రాక్టీస్ చేయించింది రఘునే. గంటకు 150 కిలోమీటర్ల వేగంతో బంతులు విసురుతూ, బ్యాటర్లను మ్యాచ్‌కు సిద్ధం చేయడంలో రఘు దిట్ట. రఘు టీమిండియాలో గత పదేళ్లుగా కీలక పాత్ర పోషిస్తున్నారు. గతంలో విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ వంటి దిగ్గజాలు కూడా రఘు సేవలను బహిరంగంగానే కొనియాడారు. “మేము మ్యాచ్‌ల్లో రాణించడానికి కారణం నెట్స్‌లో రఘు మాపై చూపించే కఠినత్వమే” అని కోహ్లి ఒకానొక సందర్భంలో చెప్పాడు. ఇప్పుడు సూర్యకుమార్ యాదవ్ కూడా తన రీఎంట్రీలో రఘు పాత్ర ఎంత ఉందో ఈ చిన్న చేష్ట ద్వారా ప్రపంచానికి చాటిచెప్పాడు. కేవలం కొన్ని వారాల క్రితమే తిలక్ వర్మ కూడా సెంచరీ చేసిన తర్వాత రఘు కాళ్లు మొక్కిన విషయం తెలిసిందే. ఈ వీడియోలో సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్ ఒకరినొకరు హత్తుకోవడం.. హార్దిక్ పాండ్యా, అభిషేక్ శర్మ కలిసి ఇషాన్‌ను అభినందించడం కూడా చూడవచ్చు. భారత జట్టులో ఉన్న ఈ సమిష్టితత్వం, పెద్దల పట్ల ఉన్న గౌరవం చూసి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. “గురువు అంటే గంభీర్ మాత్రమే కాదు.. తెర వెనుక కష్టపడే రఘు లాంటి వారు కూడా గొప్ప గురువులే” అని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. మొత్తానికి సూర్య బ్యాట్ తోనే కాదు తన వ్యక్తిత్వంతోనూ నంబర్ వన్ అని నిరూపించుకున్నాడు.

# రాయ్‌పూర్ టీ20లో భారత్ ఊచకోత..

## ఒకే మ్యాచ్‌లో 5 ప్రపంచ రికార్డులు గల్లంతు



న్యూజిలాండ్ నిర్దేశించిన 209 పరుగుల భారీ లక్ష్యాన్ని టీమిండియా కేవలం 15.2 ఓవర్లలోనే ఊదేశింది. సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్ బ్యాట్?లతో విరుచుకుపడటంతో మైదానంలో పరుగుల వరద పారింది. ఈ మ్యాచ్?లో గెలుపుతో పాటు ఏకంగా ఐదు భారీ రికార్డులు బద్దలయ్యాయి. రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో టీ20లో టీమిండియా సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. న్యూజిలాండ్ నిర్దేశించిన 209 పరుగుల భారీ లక్ష్యాన్ని టీమిండియా కేవలం 15.2 ఓవర్లలోనే ఊదేశింది. సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్ బ్యాట్‌లతో విరుచుకుపడటంతో మైదానంలో పరుగుల వరద పారింది. ఈ మ్యాచ్‌లో గెలుపుతో పాటు ఏకంగా ఐదు భారీ రికార్డులు బద్దలయ్యాయి. కివీస్ బౌలర్లు చుక్కలు చూడగా, భారత బ్యాటర్లు చరిత్ర తిరగరాశారు.

1. న్యూజిలాండ్‌పై వేగవంతమైన హాఫ్ సెంచరీ

భారత యువ బ్యాటర్ ఇషాన్ కిషన్ ఈ మ్యాచ్‌లో ఊచకోత కోశాడు. కేవలం 21 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి, టీ20ల్లో న్యూజిలాండ్‌పై అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన భారత ప్లేయర్‌గా రికార్డు సృష్టించాడు. సరిగ్గా 48 గంటల క్రితమే అభిషేక్ శర్మ (22 బంతుల్లో 50) నెలకొల్పిన రికార్డును ఇషాన్ చెరిపేయడం విశేషం.

2. పవర్ ప్లేలో నాన్-ఓపెనర్ సరికొత్త చరిత్ర

సాధారణంగా పవర్ ప్లేలో ఓపెనర్లు మాత్రమే హాఫ్ సెంచరీలు సాధిస్తుంటారు. కానీ ఈ మ్యాచ్‌లో సంజు శాంసన్ త్వరగా అవుట్ కావడంతో వన్ డౌన్‌లో వచ్చిన ఇషాన్ కిషన్, పవర్ ప్లే ముగిసేలోపే తన యాభై పరుగులు పూర్తి చేశాడు. తద్వారా పవర్ ప్లేలో హాఫ్ సెంచరీ బాదిన తొలి నాన్ ఓపెనర్ భారత బ్యాటర్?గా ఇషాన్ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు.

3. 200+ రన్ ఛేజ్‌లో వరల్డ్ రికార్డ్

టీ20 అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో (ఫుల్ మెంబర్ జట్ల మధ్య) 200 కంటే ఎక్కువ పరుగుల లక్ష్యాన్ని అత్యంత వేగంగా ఛేదించిన జట్టుగా భారత్ నిలిచింది. 209 పరుగుల లక్ష్యాన్ని 28 బంతులు మిగిలి ఉండగానే టీమ్ ఇండియా పూర్తి చేసింది. గతంలో పాకిస్థాన్ (24 బంతులు మిగిలి ఉండగా 205 రన్స్ ఛేజ్) పేరిట ఉన్న రికార్డును భారత్ బద్దలు కొట్టింది.

4. కివీస్ బౌలర్ జాక్ ఫౌల్క్స్ అవాంఛనీయ రికార్డు

న్యూజిలాండ్ బౌలర్ జాక్ ఫౌల్క్స్ కు ఈ మ్యాచ్ ఒక పీడకల. కేవలం 3 ఓవర్లలోనే 67 పరుగులు సమర్పించుకున్నాడు. టీ20 క్రికెట్ చరిత్రలో ఒక కివీస్ బౌలర్ ఒకే మ్యాచ్‌లో ఇన్ని పరుగులు ఇవ్వడం ఇదే మొదటిసారి. 2018లో బెన్ వీలర్ (64 పరుగులు) పేరిట ఉన్న చెత్త రికార్డును ఫౌల్క్స్ తన ఖాతాలో వేసుకున్నాడు.

5. మొదటి ఓవర్‌లోనే అర్షదీప్ చెత్త రికార్డు

భారత పేసర్ అర్షదీప్ సింగ్ కూడా ఒక అవాంఛనీయ రికార్డును మూటగట్టుకున్నాడు. మ్యాచ్‌లోని తొలి ఓవర్‌లోనే 18 పరుగులు ఇచ్చి, టీ20ల్లో మొదటి ఓవర్‌లో అత్యధిక పరుగులు ఇచ్చిన భారత బౌలర్‌గా నిలిచాడు. గతంలో 2022లో ఐర్లాండ్ ప్లేయర్ పాల్ స్టిర్లింగ్ భారత బౌలర్‌పై 18 పరుగులు రాబట్టగా, ఇప్పుడు అర్షదీప్ ఆ రికార్డును సమం చేశాడు.

సినీ వాయిస్ CINEMA

# నిఖిల్ స్వయంభు సినిమా రిలీజ్ డేట్ ఫిక్స్..

## పర్ఫెక్ట్ టైంలో వస్తున్న యంగ్ హీరో




నిఖిల్ హీరోగా, భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో, పిక్సెల్ స్టూడియో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ స్వయంభు. ఇక ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ ను ఫిక్స్ చేశారు. ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ పాన్-ఇండియా బ్లాక్‌బస్టర్ కార్తికేయ 2తో దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నాడు యంగ్ హీరో నిఖిల్. ఈ కుర్ర హీరో ఇప్పుడు తన ప్రతిష్టాత్మక 20వ చిత్రం'స్వయంభు'తో ప్రేక్షకులను అలరించబోతున్నారు. భారీ స్థాయిలో నిర్మించబడిన ఈ హిస్టారికల్ యాక్షన్ ఎపిక్ కి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఎప్పటినుంచో జరుగుతుంది. ఇక ఈ సినిమాలో అందాల భామలు సంయుక్త, నభా నటేష్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్ పై భువన్, శ్రీకర్ నిర్మించారు. ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. టాప్ క్లాస్ నిర్మాణ విలువలు, పవర్ ఫుల్ పాన్-ఇండియా విజన్ తో వస్తున్న స్వయంభు నిఖిల్ అత్యంత ప్రతిష్టాత్మక వెంచర్లలో ఒకటిగా నిలుస్తుంది. స్వయంభు ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. సమ్మర్ రిలీజ్ కి ఇది పర్ఫెక్ట్ డేట్. స్వయంభు విఎఫక్స్ అద్భుతంగా వుండబోతున్నాయి. ఇండియాలో టాప్ విఎఫక్స్ కంపెనీలు ఈ సినిమా కోసం వర్క్ చేస్తున్నాయి. విజువల్ వండర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం కోసం కావాల్సినంత సమయం తీసుకొని, వరల్డ్ క్లాస్ అవుట్‌పుట్ అందించేందుకు మేకర్స్ పూర్తి కమిట్‌మెంట్‌తో పని చేస్తున్నారు. స్వయంభు నిఖిల్ కెరియర్ లో హైయెస్ట్ బడ్జెట్ సినిమా. కార్తికేయ 2 తర్వాత పాన్ ఇండియా స్థాయిలో హ్యూజ్ బజ్ వున్న సినిమా. ఇందులో తన పాత్ర కోసం నిఖిల్ పూర్తిగా ఫిజికల్ ట్రాన్స్ ఫర్మేషన్ అవ్వడంతో పాటు ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. ఇప్పటివరకు రిలీజ్ చేసిన ప్రమోషన్ కంటెంట్ సినిమా మీద భారీ అంచనాలను పెంచింది. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తోంది. రాజమౌళితో ఐకానిక్ సినిమాలు అందించిన ఖఖ సెంథిల్ కుమార్ సినిమాకి డిఓపి గా పనిచేయడం విశేషం. కేజీఎఫ్, సలార్ ఫేం రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. ఎం. ప్రభాహరన్, రవీంద్ర ప్రొడక్షన్ డిజైనర్స్.

### ఆ బ్లాక్ బస్టర్ సినిమాను

# అతను తప్ప మరెవరూ చేయలేరు..

## ఓపెన్‌గా చెప్పిన సుకుమార్



ఆర్య, ఆర్య 2, రంగస్థలం, పుష్ప 1, 2 సినిమాలతో భారతీయ సినీ చరిత్రలో సరికొత్త రికార్డులు సృష్టించారు డైరెక్టర్ సుకుమార్. తెలుగు ఇండస్ట్రీలో ఎన్నో అద్భుతమైన చిత్రాలను తెరకెక్కించిన సుకుమార్.. పుష్ప సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. టాలీవుడ్ క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ ఇప్పుడు పాన్ ఇండియన్ డైరెక్టర్ గా మారారు. వరుసగా సినిమాలు చేస్తూ సక్సెస్ లు అందుకుంటున్నారు. పుష్ప, పుష్ప 2 సినిమాలతో సంచలన విజయాలను అందుకున్నారు సుకుమార్. ఇక ఇప్పుడు సుకుమార్ ఎవరోతో సినిమా చేయనున్నారా అని ఆసక్తి అందరిలో నెలకొంది. ఇదిలా ఉంటే సుకుమార్ ఓ హీరో గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఓ హీరో పై సుకుమార్ ప్రశంసలు కురిపించారు. ఇంతకూ సుకుమార్ చెప్పింది ఎవరి గురించంటే.. సుకుమార్ తెరకెక్కించిన సూపర్ హిట్ సినిమాల్లో రంగస్థలం సినిమా ఒకటి. రామ్ చరణ్ కెరీర్ లో ఈ సినిమా ఓ మైలు రాయిగా నిలిచింది. ఈ సినిమాలో చరణ్ నటనకు అందరూ ఫిదా అయ్యారనే చెప్పాలి. రంగస్థలం సినిమా విడుదలై ఏళ్లయినా, దాని ప్రభావం ఇంకా స్పష్టంగా కనిపిస్తుంది. సుకుమార్ ఓ ఇంటర్వ్యూలో రంగస్థలం సినిమాకు సంబంధించిన అనేక ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. రామ్ చరణ్ వంటి మాస్ హీరోకి కేవలం సైకిల్‌పై సాధారణ ఎంట్రీ ఇవ్వాలనే నిర్ణయం వెనుక తన ఆలోచనను సుకుమార్ పంచుకున్నారు. అటువంటి ఇంట్రడక్షన్ వల్ల ప్రేక్షకులు నిరాశపడతారనే ఆలోచన తనకు రాలేదని, అది కథలో భాగంగా, హీరో దేనికోసం వెతుకుతున్నాడనే ఆసక్తి పెంచేలా ఉండాలని కోరుకున్నానని సుకుమార్ తెలిపారు. ఈ సినిమా రామ్ చరణ్ తప్పించి వేరే ఎవరూ చేయలేరు అని సుకుమార్ అన్నారు. చాలా మంది దర్శకులు తమ ప్రతి సినిమా గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుంటారని, అయితే తన విషయంలో అది వేరు అని ఆయన అన్నారు. ఒక దర్శకుడికి సినిమా పూర్తయిన తర్వాత కూడా, ఆ పాత్రకు మరెవరూ సరిపోలేరని, ఆ ఆర్టిస్ట్ తన మనసును పూర్తిగా ఆక్రమించేశాడని అనిపిస్తే, అది ఆ నటుడి గొప్ప విజయమని సుకుమార్ అభిప్రాయపడ్డారు. ఈ విధంగా రామ్ చరణ్ తనను పూర్తిగా ఆక్యుపై చేశారని ఆయన పేర్కొన్నారు. జూనియర్ ఎన్టీఆర్, మహేష్ బాబు, తారక్ వంటి ఇతర స్టార్లతో రామ్ చరణ్‌ను పోల్చడం సరైనది కాదని ఆయన అన్నారు. వివిధ నటులు వివిధ స్క్రిప్ట్‌లు, కథలలో పని చేస్తారని, ఒకరి పనిని మరొకరితో పోల్చుకోవడం కరెక్ట్ కాదని ఆయన స్పష్టం చేశారు. వారంతా అద్భుతమైన నటులని సుకుమార్ అన్నారు.

# అందానికే అసూయ పుడుతుందేమో..

## అదిరిపోయే లుక్‌లో ఆషికా..



అందాల చిన్నది ఆషికా రంగనాథన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ ఈ బ్యూటీ తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. తాజాగా అదిరిపోయే లుక్‌లో ఉన్న ఫొటోస్ షేర్ చేసింది. మరి మీరు కూడా వాటిపై ఓ లుక్ వేయండి. ఈ మధ్య కాలంలో వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తుంది. అంతే కాకుండా తన అంద చందాలతో నెట్టింట రచ్చ చేస్తోంది. ఎప్పటికప్పుడు తన గ్లామర్‌తో కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తుంది ఈ ముద్దుగుమ్మ. తాజాగా వైట్ కలర్ డ్రెస్‌లో ఉన్న ఫొటోస్ తన ఇన్ స్టాలో పోస్ట్ చేసింది ఈ ముద్దుగుమ్మ. ఈ ఫొటోలు చూస్తే మతి పోవాల్సిందే. అంత అందంగా ముస్తాబై , అదిరిపోయే స్టిల్స్ ఇచ్చింది. ఇక ఈ ఫొటోస్ చూసిన వారందరూ బ్యూటిఫుల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఆషికా రంగనాథన్ నా సామీ రంగ అనే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకుంది. ఈ మూవీ అంతగా హిట్ అవ్వకపోయినప్పటికీ , ఈ అమ్మడుకు మాత్రం మంచి పాపులారిటీ వచ్చింది. దీని తర్వాత వరసగా అవకాశాలు వస్తున్నట్లు తెలుస్తోంది. రీసెంట్‌గా ఈ చిన్నది భర్తమహాశయులకు అనే సినిమా ద్వారా తెలుగ అభిమానుల ముందుకు వచ్చి మంచి హిట్ అందుకుంది. ఇక ఈ మూవీ తర్వాత ఈ బ్యూటీ గ్లామర్ డోస్ పెంచినట్లు తెలుస్తోంది. తన అంద చందాలతో నెట్టింట రచ్చ చేస్తోంది. ఎప్పటికప్పుడు తన గ్లామర్ ఫొటోస్ షేర్ చేస్తూ కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తుంది. మరి ఈ ముద్దుగుమ్మ తాజగా షేర్ చేసిన ఫొటోస్ పై మీరు కూడా ఓ లుక్ వేయండి.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL